తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా 2లో

యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులో భారీ అవినీతి: మంత్రి కోమటిరెడ్డి 6లో



epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ : fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 322 పేజీలు : 10+4 వెల : 6.50


## కరెంటు 'షాక్'



### విద్యుత్‌రంగం మరో అప్పుల కుప్ప
### మొత్తం రుణభారం రూ.81,516 కోట్లు
### డిస్కం అప్పులు రూ.62,461కోట్లు
**ప్రభుత్వ రంగ సంస్థల బకాయిలు రూ.28,842 కోట్లు**
**గత సర్కారు నిర్లక్ష్యం వల్లే అప్పుల్లోకి డిస్కంలు**
**అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేసిన డిప్యూటీ సిఎం భట్టి**



**హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ రంగ ఆర్థిక పరిస్థితి ప్రమాదకర స్థితిలో ఆందోళనకరంగా ఉందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేసి లఘు చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆలోచనలు, నిరర్థక

≫2

## విద్యుత్ ప్రాజెక్టులపై న్యాయవిచారణ

### మూడు అంశాలపై విచారణకు ఆదేశిస్తున్నట్లు పేర్కొన్న సిఎం రేవంత్‌రెడ్డి



### పూర్తిస్థాయిలో స్కానింగ్ చేస్తాం.. అసలు రోగమేమిటో నిర్ధారిస్తాం..

**హైదరాబాద్, డిసెంబరు 21 ప్రభాతవార్త:** విద్యుత్‌కు సంబంధించిన మూడు అంశాలపై న్యాయవిచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. చత్తీస్‌ఘడ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులపై న్యాయ విచారణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అసెంబ్లీలో ప్రకటించారు. విద్యుత్ రంగంపై అసెంబ్లీలో ప్రవేశపెట్టిన శ్వేతపత్రం పై చర్చ సందర్భంగా విద్యుత్ రంగంపై అవినీతిపై విచారణ జరపాలన్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి వ్యాఖ్యలపై సిఎం స్పందించారు. ఈ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ ఆర్థిక తప్పిదాలను కప్పిపుచ్చుకునేలా ఎదురుదాడి చేస్తున్నామని బిఆర్ఎస్ నేతలు అనుకుంటున్నారని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈన క్రమంలోనే వాస్తవాలను సభముందు ఉంచి చర్చించేందుకు తొమ్మిదిన్నర సంవత్సరాలలో గత ప్రభుత్వం

≫2

## 27నే సింగరేణి ఎన్నికలు

### హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నోటిఫికేషన్‌లో ప్రకటించిన విధంగానే ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు వాయిదా వేయాలన్న ప్రభుత్వ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఈ మేరకు హైకోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త ప్రభుత్వం ఏర్పడినందున పోలింగ్ సిబ్బంది, కేంద్రాల ఏర్పాటుకు కొంత

≫2

## బిఆర్ఎస్ నేతలకు జైలు ఖాయం





### అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి
**ఏ విచారణకైనా సిద్ధం: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**
### వెల్‌లోకి దూసుకెళ్లిన సభ్యులు
**వ్యక్తిగత విమర్శలు వద్దంటూ పోచారం హితవు**

**హైదరాబాద్, డిసెంబర్ 21 , ప్రభాతవార్త:** శాసనసభలో గురువారం విద్యుత్ రంగంపై జరిగిన చర్చ రచ్చకు దారితీసింది. ప్రధాన ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకుపోయి స్పీకర్ ఆగ్రహానికి గురయ్యారు. కాంగ్రెస్ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి, బిఆర్ ఎస్ సభ్యుడు జగదీష్ రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. విద్యుత్ అవినీతిపై బ్రహ్మదేవుడు కూడా రక్షించలేరని, అందుకే తనకు బాధగా ఉందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించగా, ఏ విచారణకైనా సిద్ధమని జగదీష్ రెడ్డి ప్రకటించారు. వీరిద్దరి మధ్య వాగ్వాదం జరుగుతుండగా బిఆర్ఎస్ సభ్యులు వెల్‌లోని దూసుకుపోయారు. మరోవైపు బిఆర్ఎస్ సభ్యుడు కౌశిక్ రెడ్డి, అధికార కాంగ్రెస్ సభ్యులు సవాళ్లు విసురుకున్నారు. సభా మర్యాదలు పాటించాలని, హుందాగా వ్యవహరించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కూడా వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని

≫2

## మరో ముగ్గురు కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

### లోక్‌సభ నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 21:** లోక్‌సభలో విపక్ష ఎంపిల సస్పెన్షన్‌ల పర్వం గురువారం కూడా కొనసాగింది. తాజాగా మరో ముగ్గురు ఎంపిలపై సస్పెన్షన్ వేటు పడింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపిలు దీపక్ బైజ్, డికె సురేశ్, నకుల్‌నాథ్ అనుచితంగా ప్రవర్తించారంటూ స్పీకర్ ఓం బిర్లా వారిపై వేటు వేశారు. ఈ శీతాకాల సమావేశాల మొత్తానికి వీరిని సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇప్పటి వరకు లోక్‌సభ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఎంపిల సంఖ్య 100కి చేరింది. అలాగే ఉభయ సభల్లో కలిపి ఆసంఖ్య 146గా ఉంది. మరోవైపు లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. సిఇసి, ఇసితో పాటు ది ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లు 2023లకు ఆమోదం తెలిపిన

≫2




SHOWROOMS: TELANGANA: MAHBUBNAGAR: RENAULT Mahbubnagar Mob: +91 7799766431. SHADNAGAR: RENAULT Shadnagar Mob: +91 9311700675.




గురువారం పార్లమెంటు ఆవరణలో ఆందోళన చేస్తున్న విపక్ష ఎంపీలు

# మరో ముగ్గురు కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

≫ అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ కన్నా ఒకరోజు ముందుగానే లోక్‌సభ సమావేశాలను ముగించారు. తొలుత గురువారం లోక్‌సభ కార్యకలాపాలు ప్రారంభం కాగానే పెద్ద సంఖ్యలో విపక్ష ఎంపిలను సస్పెండ్ చేయడంపై ఈ ముగ్గురు ఎంపిలు నిరసన తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభలో ప్లకార్డులు ప్రదర్శించడంతో పాటు వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా వారికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా వినకపోవడంతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ ముగ్గురు ఎంపిల సస్పెన్షన్‌కు సంబంధించి తీర్మానం చేయడంతో ఈ ముగ్గురు ఎంపిలపై వేటు పడింది. ఇటీవల లోక్‌సభలో భద్రతా వైఫల్యంపై చర్చించాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ అంశంపై ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

## 26 గంటల 33 నిమిషాల పాటు జరిగిన సభ

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర 3వ శాసనసభ సమావేశాలు 6 రోజులపాటు జరిగి నిరవధికంగా వాయిదా పడ్డాయి. మొదటి రోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం జరిగింది. అనంతరం స్పీకర్ ఎన్నిక జరగగా.. ఆ తరువాత శాసనసభ, శాసన మండలి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించారు. అనంతరం బుధవారం రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిపై స్వల్పకాలిక చర్చ జరగగా.. గురువారం విద్యుత్ పరిస్థితిపై లఘు చర్చ జరిగింది. మొత్తం తెలంగాణ 3వ శాసనసభ మొదటి సెషన్ సమావేశాలు 6 రోజులపాటు జరిగినట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. 26 గంటల 33 గంటల పాటు సభలో చర్చలు జరిగినట్టు తెలిపారు. మొత్తం 19 స్పీచ్‌లు జరిగాయన్నారు. 2 అంశాలపై స్వల్పకాలిక చర్చ జరిగిందన్నారు. శాసనసభలో 64 మంది కాంగ్రెస్ సభ్యులు, 39 మంది బీఆర్ఎస్ సభ్యులు, 8 మంది బీజేపీ, 7 మంది ఎంఐఎం సభ్యులతోపాటు ఒకరు సీపీఐ సభ్యుడు ఉన్నట్టు స్పీకర్ ప్రకటించారు.

# కరెంటు 'షాక్'

≫ అప్పులతో విద్యుత్ రంగం కుదేలు అయిందన్నారు. అప్పులు ఊబిలో నుంచి బయటకు తెచ్చి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పురోగతిలో, రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పరిశ్రమల అభివృద్ధికి, వ్యవసాయ రంగ పురోగతికి, సేవారంగం అభివృద్ధికి నమ్మకమైన విద్యుత్ సరఫరాయే వెన్నుముక, వైద్య రంగంలోని అత్యవసర సేవలకైనా, రవాణా, సమాచార రంగాల మనుగడకైన నాణ్యమైన విద్యుత్ సరఫరా ముఖ్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడే నాటికి టిఎస్‌జెన్ కోలో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 4365.26మెగావాట్లు, రాష్ట్రం ఏర్పాటుకన్నా చాలా ముందుగానే తెలంగాణలో 2960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన ప్రణాళికలు, పనులు అప్పటి మా ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.

డిస్కంలు ఇప్పటి వరకు మూటగట్టుకున్న నష్టాలు రూ.62,461కోట్లు ఉండగా, ఈ యేడాది 31వ తేది నాటికి అప్పులు మొత్తం రూ.81,516కోట్లు, ఈ అప్పుల మొత్తంలో రూ.30,406 కోట్లు సరఫరా చేసిన జనరేట్లకు బకాయిలు చెల్లించడం కోసం తీసుకున్న రోజువారి నిర్వహణ మూలధన రుణం ఇవి కాకుండా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలకు రూ.28673కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. విద్యుత్ కోనుగోళ్లలో డిస్కంలు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొవడానికి ముఖ్యకారణం రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు సంవత్సరాలుగా చెల్లించని రూ.28,840 కోట్లు బకాయిలు అన్నారు. మొత్తం బకాయిలలో ఒక్కసాగునీటి శాఖ చెల్లించాల్సిన బకాయిలు రూ.14,193కోట్లు, ఇవి కాకుండా విద్యుత్ కొనుగోళ్ల వాస్తవ సర్దుబాటు ఖర్చులు కింద గత ప్రభుత్వం డిస్కంలకు చెల్లిస్తానని మాట తప్పిన రూ.14,928 కోట్ల భారం డిస్కంల ఆర్థిక స్థితిని మరింత కుంగదీశాయన్నారు. ఈ పరిస్థితులలో కేవలం రోజువారి మనుగడ కోసమే డిస్కంలు అలవికాని అప్పులు చేయవలసిని స్థితికి చేరాయన్నారు. విద్యుత్ కొనుగోళ్లకు అవసరమైన నిధులను ఈ అప్పులు మార్గంలో సమకూర్చుకోవడం చాలా కష్టం అన్నారు. గత ప్రభుత్వం సకాలంలో చెల్లింపులు జరపకపోవడం వలన, సంస్తలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడం వల్ల ఈ రోజులు డిస్కంలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయన్నారు.

విద్యుత్ సంస్థలకు సకాలంలో విడుదల చేయవలసిన నిధుల విషయంలో గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడం వల్ల ఆర్థికంగా కుదేలైన విద్యుత్ రంగాన్ని గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పొందినప్పటికీ విద్యుత్ వినియోదారులందరికి నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్‌ను బాధ్యతాయుతమైన పారదర్శక మార్గంలో అందించడానికి వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ సంస్థలను నిర్వహించిన తీరును, ఆర్థికంగా నష్టాల్లోకి నెట్టిన తీరును ఈ శ్వేతపత్రం ద్వారా వివరిస్తున్నారమన్నారు. మొత్తం డిస్కలం నష్టాలు రూ.62,641, మొత్తం అప్పులు రూ.81,516కోట్లు, వివిధ శాఖలు చెల్లించాల్సిన మొత్తాలు రూ.28,842కోట్లు, ఒక్కసాగునీటి శాఖ చెల్లించాల్సిన బకాయి రూ.14,193కోట్లు, విద్యుత్ కొనుగోలుకు ఎస్‌సిసిఎల్‌కి చెల్లించాల్సిన మొత్తం రూ.19,431కోట్లు, ప్రతినెల సగటు నగదు లోటు రూ.1386కోట్లు, డిస్కంల తరుపున తీసుకున్న రుణం రూ.4028కోట్లు.

## వారం - వర్జ్యం

తేది : 22-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
దశమి ఉ.8.16, అశ్విని రా.9.35,
వ.సా.5.41-7.15, దు.ఉ.8.45-9.30
2) మ.12.28-1.12
శుభసమయం ఉ.6.00-6.40, మూల కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దుర్భ్యాసాలకు దూరంగా ఉంటారు. నూతనమైన ఉద్యోగ అవకాశాలపైన దృష్టిని సారిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా కాలాన్ని గుడుపుతారు. ఆరోగ్య జాగ్రత్తలు అవసరం.

**మిథునం :** పొదుపు పథకాలపైన దృష్టిని సారిస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి.

**కర్కాటకం :** పరపతిని ఉపయోగించి పనులను సానుకూల పరచుకోగలుగుతారు. వస్తు లాభం

**సింహం :** అనుమానాస్పదమైన వ్యవహారాలకు దూరంగా ఉంటారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**కన్య :** కార్యాలయాలలో ఉద్యోగస్తులు ఉన్నతాధికారుల మందలింపులను చవి చూడవలసి వస్తుంది.

**తుల :** వ్యాపారాలలో లాభాలు మీరు ఆశించిన మేరకు ఉంటాయి. గ్రూపు రాజకీయాలను నడుపుతారు.

**వృశ్చికం :** పోటీ పరీక్షల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తారు. పక్షపాత వైఖరిని అవలంబిస్తారు.

**ధనుస్సు :** విదేశీయాన ప్రయత్నాలలో సాంకేతిక లోపాలను పరిష్కరించుకునే దిశగా ప్రయత్నాలను సాగిస్తారు.

**మకరం :** అలౌకిక విషయాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. రహస్య చర్చలు చేస్తారు. విఫలం చెందుతారు

**కుంభం :** ఆంతరంగిక సిబ్బంది, మరియు ముఖ్య సహచర సిబ్బంది యొక్క పనితీరు మెరుగ్గా ఉంటుంది.

**మీనం :** ఆంతరంగిక చర్చలను సాగిస్తారు. విలువైన బహుమతులను అందుకునే సూచనలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విద్యుత్ ప్రాజెక్టులపై న్యాయవిచారణ

≫ ముందు రాలేదన్నారు. విద్యుత్ రంగాన్ని పూర్తిస్తాయిలో స్కాన్ చేసి సభ ముందు ఉంచుతామన్నారు. గత ప్రభుత్వం తప్పులను అవగాహన రాహిత్యంతో చేసిందా? లేదంటే ఉద్దేశ్యపూర్వకంగా చేసిందా అనేది న్యాయవిచారణలో తేలుతుందన్నారు. మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నారనని, ఆయన కోరుకున్నట్లే న్యాయ విచారణ చేయిస్తామన్నారు. చత్తీస్‌ఘడ్ విద్యుత్ ఒప్పందం లోపభూయిష్టంగా ఉందని, భద్రాద్రి పవర్ ప్రాజెక్టులో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని, యాద్రాద్రి ప్రాజెక్టు ఎనిమిది సంవత్సరాలుగా పూర్తికాలేదన్నారు. ఈ మూడింటిపై విచారణ జరిపించనున్నట్లు సిఎం వెల్లడించారు. రెంటు అనే సెంటిమెంట్‌ను గత ప్రభుత్వం ఆర్థిక అవసరాలకు వాడుకుందన్నారు. అత్యవసరమంటూ టెండర్లు లేకుండానే చత్తీస్‌ఘడ్‌తో గత ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దానిపై అసెంబ్లీలో తాము గతంలోనే చెప్పే ప్రయత్నం చేస్తే, మార్షల్‌తో బయటకు పంపించారన్నారు. ఈ విషయంలో తెలంగాణకు చెందిన ఒక అధికారి వాస్తవాలు చెబితే సదరు అధికారి హోదా తగ్గించి మారుమూల ప్రాంతాలకు పంపించారన్నారు. చత్తీస్‌ఘడ్‌లో 2014 నవంబరు 3న జరిగిన 1000 మెగావాట్ల ఒప్పందం వల్ల ప్రజలపై రూ.1326కోట్ల భారం పడిందన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుపై విచారణ జరిపిస్తామన్నారు. బద్రాద్రి ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందన్నారు. ప్రాజెక్టు కోసం గ్లోబల్ టెండర్లు పిలువలేదన్నారు. సబ్ క్రిటికల్‌తో కాకుండా సూపర్ క్రిటికల్ విధానంలో చేపట్టాలంటూ 2013లోనే విధి విధానాలు మార్చినప్పటికీ గత ప్రభుత్వం ఇండియాబుల్స్ కంపెనీకి మేలు జరిగేలా ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రెండు సంవత్సరాలలో పూర్తిచేస్తామన్న భద్రాద్రి థర్మల్ ప్రాజెక్టుకు ఏడు సంవత్సరాలు పట్టిందన్నారు. కెటిపిఎస్ ఏడో దశ మెగావాట్‌కు రూ.8కోట్లతో పూర్తికాగా, భద్రాద్రి ప్రాజెక్టుకు మాత్రం మెగావాట్‌కు రూ.9.74కోట్ల రూపాయలు పట్టిందన్నారు. యాదాద్రి థర్మల్ ప్రాజెక్టు కోసం టెండర్లు పిలువకుండా బిహెచ్‌ఈఎల్‌తో 2015 జూన్ 1న ఒప్పందం జరిగిందన్నారు. దాని వెనుక ఏం జరిగిందో కూడా విచారణలో తేలుతుందన్నారు.

సోలార్ విద్యుత్ 2014లో 74 మెగావాట్లు ఉండగా, ఇప్పుడు 5600 మెగావాట్లకు చేరిందన్నారు. అందులో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది ఒక్క మెగావాట్ అన్నారు. మిగిలినదంతా ప్రైవేటు, కేంద్రానిది అన్నారు. వ్యవసాయానికి ఎన్నిగంటలు విద్యుత్ ఇచ్చారో నిజ నిర్ధారణ కోసం అఖిల పక్ష కమిటీ వేద్దామని అన్నారు. తమ సభ్యులు కోమటిరెడ్డి లాగ్ బుక్ చూపిస్తే బుక్‌లు మాయం చేశారన్నారు. సబ్ స్టేషన్‌ల వారీగా లాగ్ బుక్కులు తీసి వాస్తవాలను తేలుద్దామన్నారు. ఇంకా ఎన్నాళ్లు మోసం చేస్తారని ప్రశ్నించారు.

# రాష్ట్రపతి నిలయంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ముర్ము

**సికిందరాబాద్ (అల్వాల్), డిసెంబరు 21 ప్రభాతవార్త:** బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ప్రధమ పౌరురాలు ద్రౌపది ముర్ము పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు, దక్షిణాది పర్యటనలో బాగంగా రాష్ట్రపతి నగరంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తున్న విషయం తెలిసిందే. గురువారం నిలయంలో రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి 120 అడుగుల ఫ్లాగ్ పోస్ట్‌తో పాటుగా మొక్కజోన్న గార్డెన్, మ్యూజికల్ ఫౌంటైన్, పునరుద్ధరించబడిన మెట్ల బావి, శివ, నంది శిల్పాలను ఆవిష్కరించడం జరిగింది. హైదరాబాద్ సంస్థానం 1948లో భారతదేశంలో విలీనం అయిన సందర్భంగా జరిగిన వేడుకలులో మోదటి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎంకె వెల్లోడి బాధ్యతులు స్వీకరించిన సందర్భంలో 120 అడుగుల జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. పాత కాలం నాటి రెప్లికాను పునరుద్దించిన నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జెండాను ఆవిష్కరణ చేశారు. నిలయంలో కొలువు తీరి ఉన్న బండ రాయిపై కళాకారులుతో నంది, శివుడి విగ్రహాలను చెక్కించి వాటి పైనుంచి నీరు జాలువారే వ్యవస్థను రాష్ట్రపతి ప్రారంభించారు. నాలుగు దశాబ్ధాలు పాత కాలం నాటి మెట్ల బావి ద్వారా పురాతన పద్దతిలో ఎడ్లుతో మంచి నీటిని తోడే ప్రక్రియను రాష్ట్రపతి పర్యవేక్షించారు. శీతాకాల విడిదిలో బాగంగా రాష్ట్రపతి ఆరు రోజులు పాటు దేశ పరిపాలనా బాధ్యతలను బొల్లారం నిలయం నుంచి చేపడతారు.




రాష్ట్రపతి నిలయంలో గురువారం ఫ్లాగ్ పోస్ట్ ప్రారంభించిన ముర్ము

# 27నే సింగరేణి ఎన్నికలు

≫ సమయం అవసరమని, అందుకే ఎన్నికలు వాయిదా వేయాలని తెలంగాణ ఇంధన శాఖ కార్యదర్శి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో మరోమారు విచారణ జరిగింది. ఈ సందర్భంగా గతంలో జరిగిన విచారణ సందర్భంగా శాసనసభ ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని కోర్టు ప్రశ్నించింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు వాయిదా వేయాలని కోరటం సమంజసం కాదని, ఇప్పటికే ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కార్మిక సంఘాలు ప్రచారం ముమ్మరం చేశాయి. ప్రచారానికి గడువు ఇంకా మూడు రోజులే ఉండడంతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. వాస్తవంగా 2017లోనే గుర్తింపు సంఘం ఎన్నికలు జరగాల్సి ఉంది. పలు కారణాలతో వాయిదా పడుతూ వచ్చాయి.

# బిఆర్ఎస్ నేతలకు జైలు ఖాయం

≫ హితవు చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు కూడా జోక్యంచేసుకున్నారు. సభా మర్యాదలు పాటించాలని కోరారు.

విద్యుత్ రంగం - శ్వేతపత్రంపై గురువారం జరిగిన లఘు చర్చలో కాంగ్రెస్ పార్టీ తరపున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.విద్యుత్ రంగంలో గడచిన పదేళ్లగా జరిగిన అక్రమాలపై ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి న్యాయవిచారణకు ఆదేశించడం సంతోషించదగ్గ విషయమని, అందుకు సిఎంకు కృతజ్ఞుతలు తెలిపారు. బిఆర్ ఎస్ సభ్యుల పరిస్థితి ఆలోచిస్తే తనకు బాధనిపిస్తోందని, వారికి బ్రహ్మదేవుడు కూడా కాపాడలేరని అన్నారు. అప్పులు చేయెచ్చు... కాదనలేం...అప్పులు లేకుండా వ్యాపారాలు జరగవు... ప్రభుత్వాలు కూడా నడవవని అన్నారు. కానీ, గడచిన పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్రాన్ని ధ్వంసం చేసిందని, 2014 లో జగదీష్ రెడ్డికి వాస్తవంగా ఉన్న ఆస్తులు ఎన్ని ? అప్పుడు కిరాయి ఇంటిలో ఉన్న ఆయన ఇప్పుడు భూముల దందా, ఇసుక దందాలు చేసి రూ. 1000 కోట్లకు ఎదిగారని, తుంగతుర్తి, నాగారం గ్రామాల్లో అక్రమంగా ఆస్తులు కూడ బెట్టుకున్నారని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో మాట్లాడేందుకు అవకాశం ఇచ్చేవారు కాదని, తాను శాసనసభ సమావేశాలు మొదలైన సందర్భంగా అన్ని పక్షాలకు మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలని కోరానని గుర్తు చేశారు. చత్తీస్‌ఘఢ్ నుంచి ఒక్క యూనిట్ కరెంట్ ను నాలుగు రూపాయల లోపే కొనాల్సి ఉండగా 6 నుంచి 7 రూపాయలకు కొన్నారని ఆరోపించారు. ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టినప్పటికీ వారి అహంకారం, బుద్ధి మారలేదని నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడేందుకు స్పీకర్ అనుమతించారు. శ్వేతపత్రాలు తప్పుల తడకగా అభివర్ణించారు. తమ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చిందని, విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు పెడతారా ? లేదా ? మీ సిఎం రేవంత్ రెడ్డి మూడుగంటలు మాత్రమే ఉచిత విద్యుత్ ఇస్తామన్నారని, మీరు అధికారంలో ఉన్న కర్నాటక తదితర రాష్ట్రాలలో ఉచిత విద్యుత్ ఇస్తున్నారా ? చెప్పాలని నిలదీశారు. అంతేగాక పార్టీలు మార్చే చరిత్ర కోమటిరెడ్డి బ్రదర్ ్సదని తీవ్రమైన ఆరోపణలు సంధించారు. దీంతో ఒక్కసారిగా సభ వేడెక్కింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడేందుకు స్పీకర్ అనుమతించారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ , తాను నియంత పాలనను అంతం చేసేందుకు , ప్రజల కోసం పార్టీ మారానని, అయినా ...తాను శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి పార్టీ మారానని స్పష్టతనిచ్చారు. మీ పార్టీ అధినేత కేసిఆర్ ఎక్కడి నుంచి వచ్చారు ? కాంగ్రెస్ పార్టీ రాజకీయ భిక్ష పెట్టలేదా ? కాంగ్రెస్ నుంచి టిడిపి, ఆక్కడి నుంచి టిఆర్ ఎస్ పార్టీ పెట్టలేదా ? అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.మీ నేతల అహంభావం, అప్రజాస్వామిక చర్యలకు విసుగు చెందిన ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని, మీరు మారకపోతే విపక్ష స్థానాల్లో కూడా కూర్చోలేని పరిస్థితి వస్తుందని రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. వేలకోట్లు దోచుకున్న మీరు ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా ? బిఆర్ ఎస్ సభ్యులు మాట్లాడే విధానం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని నిప్పులు చెరిగారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపణలపై ప్రధాన ప్రతిపక్ష సభ్యులు కేటీఆర్‌తో పాటు ఆయన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కౌషిక్ రెడ్డి, వివేకానంద తదితరులు వెల్‌లోకి దూసుకుపోయారు. స్పీకర్‌తో వాగ్వాదానికి దిగారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు వెనక్కు తీసుకునేలా ఆదేశించాలని పట్టుబట్టారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి జోక్యం చేసుకుని సభ హుందాతనం కాపాడాలని, 51 మంది కొత్త సభ్యులు ఉన్నారని, ఒకరినొకరు తిట్టుకోవడం సరికాదని, మంచి పద్ధతి కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీకి 5 మంది సభ్యులు ఉన్నప్పటికీ మాట్లాడేందుకు అనుమతి ఇచ్చామని గుర్తుచేశారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, పదేళ్ల పాటు అధికారంలో ఉన్నారని, విపక్షంలోకి వెళ్లాక సలహాలు, సూచనలు చేస్తారని అనుకున్నామని, సభకు అంతరాయం కలిగించడం సమంజసం కాదని బిఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి అన్నారు. కౌషిక్‌రెడ్డి కేకలు వేస్తుండగా స్పీకర్ సీరియస్ అయ్యారు. సభా మర్యాదలు పాటించాలని హెచ్చరించారు. కేటీఆర్ అయినా తమ సభ్యుడికి సంయమనం పాటించాలని చెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు. మంత్రి హోదాలో ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జగదీష్ రెడ్డి ఏకవచనంతో సంబోధించారని, తాను అధికార పార్టీ తరపున ప్రధాన స్పీకర్‌నని, తనను మాట్లాడనివ్వకోవడం సరికాదన్నారు. గతంలో సభలో దయాకరరావు మీదికి ఉరికొచ్చేవారని, వారు వ్యక్తిగతంగా మాట్లాడినందుకే వ్యక్తిగతంగా మాట్లాడాల్చి వచ్చిందని వివరణ ఇచ్చారు. కేసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఒక్క విద్యుత్ శాఖకే రూ. 1,16,000 కోట్ల నష్టం వచ్చిందని, తెలంగాణ ఇచ్చినప్పుడు మిగులు బడ్జెట్‌తో కాంగ్రెస్ పార్టీ, పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని చెప్పారు. ఎన్నో ఆశలతో తెలంగాణ ఇస్తే అక్రమాలతో నాశనం చేశారని, మీ నిర్వాకానికి క్షమాపణ చెప్పాలకి సిఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో కోరారని చెప్పారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ పేదల రాజ్యం తెస్తుందని, 24 గంటల కరెంట్ ఇస్తుందని, 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతుందని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

**రాజగోపాల్ రెడ్డి ఖబడ్దార్ వ్యాఖ్యలు తొలగిస్తాం: స్పీకర్ ప్రసాద్‌కుమార్**

కాంగ్రెస్ సభ్యుడు రాజగోపాల్ రెడ్డి చేసిన ఖబడ్దార్ అని తనను హెచ్చరిస్తూ చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని జగదీష్ రెడ్డి పట్టుబట్టడంతో వాటిని పరిశీలించి రికార్డుల నుంచి తొలగిస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. వ్యక్తిగత దూషణలు చేయవద్దని, అర్థవంతమైన చర్చలు జరిగేలా సహకరించాలని స్పీకర్ కోరారు.

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:21/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 143120
2nd Prize Rs.7000/- 34901
3rd Prize Rs.3500/-
01105 17650 42980 73426 76306
83252 84964 88146 98151 99619
4th Prize Rs.200/-
0021 1847 2816 3174 3843 4253 5817
6180 6877 8735
5th Prize Rs.100/-
0566 2325 2790 3084 4606 4665 4704
6158 6226 8404
6th Prize Rs.50/-
0209 1510 3375 4814 6175 7165 8467
0277 1588 3433 4843 6339 7221 8593
0292 1831 3562 4931 6468 7264 8618
0301 2104 3571 5059 6485 7350 8692
0472 2131 3639 5102 6629 7627 8801
0494 2237 3947 5358 6659 7633 8887
0536 2268 4071 5399 6729 7744 9229
0596 2422 4338 5475 6814 7880 9310
0854 2542 4475 5599 6833 7889 9555
0859 2582 4524 5621 6871 7952 9853
1014 2603 4546 5789 6993 7991
1087 2758 4595 5812 7065 8036
1133 3193 4625 5840 7123 8188
1192 3275 4705 5850 7133 8382
1413 3286 4707 6174 7146 8409

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 266757
2nd Prize Rs.7000/- 21018
3rd Prize Rs.3500/-
26679 28405 28755 57692 78098
83574 85093 92969 93312 94149
4th Prize Rs.200/-
0219 1423 1468 2668 2905 3409 5497
6144 8069 8646
5th Prize Rs.100/-
0570 1187 1417 1573 2095 3808 5241
6066 6759 7435
6th Prize Rs.50/-
0067 1114 2909 5098 7263 8381 9193
0291 1243 2910 5481 7449 8615 9222
0329 1324 2975 5660 7644 8698 9376
0332 1359 3059 5837 7662 8776 9758
0430 1426 3099 6088 7782 8786 9794
0456 1627 3671 6151 7795 8797 9841
0494 1831 3684 6161 7804 8856 9873
0499 1962 3695 6211 7846 8857 9915
0606 1996 3735 6275 7898 8945 9942
0621 2138 3922 6579 7958 8973 9974
0646 2233 4110 6976 7998 9070
0781 2324 4817 7001 8105 9089
0911 2509 4838 7118 8221 9109
0960 2613 4903 7161 8249 9111
1038 2851 4990 7253 8358 9120

## ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:21/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 756431
2nd Prize Rs.7000/- 99408
3rd Prize Rs.3500/-
12766 13119 21516 36919 55672
59465 60913 74260 80075 98173
4th Prize Rs.200/-
1268 2104 2973 3967 4203 5402 6594
9075 9372 9810
5th Prize Rs.100/-
0054 0381 2012 2350 4512 5617 6359
6738 7433 9822
6th Prize Rs.50/-
0092 2032 3047 4490 5880 7604 9030
0176 2112 3070 4554 6004 7682 9101
0292 2143 3268 4696 6115 7894 9172
0366 2217 3359 4799 6325 8158 9314
0371 2220 3485 4900 6599 8213 9326
0545 2263 3581 4901 6630 8219 9558
0597 2437 3602 4958 6654 8363 9638
0661 2455 3777 5190 6745 8405 9646
0736 2508 3795 5191 7044 8454 9739
0853 2684 3830 5244 7135 8481 9963
0996 2700 3854 5313 7235 8709
1006 2733 3931 5471 7272 8757
1746 2949 4246 5583 7338 8834
1903 3003 4272 5752 7374 8942
2025 3025 4469 5826 7537 8967

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 345929
2nd Prize Rs.7000/- 27930
3rd Prize Rs.3500/-
01034 03864 26203 28751 33525
34304 62291 74628 94705 98627
4th Prize Rs.200/-
0685 2062 3341 3641 4692 5808 6667
7406 9091 9668
5th Prize Rs.100/-
0046 2144 5394 7029 7288 7291 7644
7662 8009 9148
6th Prize Rs.50/-
0074 1242 2389 3529 5663 7616 9325
0092 1310 2447 3626 5817 7636 9349
0184 1385 2541 3735 6231 7876 9369
0197 1585 2737 3786 6397 7900 9405
0255 1656 2751 3848 6445 8141 9425
0278 1850 2771 4076 6825 8203 9483
0384 1971 2824 4527 6924 8313 9499
0501 2038 2930 4684 6960 8363 9625
0525 2078 2944 4989 7122 8391 9643
0674 2160 3041 5053 7163 8468 9747
0875 2172 3256 5064 7313 8510
0982 2231 3413 5532 7394 8706
1033 2284 3473 5585 7519 8717
1122 2361 3506 5600 7556 8774
1201 2372 3507 5646 7561 9184

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:21/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 518568
2nd Prize Rs.7000/- 92279
3rd Prize Rs.3500/-
00079 06305 06709 28335 36718
44502 50254 52902 67267 87113
4th Prize Rs.200/-
1802 1863 2618 4262 7837 7890 8100
8161 9127 9334
5th Prize Rs.100/-
0462 1455 1587 2766 3108 3410 4068
6454 9288 9971
6th Prize Rs.50/-
0234 2317 3623 5177 6943 8249 9038
0412 2400 3894 5306 6987 8417 9084
0523 2442 3911 5344 7052 8434 9154
0593 2474 4014 5473 7150 8435 9513
0742 2491 4175 5482 7206 8443 9543
0870 2550 4307 5512 7244 8531 9621
0928 2635 4332 5538 7254 8561 9650
1010 2722 4652 5678 7359 8619 9767
1220 2846 4680 5759 7410 8642 9856
1417 2905 4848 5902 7477 8712 9873
1441 2975 4866 5929 7654 8768
1590 3001 4886 6011 7765 8820
1864 3235 4903 6230 7968 8838
2143 3403 4961 6312 8170 8840
2187 3466 5098 6701 8237 9023

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 479497
2nd Prize Rs.7000/- 85373
3rd Prize Rs.3500/-
19576 25154 34471 46331 58938
73721 82645 85975 92854 94674
4th Prize Rs.200/-
2270 4054 4443 4446 6295 6668 6904
7075 9388 9432
5th Prize Rs.100/-
0429 0808 1206 2101 2623 3499 3812
7904 8937 9120
6th Prize Rs.50/-
0026 1452 3265 5053 6839 8244 9054
0062 1543 3290 5134 6847 8305 9119
0360 1544 3400 5270 6937 8521 9311
0560 1656 3435 5562 6989 8572 9355
0857 1674 3561 5609 7139 8579 9375
0863 2022 3876 5672 7156 8589 9672
0935 2119 3934 5696 7205 8649 9748
0954 2256 4073 5802 7206 8699 9784
0961 2351 4182 5896 7320 8755 9794
0994 2678 4285 6577 7563 8817 9917
1052 2721 4294 6594 7801 8822
1106 3008 4482 6603 7922 8886
1212 3014 4486 6619 7927 9011
1220 3071 4518 6767 8128 9015
1369 3234 4556 6828 8187 9016

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:21/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 621141
2nd Prize Rs.7000/- 18014
3rd Prize Rs.3500/-
12271 23943 25857 36018 46588
55301 79278 86365 97199 99663
4th Prize Rs.200/-
1007 2905 3041 7109 7429 7883 8358
9248 9669 9772
5th Prize Rs.100/-
0596 0758 0786 1726 4060 4328 4469
8152 9387 9451
6th Prize Rs.50/-
0044 1770 3155 4687 6489 7557 9203
0329 1775 3169 4715 6582 7728 9303
0538 1959 3278 4739 6656 7783 9315
0757 2134 3298 4867 6706 7868 9413
0922 2232 3327 4996 6768 7912 9514
1009 2345 3441 5536 6870 8010 9541
1216 2388 3645 5551 6871 8117 9674
1326 2409 4230 5624 6891 8239 9801
1373 2510 4297 6048 6944 8304 9847
1415 2553 4326 6131 7195 8384 9970
1440 2583 4442 6139 7235 8505
1454 2712 4467 6153 7309 8681
1479 2822 4587 6160 7383 8874
1583 2975 4600 6228 7432 9090
1649 3079 4634 6325 7504 9118

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 843720
2nd Prize Rs.7000/- 23481
3rd Prize Rs.3500/-
00023 40334 41136 69637 77335
84763 86323 92904 96597 97563
4th Prize Rs.200/-
0384 1234 1285 1287 1765 1974 2685
3654 3873 4918
5th Prize Rs.100/-
1061 3006 6980 7099 7308 7611 7756
8673 9217 9826
6th Prize Rs.50/-
0007 1783 3441 4434 6259 7865 8705
0008 1816 3463 4648 6333 7938 8801
0408 1865 3505 4921 6388 7983 8965
0522 2161 3660 5049 6704 8002 9088
0565 2169 3827 5122 6858 8092 9094
0577 2323 3857 5285 6945 8154 9148
0660 2571 4037 5318 7210 8207 9277
0865 2594 4078 5492 7318 8244 9476
1142 2765 4096 5741 7354 8335 9523
1232 2788 4233 5753 7392 8378 9702
1249 2804 4289 5860 7428 8445
1379 2817 4311 5898 7429 8467
1508 2954 4362 5996 7514 8499
1547 3137 4386 6164 7619 8628
1574 3332 4404 6170 7801 8680

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:21/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 934286
2nd Prize Rs.7000/- 53763
3rd Prize Rs.3500/-
03228 09597 12537 36908 53046
57922 63393 79035 82944 84231
4th Prize Rs.200/-
0222 0892 1037 1544 4341 4774 6578
6861 7127 8619
5th Prize Rs.100/-
0084 0652 1689 3887 4452 4618 5597
5731 7643 9441
6th Prize Rs.50/-
0259 1846 2852 4489 5538 7377 8695
0446 1902 2914 4536 5574 7397 8799
0537 1925 2990 4548 5719 7534 8993
0706 2108 3031 4554 5761 7618 8999
0996 2124 3051 4564 5925 7776 9157
1018 2211 3071 4751 6147 7786 9178
1109 2409 3511 5019 6309 7838 9360
1236 2472 3566 5158 6365 7944 9525
1338 2570 3865 5188 6600 7977 9655
1482 2595 3938 5195 6736 7990 9883
1535 2602 4040 5234 6826 8061
1560 2610 4063 5328 6905 8131
1579 2613 4255 5444 6942 8177
1587 2757 4401 5447 6949 8294
1627 2847 4419 5464 6959 8650

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 732918
2nd Prize Rs.7000/- 67502
3rd Prize Rs.3500/-
02223 03429 06277 16956 23835
39121 64964 65712 93706 97882
4th Prize Rs.200/-
0981 1624 3635 3826 6243 6716 6794
7661 8261 8465
5th Prize Rs.100/-
1664 3450 3896 4853 5139 6517 7050
8327 9043 9632
6th Prize Rs.50/-
0133 1544 3273 4728 5953 7028 8745
0164 1560 3308 4736 5995 7107 8855
0184 1610 3349 4744 6205 7381 8870
0243 1682 3572 4886 6218 7501 8952
0290 1830 3617 4921 6285 7627 8994
0371 1934 3668 4949 6373 8059 8997
0474 2153 3813 5101 6379 8239 9135
0514 2234 4106 5212 6414 8243 9646
0537 2306 4222 5358 6474 8307 9894
0540 2373 4263 5458 6711 8415 9947
0636 2490 4390 5549 6733 8455
0728 2635 4504 5698 6849 8543
0786 3105 4543 5845 6922 8576
0873 3141 4599 5879 6971 8579
1422 3221 4690 5917 6990 8708

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:21/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 258328
2nd Prize Rs.7000/- 82144
3rd Prize Rs.3500/-
14419 25338 25802 36865 47401
58658 69521 69878 71527 93287
4th Prize Rs.200/-
0062 0514 0714 0767 1105 1177 7510
7631 8150 8185
5th Prize Rs.100/-
1330 2978 5900 7559 8032 8300 8687
9108 9414 9973
6th Prize Rs.50/-
0000 1363 2841 4501 6227 7742 9273
0005 1445 2845 4612 6310 7870 9585
0035 1716 3002 4709 6416 7887 9630
0227 1733 3079 4783 6621 7918 9659
0267 2056 3094 4824 6646 8078 9684
0440 2218 3175 4853 6666 8178 9706
0572 2223 3489 4955 6697 8268 9813
0590 2293 3601 5000 6913 8293 9881
0651 2370 3907 5298 7103 8302 9902
0958 2374 3993 5302 7288 8363 9912
1041 2421 4011 5383 7350 8716
1257 2426 4156 5596 7434 8743
1287 2442 4207 5633 7541 8805
1288 2542 4319 5725 7629 8851
1294 2811 4442 5929 7637 8940

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 135990
2nd Prize Rs.7000/- 79224
3rd Prize Rs.3500/-
13971 24678 35471 46544 57151
68654 79864 81281 81871 92980
4th Prize Rs.200/-
0124 1509 2712 3809 3844 3996 4578
6469 6760 8836
5th Prize Rs.100/-
0746 1392 3136 5302 5910 6626 8766
8903 9735 9835
6th Prize Rs.50/-
0050 1373 2828 4326 5304 7244 8907
0119 1490 2853 4329 5727 7288 8923
0197 1536 2872 4375 5950 7316 9045
0219 1759 2981 4428 5982 7580 9426
0354 1764 2990 4813 6011 7649 9595
0383 1765 3192 4823 6041 7727 9705
0533 1768 3193 4828 6199 7792 9782
0623 1835 3313 4877 6525 7866 9913
0696 1935 3529 4921 6553 8207 9932
0708 2171 3538 5012 6561 8280 9959
0784 2263 4036 5058 6650 8487
0969 2285 4043 5108 6680 8505
1237 2624 4054 5141 6781 8527
1319 2627 4072 5163 6974 8785
1360 2665 4312 5176 7196 8828

## బిగ్‌బాస్-7 ఫైనల్ గొడవ కేసు
# 12 మందికి 14 రోజుల రిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** బిగ్‌బాస్ తెలుగు 7షో అనంతరం జరిగిన ఘటనలో 12 మందికి 14 రోజుల పాటు నాంపల్లి కోర్టు రిమాండ్ విధించింది. నలుగురు మైనర్లను జువైనల్ న్యాయస్థానంలో హాజరుపర్చారు పోలీసులు. ఆర్టీసి బస్సులపై దాడి, ధ్వంసం చేసిన ఘటనలో 16 మందిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ఆర్టీసి బస్సులు, పోలీసు వాహనాలపై దాడికి పాల్పడిన వారిలో 16 మందిని గుర్తించి అరెస్టు చేశారు పోలీసులు. అరెస్టు అయిన వారిలో 12 మంది మేజర్లు, నలుగురు మైనర్లు ఉన్నారు. నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు కోర్టు ఎదుట హాజరు పర్చారు. మరోవైపు బిగ్‌బాస్ తెలుగు సీజన్ 7 విజేత పల్లవి ప్రశాంత్ బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. తీర్పును శుక్ర వారానికి వాయిదా వేసింది. పల్లవి ప్రశాంత్‌కు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరపు న్యాయవాది వేనుగోపాల్ కోర్టును కోరారు. పోలీసులు సరైన భద్రత లేకపోవడం వల్లనే ఇలాంటి పరిణామాలు జరిగాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పల్లవి ప్రశాంత్ విధుల్లో ఉన్న పోలీసులకు ఆటంకం కలిగించారని రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. 41 సీఆర్పీసీ నోటీస్ ఇచ్చేకే పల్లవి ప్రశాంత్‌ను అరెస్టు చేశామని చెప్పారు. ప్రశాంత్ కారణంగా పలువురు యువకులు వికృత చేష్టలకు పాల్పడి..పోలీసుల ముందే ఆరు ఆర్టీసి బస్సులను, కార్లను ధ్వంసం చేశారని తెలిపారు. పోలీసులను డ్యూటీ చేయకుండా పల్లవి ప్రశాంత్ అడ్డుకున్నారని రిమాండ్ రిపోర్టులో తెలిపారు. ఈ న్యూసెన్స్ మొత్తం పోలీసుల కళ్లముందే జరిగిందన్నారు. భవిష్యత్తులో వీరికి సమాజంపై బాధ్యత, భయము ఉండాలనే ఉద్దేశంతోనే అరెస్టు చేశామన్నారు పోలీసులు. సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉన్న కారణంగా పల్లవి ప్రశాంతను అదుపులోకి తీసుకున్నా మని తెలిపారు. పోలీసులు చాలాసార్లు పల్లవి ప్రశాంత్‌కు విజ్ఞప్తి చేసినా కనికరించలేదని వెల్లడించారు. పల్లవి ప్రశాంత్ అతడి అనుచరులను రెచ్చగొట్టి కార్లు, బస్సులు ధ్వంసానికి పాల్పడ్డారని తెలిపారు. రెండు కార్లను రెంట్‌కు తీసుకుని అన్నపూర్ణ స్టూడియోస్ వద్దకు వచ్చారని చెప్పారు. అక్కడికి వచ్చి వారందరినీ విధ్వంసానికి ఉసిగొల్పి బిగ్‌బాస్ షోకు వచ్చిన సెలబ్రిటీ కార్లను ధ్వంసం చేశారని డిమాండ్ రిపోర్టులో చెప్పారు పోలీసులు.

# 'దళిత బంధు' రెండో విడత బంద్

- దరఖాస్తుల పరిశీలన నిలిపివేత.. పెండింగ్‌లో 51 వేల అప్లికేషన్లు
- ఇప్పటికే యూనిట్లు మంజూరైన వాటికి నిధులపై సందిగ్ధం
- అమలుపై స్పష్టత కోసం సర్కార్‌కు సాంఘిక సంక్షేమ శాఖ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకానికి బ్రేక్ పడింది. రెండో విడత అమలు నిమిత్తం తీసుకున్న దరఖాస్తుల ప్రక్రియను నిలిపివేయాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోపక్క ఇప్పటికే యూనిట్లు మంజూరైన వాటికి నిధులు విడుదలతో పాటు, వివిధ యూనిట్ల గ్రౌండ్ నిమిత్తం కొంత మేర నిధులు విడుదల చేయగా, మరి మిగిలిన సొమ్మును విడుదల చేయాల్సి ఉంది. అయితే దళిత బంధు కొత్త దరఖాస్తులతో పాటుగా, వీటిని కూడా తాత్కాలికంగా అధికారులు పక్కన పెట్టారు. దళిత బంధు పథకం రెండో దశ కింద రాష్ట్ర వ్యాప్తంగా 51 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. అయితే వీటిపై ప్రభుత్వం నుండి విధానపరమైన స్పష్టత వచ్చేంత వరకూ దళిత బంధు పథకానికి వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచనున్నారు. దీనికి సంబంధించి దళిత బంధు పథకం అమలు విషయంలో మార్పులు, చేర్పులకు సంబంధించిన మార్గదర్శకాలు, స్పష్టత ఇవ్వాల్సిందిగా సాంఘింక సంక్షేమ శాఖ అధికారులు ప్రభుత్వానికి తాజాగా లేఖ రాసినట్లు తెలియవచ్చింది. మరోవైపు ఇప్పటికే యూనిట్లు మంజూరై, కొంత నగదు విడుదల చేసిన వారికి మిగిలిన ఆర్థిక నిధులను అందించాలా, లేకుంటే ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. కాగా కేసీఆర్ సర్కార్ హయంలో ప్రారంభించిన దళిత బంధు పథకానికి తొలి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 38,323 కుటుంబాలకు యూనిట్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా ఒక్కో దళిత కుటుంబానికి వివిధ యూనిట్ల నిమిత్తం అప్పటి ప్రభుత్వం 10 లక్షల రూపాయల చొప్పున నిధులు విడుదల చేసింది. ఈ విధంగా తొలివిడత దళిత బంధు పథకం అమలు కోసం గత ప్రభుత్వం 4,441.8 కోట్ల రూపాయలను వ్యయం చేసింది. ఇక రెండో విడతగా హుజూరాబాద్ నియోజకవర్గాన్ని మినహాయించింది మిగిలిన వాటికి ఒక్కో నియోజకవర్గానికి 1,100 మంది చొప్పున రాష్ట్రం మొత్తం మీద 1.30 లక్షల కుటుంబాలకు ఈ పథకాన్ని అలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు నియోజకవర్గాల్లో దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభింగా దాదాపు 51 వేల వరకూ దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల వివరాలన్నింటినీ దళిత బంధు పోర్టల్‌లో అధికారులు అప్‌లోడ్ చేశారు. వీటిలో పైలెట్ ప్రాజెక్టు కింద 400 దరఖాస్తులకు సంబంధించిన లబ్దిదారులను ఎంపిక చేసిన అధికారులు వారందరికీ యూనిట్లు మంజూరు చేశారు. ఇదే సమయంలో రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల్లోని 162 మందికి లబ్దిదారులకు రవాణా వాహనాలు ఇచ్చి వాటిని జలమండలితో అనుసంధానించారు. అంతేకాకుండా ఇతర జిల్లాల్లో మరో 238 మంది లబ్దిదారులకు యూనిట్లు మంజూరు చేసిన గత ప్రభుత్వం వాటి నిమిత్తం తొలి విడత నిధులు కూడా విడుదల చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలో రావడంతో దళిత బంధు పథకం అమలు ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో దరఖాస్తులే కాకుండా ఇప్పటికే యూనిట్లు మంజూరైన వారి పరిస్థితి, అలాగే మంజూరైన కొన్నింటికి మొదటి విడత నిధులు విడుదల చేయడం, తాజాగా రెండో విడత నిధులు చెల్లింపులు నిలిచిపోయాయి. మరి రాష్ట్ర సర్కార్ వీటిపై ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది.

# సాగునీటిరంగ ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాల్సిందే

## ప్రాజెక్టుల అన్నిరకాల లెక్కలు పూర్తిగా ఉండాలి
## వ్యవసాయం, నీటిపారుదలపై మంత్రులతో కలిసి
## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 21:** సాగునీటి రంగానికి సంబంధించిన ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి గురువారం ఉదయం తన నివాసంలో వ్యవసాయం, నీటిపారుదల రంగాలపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. 1956 నుంచి 2014 వరకు, 2014 నుంచి 2023 వరకు నిర్మించిన ప్రాజెక్టులు, వాటి నిర్మాణ వ్యయాలు, ప్రాజెక్టుల వారీగా సాగులోకి తెచ్చిన ఆయకట్టు వివరాలను అధికారుల ద్వారా సిఎం తెలుసుకున్నారు. ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన మార్గదర్శకాలు ప్రజలకు తెలియసేలా చూడాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని రకాల లెక్కలు పూర్తిగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియకుండా దాచిపెట్టే ప్రయత్నం చేయొద్దని ఒకవేళ అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వంలో ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాల్సిందేనన్న ఉద్దేశంతో ప్రతి అంశాన్ని ప్రజలకు విడమరచి చెబుతున్నా మన్నారు. ఈ విషయంలో అధికారులు పూర్తి స్థాయి నివేదిక అందించాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్, సిఎస్ శాంతికుమారి, సిఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి రఘునందన్‌రావు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మరోవైపు ఆదివారం కూడా నీటిపారుదలకు సంబంధించి సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. యాసంగి పంటకు నీటి విడుదల, కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని నీటిపారుదల శాఖ అధికారులను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. నీటిపారుదల రంగం ప్రస్తుత పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్తగా నిర్మించిన ప్రాజెక్టుల ఖర్చులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలన్నారు. ఇతర రాష్ట్రాలతో జల వివాదాలకు సంబంధించి కృష్ణా ట్రిబ్యునల్ వద్ద వినిపించాల్సిన వాదనలు, ముందు ముందు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. అంతరాష్ట్ర జల వివాదాలను త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# రాష్ట్రంలో కొత్తగా 6 కొవిడ్ పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 21:** తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 925 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా... కొత్తగా 6 కోవిడ్ పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో కోవిడ్ కేసుల సంఖ్య 19కి చేరింది. 24 గంటల వ్యవధిలో ఈ మహమ్మారి నుంచి ఒకరు కోలుకుంటున్నట్లు వైద్యారోగ్య శాఖ బులిటెన్‌లో పేర్కొంది. ప్రస్తుతం రాష్ట్రంలో 19 మంది ఐసోలేషన్‌లో ఉండగా.... 54 మంది రిపోర్టులు రావాల్సి ఉందని ఆరోగ్య శాఖ తెలిపింది. కరోనా మహమ్మారి రాష్ట్రంలో ప్రవేశించినప్పటి నుంచి గత కొంతకాలంగా ఇప్పటి వరకు 8,44,519 మందికి కరోనా పాజిటీవ్ నిర్ధారణ కాగా, అందులో 8,40,389 కోలుకున్నారు. 4,111 మంది మరణించారు. కోలుకుంటున్నవారి శాతం 99.51శాతం ఉంది. మరణించిన వారి శాతం 0.49శాతంగా నమోదైంది.

### కొత్త వేరియంట్‌పై ఆందోళన వద్దు: ఫీవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్

నగరంలో ప్రస్తుతం కోవిడ్ కేసులు క్రమంగా పెరుగున్నప్పటికీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఫీవర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. బీపీ, కిడ్నీ సంబంధిత వ్యాధులు, గర్భిణిలు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవాళ్లకు జెఎన్.1(కోవిడ్) వైరస్ సోకే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. కోవిడ్ వైరస్ రూపాంతరం చెంది జెఎన్.1గా మారిందని, ఇది చాలా వేగంగా వ్యాప్తి చెందుతోందని పేర్కొన్నారు. జెఎన్.1 ఎక్కువగా వ్యాప్తి చెందితే ఉస్మానియా, గాంధీ, నిలోఫర్, ఫీవర్ ఆసుపత్రుల్లో ప్రత్యేక పడకలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేశామని వెల్లడించారు. ప్రస్తుతం పండుగల సీజన్ ఉన్నందున ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని సూచించారు.


**BEFORE THE HONOURBLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, Hyderabad
**O.A. No. 584 OF 2023**
BETWEEN:
M/s. Kotak Mahindra Bank Ltd. ... Applicant
And
Jugal Kishore Gupta Kishor ...Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Jugal Kishor Gupta Kishor,** D/W/S/O- Radhey Shyam Gupta, 8-5-235 3, Sindicate Bank, Old Bowenpally, Hyderabad, Telangana - 500011 .
2. **Mr. Parmindar Singh,** Flat No. 202, Sri Sai Sindhu Homespet, Basheerabad, Quthbullapur, Hyderabad, Telangana - 500055.
3. **Mr. Nand Kishore,** Flat No. 303, 3rd Floor, Sri Raj Residency, Kompalle, Hyderabad, Telangana - 500 014. ...Defendants

Please take the summons in the above **O.A. No. 584 of 2023** filed by the applicant for Recovery of money of **Rs. 23,31,100.56/- (Rupees Twenty Three Lakhs Thirty One Thousand One Hundred and Fifty Six Paisa Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha"** Telugu Daily newspaper and posted the matter to **23.01.2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **23.01.2024** at 10.30a.m at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **15th of December, 2023.**
(By order of the Court)
**Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad**


## 'సాహితి' రియల్ ఎస్టేట్ ఆస్తులు జప్తు చేసిన ఇడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 21:** సాహితీ రియల్ ఎస్టేట్ సంస్థలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు చేసింది. ఈ దాడుల్లో పలు విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇప్పటికే సాహితీ ఇన్‌ఫ్రాపై ఈడీ కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. రూ.161 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేస్తూ ఈడీ కీలక ఆదేశాలు జారీ చేసింది. రియల్ ఎస్టేట్ పేరుతో ప్రజల నుంచి రూ.260 కోట్లు, అమీన్‌పూర్‌లో హైరైజ్ బిల్డింగ్ పేరుతో రూ.89 కోట్లు వసూలు చేసింది. అలాగే రూ.126 కోట్లను వ్యక్తిగతంగా వాడుకున్నట్లు ఈడీ గుర్తించింది. సాహితీ ఎండీ లక్ష్మీనారాయణ, పూర్ణచందర్ రావు ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. హైదరాబాద్ సీసీఎస్ కేసు ఆధారంగా ఈడీ ఈ దర్యాప్తు జరుపుతోంది.

## కేంద్రం అప్పు రూ.205 లక్షల కోట్లు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** ప్రస్తుత 2023–24 ఆర్థిక సంవత్సరంలోని రెండో త్రైమాసికానికి దేశం మొత్తం అప్పు 205 లక్షల కోట్ల రూపాయలకు పెరిగాయి. దీనికి ముందు మార్చి త్రైమాసికంలో మొత్తం 200 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. మొత్తం అప్పుల్లో రాష్ట్ర ప్రభుత్వాల వాటా 50.18 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. వీటితో పాటు ట్రెజరీ బిల్లుల విలువ మొత్తం అప్పుల్లో 4.51 శాతంగా 9.25 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కార్పొరేట్ బాండ్ల మొత్తం అప్పుల్లో 44.61 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నట్లు ఒక నివేదికలో వెల్లడైంది. సమీక్షించిన కాలానికి కేంద్ర ప్రభుత్వం అప్పు 161.1 లక్ష కోట్ల రూపాయలుగా ఉందని, అంతకు మందు మార్చి త్రైమాసికంలో 150.4 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ వెల్లడించినట్లు ఆన్‌లైన్ బాండ్ ప్లాట్‌ఫామ్ ఇండియా బాండ్స్ వెల్లడించింది. ఈ ప్లాట్‌ఫామ్ రిజర్వ్ బ్యాంకేతోపాటు, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సెబీ నుండి డేటాను సేకరించి నివేదికన రూపొందించింది.

# పెట్టుబడులు పెట్టే కంపెనీలకు ఎర్రతివాచీ స్వాగతం

- టిహబ్‌లో ఆటా బిజినెస్ సెమినార్‌లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే సంస్థలకు అన్ని విధాలుగా సహకరిస్తామని, ఎర్ర తివాచీ పరిచి కంపెనీలను స్వాగతిస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నగరంలోని టిహబ్‌లో నిర్వహిస్తున్న ఆటా వేడుకల్లో భాగంగా ఆటా, సిఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజినెస్ సెమినార్‌లో యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యఅతిథిగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే సంస్థలకు ఏ సమస్య ఉన్నా తీర్చే బాధ్యత తమదేనని అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు, వ్యాపార కార్యాలయాలు తెరిచేందుకు హైదరాబాద్ అనుకూలమైన నగరమని అన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం సైతం పెట్టుబడులు పెట్టే వారికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ మాట్లాడుతూ అమెరికాలో తెలుగు వారు ఎక్కువగా ఉన్నారని, వారికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటా నిర్వహిస్తున్న కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంద న్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడిన వారు ఎంతో ఉన్నతంగా ఎదిగారని అన్నారు. హైదరాబాద్, అమెరికాల మధ్య సంధానకర్తగా ఆటా వ్యవహరించడం అభినందనీయమన్నారు. నగరానికి అమెరికా నుంచి పెట్టుబడులు తీసుకు రావడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.
ఆటా వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ సెమినార్ అమెరికా, తెలంగాణల మధ్య సంబంధాలను మరింత పెంపొందిస్తుందని ఆటా అధ్యక్షురాలు మధు బిమ్మినేని అభిప్రా యపడ్డారు. వచ్చే సంవత్సరం జూన్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరుగనున్న ఆటా మహాసభలకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐఐ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఆటా వేడుకల చైర్, ఎన్నికైన అధ్యక్షుడు జయంత్ చల్లా, కో చైర్ వేణు సంకినేని, కార్యదర్శి రామకృష్ణారెడ్డి, కోశాధికారి సతీష్‌రెడ్డిలతోపాటు ఆటా సభ్యులు సాయి సూదిని, రవీందర్, రామ్ మట్టపల్లి, భీమ్‌రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు భారత్‌బంద్‌కు మావోయిస్టుల పిలుపు


మావోయిస్టులు దగ్ధం చేసిన కారు

## అప్రమత్తం అయిన పోలీసులు.. భద్రత కట్టుదిట్టం

**చర్ల, ప్రభాతవార్త:** భారత్ బంద్ నేపథ్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో అలజడులు సృష్టించారు. మావోల అలజడుల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యి భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎటువంటి అలజడులకు ఆస్కారం లేకుండా నిఘా పెంచారు. జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలలో విప్లవోద్యమంపై భద్రతా బలగాలు జరుపుతున్న అణిచివేత దాడులను నిరసిస్తూ నేడు మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు అక్కడక్కడ అలజడులు సృష్టించారు. మహారాష్ట్ర, చత్తీస్‌ఘఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విధ్వంసాలకు పాల్పడ్డారు. జాతీయ రహదారులపై తిరుగుతున్న వాహనాలను నిలిపివేసి నిప్పంటించి దగ్ధం చేస్తూ ఘాతుకాలకు పాల్పడ్డారు. 63వ నెంబర్ జాతీయ రహదారులపై తిరుగుతున్న వాహనాలను నిలిపివేసి నిప్పటించి దగ్ధం చేస్తూ ఘాతుకాలకు పాల్పడ్డారు. ఛత్తీస్‌గఢ్‌లో ఆంధ్రప్రదేశ్ గన్నవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుతోపాటు టిప్పర్ కార్‌ను తగలబెట్టారు. భారత్ బంద్‌ను జయప్రదం చేయాలంటూ నినాదాలు ఇచ్చుకుంటూ వాహనాలకు నిప్పు పెట్టారు. మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. సరిహద్దు ప్రాంతాలలో మావోలు అలజడి సృష్టించ వచ్చున్న నిఘా వర్గాల సూచనల మేరకు సరిహద్దు భద్రతను కట్టుదిట్టం చేసి నిఘా పెంచారు. మావోయిస్టులే లక్ష్యంగా ప్రత్యేక పోలీసులు కూబింగ్ చేపట్టారు. భద్రాచలం నియోజకవర్గ పరిధిలో మావోయిస్టు టార్గెట్‌లో ఉన్న ప్రజాప్రతినిధులను రాజకీయ పార్టీ నేతలను వ్యాపారులకు పోలీసులు హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో పలు ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలను తగలబెట్టారు. నేటి బంద్ కారణంగా ప్రభుత్వ ఆస్తులైన ఆర్‌టిసి బస్సులను, ప్రైవేటు వాహనాలను రాత్రి సమయంలో నిలిపివేశారు.

### ప్రైవేటు బస్సును దగ్ధం చేసిన మావోయిస్టులు

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు రెచ్చిపోయారు. ఆవుపల్లి నుండి రాయ్‌పూర్ వెళ్తున్న రాయల్ ట్రావెల్స్ బస్సు దుగ్గాయిగూడ సమీపంలోని రాగానే మావోయిస్టులు ముట్టడించారు. బస్‌లో ఉన్న ప్రయాణికులు అందరిని దింపి బస్సుకు నిప్పు పెట్టారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

# తెచ్చిన అప్పులతో ఎక్కడా నష్టం జరగలేదు

## విద్యుత్ సంస్థల ఆస్తులు పెంచాం
## అవినీతిపై న్యాయవిచారణ చేపట్టాలంటూ
## ప్రభుత్వానికి మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి సవాల్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** దేశంలో 24గంటల విద్యుత్‌ను అన్ని రంగాల వినియోగదారులకు అందిస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం విద్యుత్ రంగంపై ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై మాట్లాడారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్‌రంగంపై అవినీతి జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అంటున్నారని, అయితే వీటన్నింటిపై సిట్టింగ్ జడ్జితోగానీ, కమిషన్‌తో గానీ న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరాధార ఆరోపణలు చేస్తుమన్నారు. ఆరోపణలపై ఏ విచారణకైనా సిద్దమన్నారు. కోమటిరెడ్డిచేసిన ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితోగానీ, కమిషన్‌తో విచారణ చేయించుకోవచ్చు నన్నారు. ఈ విచారణలో దోషులు దొరికితే వాళ్లకు శిక్ష వేయాలన్నారు. లేకపోతే ఆధారాలు లేకంఉడా అసంబద్ద ఆరోపణలు చేసిన వారికి శిక్ష పడాలన్నారు. తప్పకుండా ఈ విషయం తేలాలన్నారు. ఇటువంటివి చాలా సందర్భల్లో బయటకు మాట్లాడుతుంటే విన్నానని, కానీ ఏ ఒక్క రోజు కూడా రియాక్ట్ కాలేదన్నారు. ఇవన్ని పనికిమాలినవని అన్నారు. ఆధారహితమైవన్నారు. ఇవన్ని రికార్డుల్లోకి రావాలని ఇన్ని రోజులు వేచిచూశాన్నారు. దీనిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్నికోరారు.
అన్ని అంశాలపై విచారణ జరిపించుకోవచ్చునన్నారు. ఈ విషయంలో స్పందించిన ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించింది. వినియోగంపై నీతి అయోగ్ తన స్టేట్ ఎనర్జీ అండ్ క్లైమెంట్ ఇండెక్స్ ఈ అంశాన్ని ప్రకటించిందన్నారు. 2014 జూన్ 2 నాటికి విద్యుత్ సంస్థల ఆస్తులు రూ.44,438కోట్లు ఉంటే, అప్పులు రూ.22,423కోట్లు ఉందన్నారు. ఇప్పుడు అప్పులు రూ.81,016కోట్లు అవ్వగా, ఆస్తుల విలువ రూ.1,37,570కోట్లు పెంచామన్నారు. తెచ్చిన అప్పులతో ఎక్కడా నష్టం జరగలేదన్నారు. ఆస్తులు పెంచామన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో పిల్లలకు పరీక్షలు వస్తున్నాయంటే పెద్దలకే పెద్ద పరీక్ష ఉండేదన్నారు.
పరీక్షలు వస్తున్నాయంటే కిరసనాయిల్ దేవులాడుకురావడం, క్యాండిల్స్ కొనుక్కొచ్చుకునే పరిస్థితి ఉండేదన్నారు. ఒప్పుడు పల్లెల్లో నీళ్ల కావాలంటే బోరుబావుల దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉండేదన్నారు. అలా బోరుబావి దగ్గరకు పోయాక కరెంటు పోతే రెండు గంటలా? మూడు గంటలా? నాలుగు గంటలా? ఎన్ని గంటలు అక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. బిందెడు నీళ్లు లేకుండా ఇంటికి పోతేఎసరు పెట్టే పరిస్తితి లేదన్నారు. ఆనాడు పరిశ్రమలు, వాణిజ్య రంగం, వ్యాపార రంగం, జనరేటర్ లేని ఏ ఒక్కషాపు, ఇన్వర్టర్ లేని ఇళ్లు ఉండేదా? అన్నారు. ప్రపంచంలో పారిశ్రామిక వేలు ధర్నా చేసిన మొట్టమొదటి సందర్భం సమైక్య పాలనలోనే హైదరాబాద్‌లో జరిగిందన్నారు. విద్యుత్ సరఫరాలో నాణ్యత పెంచామన్నారు. అన్ని రంగాలకు 24గంటల విద్యుత్ అందించామన్నారు. మా హయాంలో అర ఎకరం కూడా ఎండలేదన్నారు. విద్యుత్‌పై ధర్నాలు చేసే అవకాశం మేము ఇవ్వలేదన్నారు. మా హయాంలో ఒక్క రోజు కూడా పవర్ హాలిడే ఇవ్వలేదన్నారు. ఈ సభలో ఉన్న ప్రతి ఒక్కరికి అప్పులు ఉన్నాయని, అప్పులు ఉన్నంత మాత్రన మనందరం చెడ్డవాళ్లమా అంటూ ప్రశ్నించారు. అప్పులు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదన్నారు. యాదాద్రి ప్రాజెక్టులో కుంభకోణం జరిగిందని అవాస్తవం అన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
**అటవీ శాఖ**
Rc.No.411/R2/2023, **సంక్షిప్త టెండరు ప్రకటన** తేది: .20.2023
అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన 2024కు ఆమోదింపబడిన ప్రధాన విషయం ప్రకారం తెలంగాణ అటవీ శాఖ యొక్క స్టాల్ రూపొందింపచేయడానికి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ ఫారంలో పని యొక్క ధర వివరాలు మరియు నిర్దిష్ట ప్రత్యేకతలు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్, సైఫాబాద్, అరణ్య భవన్, 3వ అంతస్తు కార్యాలయం నుండి టెండర్ నియమ నిబంధనల టెండర్ ఫారం పొందవచ్చును. 1) 21.12.2023 నుండి 27.12.2023 మ.12.00 గం. వరకు టెండర్ షెడ్యూల్స్ విక్రయించబడును. 2) కాంట్రాక్టరుచే టెండర్ షెడ్యూల్స్ 27.12.2023 మ.1.00 గం. వరకు దాఖలు వేయవచ్చును. 3) టెండర్ షెడ్యూల్స్ తెరుచు తేది: 27.12.2023 మ.3.00 గం. వద్ద. దిగువ సంతకందారులు వాటిని ఫైనలైజ్ చేస్తారు.
సం/- చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్/CF, పరిశోధన & అభివృద్ధి సర్కిల్, హైదరాబాద్, మొబైల్ నం: 9440810158, ఇ-మెయిల్ id: fuo.tgsatcell@gmail.com
DIPR.No.2314-DP/CL/Advt/1/2023-24, తేది: 21.12.2023



**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500 038.
**బహిరంగ ప్రకటన**
ప్రణాళికా విభాగం నం. 061165/LT/MED/FLT/U6/HMDA/2023
ఫైల్ నం.018445/MED/LT/U6/HMDA/19122018 ప్రకారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, దుండిగల్ గ్రామం యొక్క సర్వే నం.లు. 831/A, 831/AA, 832/AAలో బహిరంగ ప్లాట్‌లతో ఇంతకు ముందే ఆమోదింపబడిన లే అవుట్ డ్రాఫ్ట్‌కు అదనం/ప్రత్యామ్నాయం నిమిత్తం శ్రీ టి. ప్రకాశ్ రెడ్డి మరియు టి.రేగిణ ఒక దరఖాస్తు ఫైల్ చేసారని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
అందువలన ఫైల్ నం.018445/MED/LT/U6/HMDA/19122018 ప్రకారం 23673.33 చ.మీటర్‌ల విస్తీర్ణం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, దుండిగల్ గ్రామం యొక్క సర్వే నం.లు.831/A, 831/AA, 832/AAలోని బహిరంగ ప్లాట్‌ల ఇంతకు ముందే ఆమోదంపొందిన డ్రాఫ్ట్ లేవుట్‌కు సంబంధించి ప్లాట్‌ల యజమానులు/కొనుగోలుదారులు/అగ్రిమెంట్ హోల్డర్లు వారి అభ్యంతరాలు/సూచనలు రాతపూర్వకంగా ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి 15 రోజులలోపుగా ఈ కార్యాలయానికి దాఖలు చేయవచ్చును. ఎటువంటి అభ్యంతరాలు/సూచనలు నిర్దేశిత కాలంలో అందకపోతే, ఫైల్ నం. 018445/MED/LT/U6/HMDA/19122018 ప్రకారం 23673.33 చ.మీటర్‌ల విస్తీర్ణం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, దుండిగల్ గ్రామం, సర్వే నం.లు 831/A, 831/AA, 832/AAలోని బహిరంగ ప్లాట్‌లతో డ్రాఫ్ట్ లే అవుట్ ఏదైతే ఇంతకుముందే ఆమోదింపబడిందో దానికి అదనం/ప్రత్యామ్నాయ ఆమోదం కోసం పెట్టుకొన్న దరఖాస్తుదారుని అభ్యర్థన ఈ కార్యాలయంలో అందుబాటులో ఉన్న మెటీరియల్ పేపర్స్‌పై ఆధారంగా పరిగణించబడుతుంది.
సం/-. మెట్రోపాలిటన్ కమిషనర్ తరపున.
DIPR No.8870-PP/CL/Advt/1/2023-24 తేది : 21.12.2023

వార్త


మనం యుద్ధ ఫలితాన్ని అడుగుతామే కానీ, యుద్ధ కారణాన్ని అడగం.

-సెనెకా

# రాబడి కోసం భద్రతకు నీళ్లు!


దేశంలో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీ లేని అభద్రతా భావం రోజురోజుకీ పెరిగిపోతున్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలు పోతాయేమోననే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, చట్టాల్లో మార్పులు తీసుకువస్తున్నా ప్రమాదాల సంఖ్య ఏడాదికేడాది పెరిగిపోతున్నాయి. 2021లో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల పన్నెండు వేల రహదారి ప్రమాదాలు చోటు చేసుకోగా లక్షా యాభై మూడు వేల మందిని పొట్టన పెట్టుకున్నాయి. ఇక గత ఏడాది దేశంలో నాలుగు లక్షల అరవై రెండు వేలకు పైగా జరిగిన ప్రమాదాల్లో లక్షా అరవై ఎనిమిది వేల మంది అసువులు బాసారు. ఏడాదికి సగటున లక్షన్నర మందికి పైగా మరణిస్తుండగా మరో నాలుగైదు లక్షల మంది వరకు క్షతగాత్రులవుతు న్నారు. గాయపడిన వారిలో కొందరు శాశ్వతంగా అంగవైకల్యంతో మంచానికే పరిమితమై కుటుంబానికి భారమవు తున్నారు. 2005 నుండి 2012 వరకు దేశ వ్యాప్తంగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మొత్తం ఇరవై నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల మంది మరణించగా మరో ఎనభై ఆరు లక్షల మందికి పైగా క్షతగాత్రుల య్యారు. ఈ ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలోగానీ క్షతగాత్రులవుతున్న వారిలోగానీ అధిక శాతం యుక్త వయస్కులే. అందు లోనూ అత్యధికులు పేద, దిగువ మధ్య తరగతి వర్గాలవారే. అభివృద్ధికి సోపానాలైన రోడ్లే మృత్యు మార్గాలై మానవాళిని కబళిస్తుంటే ఈ ప్రమాదాల ను నివారించలేమా? దీనికి ఎవరు బాధ్యులు? లోపం ఎక్క డుంది? అనే ప్రశ్నలకు జవాబులు అందరికీ తెలిసినా ఆ కోణంలో చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఎవరెలా పోయి నా ఎంత మంది ప్రాణాలు అర్ధాంతరంగా గాలిలో కలిసిపోయినా ఎన్ని లక్షల కుటుంబాలు వీధిన పడినా ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ఎన్ని సార్లు నిబంధనలు ఉల్లంఘించినా ఆ నిబంధనలకు విరుద్ధంగా కాలం చెల్లిన వాహనాలతో కాసులు దండుకుం టున్నా తమకు డబ్బు కడితే చాలన్నట్లు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంటే, మహా అయితే జరిమానా చెల్లిస్తే చాలన్నట్లు పాలకులు వ్యవహరిస్తున్నారు. ప్రమాదాల నివారణకు నిర్దిష్టమైన శాశ్వత చర్యలు చేపట్టని పాలకులు నిబంధనను అతిక్రమించి నిర్లక్ష్యంగా వాహనాలను నడిపే వారి నుండి జరిమానాలు వసూలు చేయాలనే అధికారులకు లక్ష్యం నిర్దేశిస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా చూడటం కంటే నిబంధనలను అతిక్రమించే వారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించడం తద్వారా ప్రభుత్వ ఖజానాకు రాబడి ఇబ్బడి ముబ్బడిగా పెంచడమే ఉద్దేశంగా కన్పిస్తున్నది. నెలనెలా ఎన్ని కేసులు పెట్టాలో, ఎంత వసూలు చేయాలో లక్ష్యాలు నిర్దేశిస్తు న్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సందట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాను నింపుకుంటున్నారు. దీంతో ప్రమాదాల నివారణ అందుకు కారణమయ్యే వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోగా అటువంటి వాహనాలకు పరిమిట్ లు, లైసెన్సు లు ఇష్టానుసారంగా జారీ అవుతున్నాయి. ఇక, ప్రమాదాలకు మద్యం, మాదకద్రవ్యాలు కూడా మరో ముఖ్య కారణంగా చెప్పవచ్చు. దేశంలో నూటికి తొంభై శాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని నిపుణుల అధ్యయనంలో తేలింది. వాటిల్లోకూడా అధిక శాతం ప్రమాదాలు డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడపడం వల్లనే ప్రమాదాలు పెరుగుతున్నాయనే విషయం పాలక పెద్దలతో సహా అందరికీ తెలుసు. రహదారుల సమీపంలో మద్యం షాపులు పెట్టి అమ్మేం దుకు పాలకులే కొన్ని రాష్ట్రాల్లో ప్రోత్సహిస్తు న్నారు. దీనివల్ల ఆదాయం అంచనాకు మించి వస్తుండ వచ్చు. మద్యాదాయమే మహా ప్రసాదంగా భావించే పాలకులు జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం దురదృష్టక రం. ఇంకొక పక్క వాహనాల సంఖ్య రోజురో జుకు పెరిగిపోతున్నది. వేలాది కోట్ల రూపాయలతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో పదిహే నుకు పైగా జాతీయ రహదారులు నాలుగు వేల ఏడు వందల కిలోమీటర్ల పొడవున విస్తరించివున్నాయి. అలాగే ఎనిమిది వేల రెండు వందల కిలో మీటర్ల పరిధిలో ఉన్నాయి. మరో యాభై మూడువేల ఇతర రోడ్లు ఉన్నాయి. వీటిలో తరచూ ప్రమాదాలకు గురయ్యే రహదారులను, ప్రదేశాలను గుర్తించారు. అయితే ఆయా ప్రాంతాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి మాత్రం పట్టించుకోవడం లేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరో ఐదేళ్లలో పెరుగుతున్న వాహనాల సంఖ్య వేగం దృష్ట్యా యేటా పది లక్షల వరకు ప్రమాదాలు జరిగినా ఆశ్చర్య పడాల్సి న పని లేదు. ఇది ఎంతో ఆందోళన కలిగించే అంశం. భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు.. ఇలా ఒక్కరేమిటి దేశంలో లక్షలాది కుటుంబాలు పడిన పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. ఆ అభాగ్యులకు ఏమిచ్చినా ఎంత ఊరట కలిగించినా ఆ లోటు తీర్చలేం పూడ్చలేం. ఇప్పటి కైనా కేంద్ర రాష్ట్ర పాలకులు కళ్లు తెరవాలి. అన్నిటి కంటే ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్సు జారీ విషయంలో కఠిన నిబంధనలు అమలు చేయాలి. ముఖ్యంగా మద్యం సేవిం చో లేక అలక్ష్యంగా వాహనాలు నడిపి ఎంత మందినా చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొ ట్టాలి. కొన్ని విదేశాల్లోలాగా మొదటి తప్పుకు హెచ్చరిక, రెండో తప్పుకు మూడు నెలల లైసెన్సు సస్పెన్షన్, ఆ తరువాత కూడా అలాగే చేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలు అమలు చేయాలి.

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని, శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.



ఎమర్సన్

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనడీ

# ఆహార సంక్షోభాన్ని ఎదుర్కోవడం ఎలా?

**దేశం పేదది కాకపోయినా దేశంలోఇంకా పేదవాళ్లున్నారు. అతి పెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థని చెప్పుకుంటున్న దేశమైనప్పటికీ, దేశంలో ప్రాంతీయ, జెండర్, కులాల అసమానతలున్నాయి. మరోవైపు అవినీతి పెచ్చరిల్లిపోతోంది. అందుకే ఈదేశంలోని వైవిధ్యాలనే కాదు, వైరుధ్యాలనూతరచి చూసుకోవాలి. జనాల మధ్య సాంఘికార్థిక అంతరాలను తగ్గించడం ద్వారానే ఈ దేశాన్ని ఒక్కటిగా చేయగలం అని గుర్తించాలి. దేశంలో ఇటీవలి కాలంలో ఎన్నో సంస్కరణలు, మరెన్నో పథకాలు లెక్కలేనన్ని వస్తూనే ఉన్నాయి. కానీ పేదరికం మాత్రం తరగడమే లేదు. నిరుపేదల ఆకలి కేకలు అసలు తగ్గడమే లేదు.**

మోటె చిరంజీవి

అభివృద్ధి అంటే అద్దంలా మెరిసే రోడ్లు.. ఆకాశాన్నంటే బహుళ అంతస్తుల భవనాలు కాదు. ఆకలి ఎరుగని సమాజం. వస్తులుండని ప్రజలు. కానీ ఈ భూమ్మీద ప్రతీ ఏడుగురిలో ఒకరు నిత్యం ఖాళీ కడుపుతోనే నిద్రపోతుండటం కలవరపెట్టే అంశం. కోవిడ్ మహమ్మారి ఈ పరిస్థితులను మరింత జటిలం చేయగా పేదరికం,ఆకలి విషయాల్లో భారత్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పోషకాహార లోపం.. చిక్కిపోయిన పిల్లలు, ఎదుగుదలలేని పిల్లలు, పిల్లల మరణాలు,వంటి నాలుగు పారమీటర్స్‌ను ఉపయోగించి గ్లోబల్ హాంగర్ ఇండెక్స్ అనే సంస్థ చేపట్టిన సర్వేలో తేలింది. దీని ప్రకారం భారత్‌లో ఎలాంటి పరిస్థితులున్నాయో అర్థం చేసుకోవచ్చు. తీవ్ర పోషకాహార లోపాల్ని ఎదుర్కొంటున్న ఐదేళ్లలోపు పిల్లలసంఖ్యలో మొత్తం 116 దేశాల్లో భారతదేశం టాప్‌ర్యాంక్‌లో ఉంది.వ్యవసాయం రంగంలోవినూత్న పరిశోధనల ఫలితంగా పంటల ఉత్పత్తి పెరుగుతున్నా,నేడు చాలా దేశాల్లో ప్రజలు ఆకలిబాధతో అలమటిస్తున్న దీనదృశ్యాలు కనిపిస్తున్నాయి.ఒకవైపు కరోనా విపత్తు,మరోవైపు పర్యావరణ విధ్వంసం,వీటికి తోడు అనేకదేశాల్లో అంతర్గత యుద్ధాలు వెరసి ఆహార కొరత కోట్లాది మంది జీవితాలను నరకంగా మారుస్తున్నది. ప్రపంచంలో ప్రతితొమ్మిది మందిలో కనీసం ఒకరు తగిన ఆహారానికి నోచుకోవడంలేదని ఐక్యరాజ్యసమితి నివేదికలు నిగ్గుతేల్చాయి. తగిన పోషకాహారం అందక పేదదేశాలతోపాటు అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల్లోనూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. పోషకాహార లోపం మహిళలు, పిల్లల పాలిట ప్రమాదకరంగా మారింది. నానాటికి ప్రపంచ జనాభా పెరుగుతున్నందున ఆహార భద్రత అనేది అత్యంత ప్రాధాన్యత గల సమస్యగా పరిణమించింది మలేరియా,క్షయ, హెచ్ఐవి వ్యాధుల కంటే పోషకాహార లోపంతో నీరసించిమృత్యువు పాలవుతున్న వారిసంఖ్య అధికంగా ఉండడం ఆందోళనకరం. చాలా దేశాల్లో కొనుగోలు శక్తిలేని పేద వర్గాల వారు ఆహార ఉత్పత్తులను అందుకోలేకపోతున్నారు.అలాంటి దుర్భర పరిస్థితుల వల్లనే గత దశాబ్ద కాలంలో ఆకలి సమస్య కారణంగా పేదదేశాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలుపోతూ శరణార్థులుగా మారుతున్నారు. ఈ శరణార్థులు ఆహారానికే కాదు, కనీసం మానవ హక్కులకు కూడా దూరమవుతున్నారు. వీరు ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి న దుస్థితి నెలకొంది. అధిక ధరలకు ఆహార పదార్థాలను కొనలేని ప్రజలు వ్యాధులకు లోనై అస్థిపంజరాలను తలపిస్తున్నారు.ప్రపంచ జనాభాలో 11శాతం మంది పోషకాహార లోపంతో సతమతమవుతుండగా, మరోవైపు 40శాతం మంది మధ్య వయస్కులను అధిక బరువు వేధిస్తుండడం విచిత్రమైన పరిణామం.పేద దేశాల్లో ఆకలి తాండవిస్తుండగా, పెద్దల్లో ఊబకాయం పెరగడం సమాంతర పరిణామం. శరీరం శుష్కించి పోవడం,ఊబకాయం, ఈ రెండూ ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. ఇవాళ ప్రపంచ జనాభాలో 30శాతం మందికి తగినంత ఆహారం దొరకడం లేదు.దీనికి కారణం మంచి పోషకాలున్న ఆహారాన్ని కొనుగోలు చేయడం సామాన్యులకు ఖరీదైన వ్యవహారంగా మారింది. అల్పాదాయ వర్గాలు ప్రజలు నాణ్యత లేని, పోషక విలువలు లేని ఆహారాన్ని కొనక తప్పడం లేదు. సామాన్యులు తక్కువ ధరకు లభించే ఆహారంతోనే సంతృప్తి పడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రజలందరికీ ఆహార భద్రత అన్న నినాదం ఓ ప్రహసనంగా మారింది. అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్ల అది సాకారమయ్యే పరిస్థితి కానరావడం లేదు.అన్ని దేశాల్లోనూ పోషకాహారంపై ప్రజలకు అవగాహనకల్పించాలని, వారిలో కొనుగోలు శక్తి పెంచేలా, నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలకు పిలుపు నిచ్చింది. ప్రపంచ దేశా



లన్నింటిలో ఆహార ఉత్పత్తిలో మన దేశం రెండవ స్థానం ఉండడం ఒకవైపు, మరోవైపు పోషకాహారం లోపంలో అగ్రస్థానంలో ఉంటూనే ఆకలికేకల్లో భారత్ తొలిస్థానంలో నిలువడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. పాలు,పప్పుధాన్యాల ఉత్పత్తిలో ఇండియా ప్రథమ స్థానంలోఉండగా బియ్యం,గోధుమలు,చక్కెర,కూరగాయలు,పండ్లు, చేపల ఉత్పత్తుల్లో ద్వితీయ స్థానంలో ఉన్నది. ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రమేణా పెరిగినా అదే క్రమంలో ఆకలి కూడా పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.2021 అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 10శాతం పోషకాహార లోపంతో,30 శాతం జనాభాకు తగిన ఆహారం దొరక్కపోవడం గమనించారు.కరోనా వైరస్ విజృంభణతో అదనంగా 11.8కోట్ల ప్రజలు ఆకలి కోరలలో చిక్కుకున్నారు. 2021-22లో 816 మిలియన్ టన్నుల రికార్డు స్థాయిలో ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగింది. 2020-21లో 311 మిలియన్ టన్నులు, 2019-20లో 298 మిలియన్ టన్నులు, 2018-19లో 285 మిలియన్ టన్నులు భారతదేశం ఆహారధాన్యాలలో స్వయం సమృద్ధి స్థాయికి చేరినా, పోషకాహార లోపం 2018లో 18.8శాతంఉండగా 2020లో 15.8శాతం వరకు క్రమంగా పెరుగుతూనే ఉన్నది. నిరుద్యోగం, పేదరికంతో కొనుగోలు సామర్థ్యం కొరవడిన కారణంగా పోషకాహారలోపం, ఆకలిచావుల పెరుగుతూనే ఉన్నాయి. ఇండియాలో దాదాపు 14 శాతం (అనగా 190 మిలియన్లు) ప్రజలు పోషకాహార లోపంతో,20శాతం 5ఏళ్లలోపు పిల్లలు తక్కువ బరువుతో, 35శాతం పిల్లలు స్టూండెంట్ గ్రోత్ 52శాతం 15-40 ఏళ్లలోపు మహిళలు రక్తహీనతతో సతమతం అవుతున్నారు.ప్రపంచ దేశాల సగటు కంటే భారత్‌లో ఆకలి చావులు ఎక్కువ ఉందని పలునివేదికలు తెలిపాయి. దేశంలో ప్రతి రోజూ దాదాపు 19కోట్ల మంది ఆకలి కడుపులతో నిద్రపోతున్నారని, ప్రతి దినం 1500 మంది ఐదేళ్లలోపు బాలలు పోషకాహార లోపం వల్ల చనిపోతున్నారని, ఆ విధంగా ఏటా 3 లక్షల మంది బాలలు ప్రాణాలు కోల్పోతున్నారని 2020 జాతీయ ఆరోగ్య నివేదిక నిగ్గుతేల్చింది. పోషకాహార లేమి ఉన్నమాటల నిజమేనని అంగీకరించిన మోడీ ప్రభుత్వం ఆకలిచావుల సమాచారం తమ వద్దలేదంటున్నాది. పేదల కోసం ఇప్పటికే చాలా చేశామంటున్నది.ఇక ఎంతమాత్రం భారం మోయలేనంటోంది.ఏ చావుమీద ఆకలి చావు అని రాసి ఉండదు. పేదరికం, పోషకాహార లేమి,సరైన విద్య, చికిత్స చేయించుకోలేని స్థితి అలాగే సామాజిక న్యూనతను అనుభవించే నేపథ్యం తప్పనిసరిగా అకాలఆకలి చావులకు దారితీస్తాయి. 2022 ప్రపంచ ఆకలి సూచీ ప్రకారం116 దేశాల్లో భారత్ 107వ స్థానంలో,2021లో 101వ స్థానంలో, అంతకు ముందు ఏడాది 94వస్థానంలో ఉన్నది. ఎత్తుకు తగిన బరువుకన్నా చాలా తక్కువ గలపిల్లలున్న దేశాల్లో భారత్ ఒకటయింది.మన దేశ బాలబాలికల్లో పౌష్టికాహారం లోపం, శిశుమరణాల రేటు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నదని జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే-5తేల్చింది. ఇలా ఏ జాతీయ, అంతర్జాతీయ సర్వే లేదా అధ్యయన నివేదికలన్నీ మన దేశ పరిస్థితి అంతకంతకూ కుంగిపోతున్నదని స్పష్టం చేస్తున్నాయి.నరేంద్ర మోడీ చెప్పిన అచ్చేదిన్, సబ్ కా వికాస్ వంటి మాటలు నీటి మూటలై ఆకలి భారతం అయిపోయింది. రేషన్ కార్డులున్నవారిలో 90శాతం మంది ఆహారధాన్యాలను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పొందగలిగామని సర్వేలో చెప్పారు. కనుక ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తృతం చేయడానికి సర్కారు కృషి చేయాలి. కాని,రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన రేషన్ కార్డులన్నింటికీ సబ్సిడీపై ఆహార ధాన్యాలను కేంద్రం సమకూర్చడం లేదు. జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఎ) కార్డులకు మాత్రమే ఇస్తామంటోంది. మిగతా కార్డులన్నింటి సబ్సిడీ మొత్తాన్ని ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలే భరించాల్సి వస్తోంది. మొత్తంగా చూస్తే సుమారు 40 కోట్ల మంది ప్రజలు ప్రజా పంపిణీ వ్యవస్థకు వెలుపలనే ఉన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక ప్రజా పంపిణీ వ్యవస్థను అమలు చేయడం మానేసి ఒక రేషన్ కార్డువంటి మాటల మాటున ఉన్నదానికి మరిన్ని చిల్లులు పెట్టడం అమానుషం. దీనికి కారణం మూడున్నర దశాబ్దాలుగా అమలుచేస్తున్న ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు ఆర్థిక అసమానతలను నిరుద్యోగాన్ని పెంచాయి.ప్రజలు తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ ప్రపంచ దేశాలు సైనికవ్యయానికి 5100కోట్ల (రూ.3,82,500 కోట్లు) డాలర్లు యేటా ఖర్చుచేస్తున్నాయి.దేశం పేదది కాకపోయినా దేశంలోఇంకా పేదవాళ్లున్నారు. అతి పెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థని చెప్పుకుంటున్న దేశమైనప్పటికీ, దేశంలో ప్రాంతీయ, జెండర్, కులాల అసమానతలున్నాయి.మరోవైపు అవినీతి పెచ్చరిల్లిపోతోంది. అందుకే ఈదేశంలోని వైవిధ్యాలనే కాదు, వైరుధ్యాలనూతరచి చూసుకోవాలి. జనాల మధ్య సాంఘికార్థిక అంతరాలను తగ్గించడం ద్వారానే ఈ దేశాన్ని ఒక్కటిగా చేయగలం అని గుర్తించాలి. దేశంలో ఇటీవలికాలంలో ఎన్నో సంస్కరణలు, మరెన్నో పథకాలు లెక్కలేనన్ని వస్తూనే ఉన్నాయి. కానీ పేదరికం మాత్రం తరగడమే లేదు.నిరుపేదల ఆకలి కేకలు అసలు తగ్గడమే లేదు. ●

# 'భూమాత' కోసం ఎదురు చూపులు?

చిలగాని జనార్దన్

ధరణి పోర్టల్ రద్దు చేసి దాని స్థానంలో భూమాతను తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రకటించినట్లుగానే ఆ దిశగా సమీక్షలు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది.సంవత్సరాలుగా పేరుకుపోయిన ఫైళ్ల పరిష్కారం అంత తేలిక కాదనేది తెలిసిందే. దీనిపై రేవంత్ సర్కార్ తీసుకునే నిర్ణయాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ధరణిలో భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోక రైతు ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. లక్షలాది మంది రైతులు రెవెన్యూ, కలెక్టర్ ఆఫీసులచుట్టూ తిరిగివేసారిపోయారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై అనేక ఆశలు పెట్టుకున్నారు భూ బాధిత రైతులు. ధరణి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వ దారులు వెతుకుతున్నట్లు ప్రస్తుత పరిస్థితులు చూస్తే అర్థమవుతుంది. అయితే అవి ఎంత మేరకు ఫలిస్తాయనేది రానున్న కాలంలో తేలనుంది.ధరణిలో భూ సమస్యల పరిష్కారానికి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, నిర్లక్ష్యంపై సిఎం అధికారుల నుండి ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది.ఇందులో భాగంగా ఉన్నతస్థాయి సమావేశంలో పలు అంశాలు ప్రస్తావించినట్లుగా తెలుస్తుంది. సిసిఎల్‌లో 2.31లక్షల ఫిర్యాదులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు సంబంధిత అధికారి నవీన్ మిట్టల్ ప్రకటించారు. లక్షలాది మంది బాధితులు ఆన్‌లైన్‌లో పలుమార్లు దరఖాస్తు చేసుకుని ఫీజు చెల్లించారు.వాటిని పరిష్కరించకపోగా రిజెక్టు చేసిన సందర్భాలు కోకొల్లలు. రైతుల నుండి ఫీజుల రూపంలో వసూలు చేసిన ఆదాయం ఎక్కడికి వెళ్లిందనేది తెలియాల్సి ఉంది. దీంతోపాటు భూ భారతి కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.83 కోట్లు దేనికి ఖర్చు చేశారనేదానిపై సమాధానం రావాల్సి ఉంది. సిఎం రేవంత్ రెడ్డి ప్రగతి భవన్‌లో నిర్వహించిన ప్రజావాణికి భూ సమస్యలే ఎక్కువగా వచ్చాయి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎదురు చూస్తున్నారు రైతులు.ఆ దిశగా ప్రభుత్వ చర్యలపై సర్వత్రా చర్చ జరుగుతోంది. గ్రామ, మండల స్థాయిలో తహసీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరిగే వేలాది మంది రైతులు ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. ఒకరి భూమి మరొకరికి, తప్పుగా సర్వేనెంబర్ల ముద్రన, పట్టా భూమి ప్రభుత్వభూమిగా, ఆసైన్డ్, భూదాన్, ఎండోమెంట్,వక్ఫ్ భూములు,ఇలా ధరణితో వందలాది రకాలుగా తప్పులు నమోదయ్యాయి. ఆ సమస్యలు గత ప్రభుత్వంలో పరిష్కారానికి నోచుకోలేదు. ధరణి పోర్టల్‌కు ముందు, ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూముల రిజిస్ట్రేషన్ జరిగినా, వాటి మ్యుటేషన్‌ను అడ్డుకునే అధికారం తహసీల్దార్‌కు ఉండేది.కానీ ధరణి వచ్చాక రికార్డులు సరిగ్గా ఉంటే తిరస్కరించడానికి వీల్లేదన్న నిబంధనతో ప్రభుత్వ భూముల మ్యుటేషన్ జరగకుండా అడ్డుకునే అవకాశం పోయింది. జారీ చేసిన పాస్‌పుస్తకం రద్దు చేయాలని ఎవరైనా ఆర్డీవోను, జాయింట్ కలెక్టర్‌కు గతంలో నివేదించే అవకాశం ఉండగా, ధరణిలో ఆ అవకాశమే లేదు. ధరణి పోర్టల్‌లో కాస్తు కాలంతోపాటు పలుఅంశాలు లేకుండాపోయాయి. వీటిని పరిగణనలోకి తీసుకుని రైతులకు మేలు చేస్తామని ప్రస్తుత ప్రభుత్వం చెబుతున్నా కార్యాచరణలో సాధ్యాసాధ్యాలపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. భూ సమగ్రసర్వే చేపట్టి కొత్తగా ఆన్‌లైన్‌లో రికార్డునమోదు అందచేసి రైతులకు పాసు పుస్తకాలు అందచేయాలనే డిమాండ్ ఉంది. సర్వే నెంబర్ గ్రామం యూనిట్‌గా ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాలనే సూచనలు చేస్తున్నారు. అయితే ఈ ప్రక్రియ పూర్తిగా కనీసం సంవత్సరకాలం పట్టే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఇప్పటివరకు ధరణి పోర్టల్ లోనే సమస్యలు పరిష్కరిస్తారా లేక భూమాత పోర్టల్ వచ్చాకే పరిష్కారం అవుతాయానేది ప్రభుత్వంస్పష్టం చేయాల్సి ఉంది. ●

# ప్రజావాక్కు

## నోటిఫికేషన్లు జారీ చేయాలి

దేశంలో మహిళలపై జరుగుతున్న నేరాలను పూర్తిగా నిర్మూలించడానికి ఎన్నిచట్టాలు తీసుకొచ్చినా నేరాల సంఖ్య పెరుగుతుందే కానీ తగ్గడం లేదు. అలాగే వీటిని ఎదుర్కోవడానికి కీలకమైన మహిళా పోలీసుఅధికారుల కొరత ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా ఉందని ఇటీవలే కేంద్రం తమ నివేదికలో వెల్లడించింది. పోలీసు శాఖలో కనీసం 33 శాతం మంది మహిళలు ఉండాలని 2013 నుంచి ఐదుసార్లు అడ్వైజరీలు కేంద్రప్రభుత్వం జారీచేసిన అధికారులెవ్వరూ పట్టించుకోవడం లేదు. కావునా స్త్రీల రక్షణ కోసం ప్రవేశపెట్టిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. అలాగే పోలీసు సిబ్బంది నియామకాల్లో మహిళల సంఖ్య పెరిగేలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్లు జారీ చేయాలి. అప్పుడే వారికోసం తీసుకొచ్చిన చట్టాలకు సార్థకత ఏర్పడుతుంది.

-జక్కుల నేహా, ముప్కాల్, నిజామాబాద్

## వీరిని ఆదర్శంగా తీసుకోండి

గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నుంచి ప్రతిపక్ష నాయకులుగా ఉన్నవారు చట్టసభ లోపలవెలుపల కూడా హుందుగా ప్రవర్తించేవారు. ప్రభుత్వం ఏర్పడిన చాలా రోజుల పాటు వేచి చూసేవారు ఆ తరువాతే విమర్శలు చేసేవారు. అది కూడా నిర్మాణాత్మకంగాను సహేతుకంగాను ఉండేవి. అయితే తెలంగాణ ఎన్నికలలో ఓటమి పాలైన బిఆర్ఎస్ పార్టీవారు మాత్రం అధికారం పోయిందన్నబాధతో విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే విమర్శలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యవాదులెవరూ వీరి చర్యలను సమర్థించరు.

-మిథునం, హైదరాబాద్

## వాగ్దానాల అమలుపై ఆసక్తి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం కొలువుతీరింది. ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్‌ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాల అమలుపై ఇప్పుడు ఆసక్తిమొదలైంది.మహిళలు, రైతులు,యువత, ఆరుగ్యారంటీ పథకాలను పూర్తిగానమ్మి కాంగ్రెస్ వెంట నిలిచారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రేవంత్‌రెడ్డి కూడా ఆరు గ్యారంటీ పథకాల అమలు దస్త్రంపై తొలి సంతకం చేశారు విద్యకు భరోసా కల్పించే యువ వికాసం పథకంఅమలు కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారు.విద్యార్థులను నిరాశపరచకుండా నోటిఫికేషన్లనుజారీచేయాలి. పరీక్షలు నిర్వహించేటప్పుడు అన్నిజాగ్రత్తలు తీసుకోవాలి.

-సి.చంద్రశేఖరరావు, నెల్లూరుజిల్లా

## అప్రమత్తంగా ఉండాలి

మానవ మనుగడకు ముప్పుగా మారిన అంటువ్యాధి కరోనా మళ్లీ పంజా విసురుతోంది. దాంతో వివిధ రాష్ట్రాలలో కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. ప్రజల ముందు జాగ్రత్తగా ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా విధిగా కొవిడ్ నిబంధనలను పాటించాలి. ఇలా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకుంటనే కరోనా నుండి పూర్తిరక్షణ పొందవచ్చు. ఈ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ,దాన్ని నివారించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు తీసుకుంటున్న చర్యలకు తోడుగా ప్రజల సహకారం ఉంటే ఈ మహమ్మారిని ధైర్యంగా ఎదుర్కోవచ్చు. కరోనాపట్ల ప్రజలకు వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి. కరోనా నివారణను, ప్రభుత్వ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగాపాటిస్తూ వ్యాధి నివారణలో భాగస్వాములు కావాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## రైళ్లల్లో సౌకర్యాలు కల్పించాలి

రైళ్లు భారతీయ ఆర్థికవ్యవస్థకు జీవనాడి లాంటిది.ప్రతి సంవత్సరం ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నా అదే సంఖ్యలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు పెరగడం లేదు. ప్రతిరోజూ లక్షలాదిప్రయాణికులు తమ ప్రాణాలుచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. రద్దీ సమయాలలో లిఫ్ట్, ఎక్స్‌లేటర్లు పనిచేయక పోవడం నిత్యకృత్యం. సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయడం ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వుడ్ బోగీలసంఖ్య తక్కువగా ఉండటంవలన స్లీపర్‌కోచ్‌లలో సామాన్య ప్రయాణికులు ఎక్కడంతో ఎక్కువ ధరచెల్లించి రిజర్వు టికెట్ తీసుకున్నవారు అసౌకర్యం గా ప్రయాణం చేస్తున్నారు. బోగీలలో కెపాసిటీకిమించిన ప్రయాణికులుఉండటం మూలాన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ. నీటి కొరత కారణంగా వాటిని ఉపయోగించుకోలేకపోతున్నారు. రైల్వేలు ప్రజల సొమ్ముతో నిర్మించబడ్డవి. అందుబాటు ధరల్లో సౌకర్యాలు కల్పించాలి.

-కె.రామారావు, జనగామ

## ప్రజాతీర్పుని గౌరవించండి

బిఆర్ఎస్, బిజెపిలు నచ్చక ప్రజలు కాంగ్రెస్‌ను గట్టెక్కించారు. వీరు నచ్చకపోతే తరువాత ఎన్నికల్లో వీరిని దింపేస్తారు. ఎవరినైనా గద్దెదింపే వారు ప్రజలు. ఆ పనిని ఎన్నికలలో ఓడిపోయిన పార్టీలు చేస్తే అది అప్రజాస్వామిక చర్య అవుతుంది. పాలకులు ప్రజలను మెప్పించే పాలన చేయాలి. అసెంబ్లీ సమావేశాల్లో కేవలం ప్రజాసమస్యలపై చర్చలు జరగాలి. ఒకొరికొకరు విమర్శించుకొని కాలం వృధా చేయరాదు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

# మహిళలపై దాడులను ఆపలేమా?

డి.జె.మోహనరావు

డిసెంబర్ 11వ తేదీన కర్ణాటక రాష్ట్రం బెలగావి జిల్లాలో వంతమూరి గ్రామానికి చెందిన ఒక మహిళపై కొంతమంది దాడిచేసి నగ్నంగా ఊరేగించిన ఎలక్ట్రిక్ స్తంభానికి కట్టివేసిన సంఘటనను గౌరవ కర్ణాటక హైకోర్ట్ తీవ్రంగా తప్పు పడుతూ సుమోటాగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. మహిళ మాన రక్షణకు చుట్టూ ఉన్న వారెవరూ మానవత్వంతో స్పందించకుండా ఎవరూ ముందుకు రాని పరిస్థితి దయనీయం. చట్టం పట్ల నిందిలకు భయం లేదని ఈ సంఘటన బట్టి తెలుస్తుంది. 'ఇలాంటి సమాజంలో బతకడం కంటే చావడం మేలు అనే స్థితి రాకుండా చూసుకోవాలి' అని ధర్మాసనం అభిప్రాయపడింది. మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్ చేపట్టిన దర్యాప్తు వివరాలతో నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఇటువంటి సంఘటన వింటే మనం ఆధునిక సమాజంలో జీవిస్తున్నామా? ఇంకా ఆటవిక సమాజంలో ఉన్నామా? అనే సందేహం కలుగక మానదు.వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, అంతరిక్షం,సాంకేతికలో అగ్రగామిగా ఉన్న పరిస్థితులలో మహిళలపై హింసకు పాల్పడటం మానవ జాతికే కళంకం. మహిళల హక్కులను దెబ్బతీసే ఇటువంటి ఘటనలు సమాజానికి హానికరం. భారత రాజ్యాంగం అధికరణం 14ప్రకారం చట్టం ముందు అందరూ సమానమని ఆర్టికల్ 15 ప్రకారం కుల, మత, లింగ వివక్షతకు తావులేదని,అలాగే ఆర్టికల్ 21 ప్రతీ ఒక్కరికీ జీవించే హక్కు కలిగిఉంటారని చెబుతుంది. కన్నార్పకుండా చూడడం, సైగలు చేయడం, తాకడం లేదా అసభ్యకరమైన వ్యాఖ్యానాలు చేయడం వంటి 'సెక్స్' పరమైన అనుచిత ప్రవర్తనను లైంగిక వేధింపులు అని వ్యవహరించవచ్చు. ఎవరైనా స్త్రీపై దాడి చేసినా లేదా నేరపూరిత బలాన్ని ప్రయోగించినా లేదా ఆమెను నగ్నంగా ఉండేలా బలవంతం చేయాలనే ఉద్దేశ్యంతో లేదా అటువంటి చర్యలకు సహకరించే వ్యక్తులు శిక్షార్హులు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 354 అనేది మహిళల గౌరవం, నిరాడంబరతను కాపాడేందుకు ఉద్దేశించిన కీలకమైన చట్టపరమైన నిబంధన. ఒక మహిళ నమ్రతను ఆగ్రహానికి గురిచేసే ఉద్దేశ్యంతో ఆమెపై దాడి లేదా నేరపూరిత బలాన్ని ఉపయోగించడంపై ఇది జరిమానా విధిస్తుంది. లింగ-ఆధారిత నేరాల నుండి మహిళలను రక్షించడానికి,సమాజంలో వారి హక్కులు, గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయవ్యవస్థ యొక్క నిబద్ధతను ఈ విభాగం ప్రతిబింబిస్తుంది.ఎవరైనా స్త్రీపై దాడి చేసినా లేదా నేరపూరిత బలాన్ని ప్రయోగించినా లేదా ఆమెను నగ్నంగా ఉండేలా బలవంతం చేయాలనే ఉద్దేశ్యంతో లేదా అటువంటి చర్యకు సహకరించే వ్యక్తికి మూడు సంవత్సరాల కంటే తక్కువ కాకుండా పొడిగించబడే కాలానికి వివరణతో కూడిన జైలు శిక్ష విధించబడుతుంది.ఏడు సంవత్సరాల వరకు, జరిమానా కూడా విధించబడుతుంది. ఇది నాన్ బెయిలబుల్, గుర్తించదగిన నేరం.



నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదిక 2022లో ఒక బాధాకరమైన విషయాన్ని వెల్లడించింది. 2022సం.లో భారతదేశంలో మహిళలపై నేరాలు 4 శాతం పెరిగాయని తెలిపింది. ఇందులో భర్తలు, బంధువుల క్రూరత్వం, అపహరణలు, దాడులు, అత్యాచారాలు ఉన్నాయి.ఈ నివేదిక మహిళలపై నమోదైన నేరాలలో గణనీయమైన పెరుగుదలను వివరించింది. 2020లో 3,71,503 కేసుల నుండి 2022లో 4,45,256 కేసులు పెరిగాయి. 2021 నాటి 4,28,278 కేసులతో పోలిస్తే, 2022 గణాంకాలు భారతీయ శిక్షాస్మృతి ప్రకారం మహిళలపై నేరాలలో గణనీయమైన నిష్పత్తిలో 'భర్త లేదా అతని బంధువుల ద్వారా క్రూరత్వం 31.4శాతం, మహిళల కిడ్నాప్,అపహరణ 19.2 శాతం ఆమె నిరాడంబరతకు ఆగ్రహాన్ని కలిగించే ఉద్దేశ్యంతో మహిళలపై దాడి 18.7 శాతం,అత్యాచారాలు 7.1 శాతం నమోదయ్యాయి. ఢిల్లీలో మహిళపై 14,158 నేరాలు నమోదయ్యాయి. ముంబైలో అత్యధికంగా 80.6శాతం చార్జిషీట్ రేటుతో 6,176 కేసులు నమోదయ్యాయి, బెంగుళూరులో 74.2శాతం ఛార్జిషీట్ రేటుతో 3,924 కేసులు నమోదయ్యాయి. ఐపిసి, ప్రత్యేక స్థానిక చట్టాల కింద మహిళలపై నేరాలకు సంబంధించి ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 65,743 కేసులు నమోదయ్యాయి, మహారాష్ట్రలో 45,331 కేసులు నమోదయ్యాయి, రాజస్థాన్‌లో 45,058 కేసులు నమోదయ్యాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే(యన్ ఎఫ్‌హెచ్‌యస్) యొక్క ఐదవ రౌండ్ ప్రకారం, భారత ప్రజానీకంలో ప్రముఖ భాగం భర్తను సమర్థిస్తుంది. సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లడం, అత్తమామలను అగౌరవపరచడం, భర్త విధేయతను అనుమానించడం వంటి కారణాలతో భార్యను కొడుతున్నారు. ఇవి చట్టరీత్యా నేరం.యు.యన్ ఉమెన్ నివేదిక ప్రకారం 2022లో, ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 48,800 మంది మహిళలు, బాలికలు వారి సన్నిహిత భాగస్వాములు లేదా ఇతర కుటుంబ సభ్యులచే చంపబడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా,6 శాతం మంది మహిళలు తమ భర్త లేదా భాగస్వామి కాకుండా వేరొకరి నుండి లైంగిక హింసకు గురయ్యా రని నివేదించారు.ప్రపంచ వ్యాప్తంగా 15-19 సంవత్సరాల వయస్సుగల పదిహేను మిలియన్ల కౌమార బాలికలు బలవంతపు సెక్స్‌ను భరించారు. బయటకు చెబితే లేనిపోని ఇబ్బందులు ఎదురవుతాయేమో అని భయపడుతున్నారు. మహిళలు భయం వదిలి ఫిర్యాదు చేసే స్థాయికి రావాలి. మహిళల పట్ల గౌరవం కలిగి ఉండాలని తెలుసుకోవాలి. అశ్లీల చలనచిత్రాలు, ఇంటర్నెట్ సైట్‌లను నిషేధించాలి. చట్టపరమైన శిక్షలు గురించి అవగాహన కలిగించాలి. అత్యాచారాలు చేసినవారికి వేగంగా శిక్షపడాలి.సామాజిక మార్పు రానంత వరకు ఇటువంటివి జరుగుతూనే ఉంటాయి. అందరం మంచి సమాజం నిర్మించడంలో భాగస్వాములం కావాలి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సిఐఎస్ఎఫ్‌కు పార్లమెంటు భద్రత బాధ్యత

## కేంద్రం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ఇటీవల లోక్‌సభలోకి దుండగులు ప్రవేశించి రంగుల పొగతో సృష్టించిన అలజడితో యావత్ దేశం ఉలిక్కిపడింది. ఈ ఘటనతో పార్లమెంట్ భద్రతపై అనేక సందేహాలు తలెత్తాయి. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై పార్లమెంట్ భవన సముదాయంలో సమగ్ర భద్రత బాధ్యతలను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)కు అప్పగించాలని కేంద్రం నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలు గురువారం వెల్లడించాయి. పార్లమెంట్ భవన సముదాయంలో సర్వే చేపట్టాలని కేంద్ర హోంశాఖ బుధవారం ఆదేశించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ సర్వే అనంతరం పార్లమెంట్ ప్రాంగణంలో సిఐఎస్ఎఫ్ సిబ్బందిని మొహరించనున్నట్లు తెలుస్తోంది. సిఐఎస్ఎఫ్‌కు చెందిన గవర్నమెంట్ బిల్డింగ్ సెక్యూరిటీ (జిబిఎస్) యూనిట్ నిపుణులు, ఫైర్ యూనిట్ సభ్యులు ప్రస్తుత పార్లమెంట్ భద్రతా బృందాలతో కలిసి ఈ వారాంతంలో సర్వే చేపట్టనున్నారు.

ఈ ప్రక్రియ అనంతరం పాత, కొత్త పార్లమెంట్ కాంప్లెక్స్‌లు, వాటి అనుబంధ భవనాలు అన్నింటికీ సిఐఎస్ఎఫ్ భద్రత కిందకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. దీని కిందే ప్రస్తుతం పార్లమెంట్ వద్ద భద్రతను పర్యవేక్షిస్తున్న పార్లమెంట్ సెక్యూరిటీ సర్వీస్, ఢిల్లీ పోలీసు, సిఆర్పీఎఫ్‌కు చెందిన పార్లమెంట్ డ్యూటీ గ్రూప్ బృందాలు కూడా పని చేయనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. సిఐఎస్ఎఫ్ అనేది కేంద్ర సాయుధ పోలీసు దళం. ప్రస్తుతం ఈ దళం ఢిల్లీలోని పలు కేంద్ర మంత్రిత్వ శాఖల భవనాలతో పాటు అణు, ఏరోస్పేస్ డొమైన్, సివిల్ ఎయిర్‌పోర్టులు, ఢిల్లీ మెట్రో వద్ద భద్రత కల్పిస్తోంది. డిసెంబరు 13న పార్లమెంట్‌లో చోటు చేసుకున్న భద్రతా వైఫల్యం ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం విదితమే. లోక్‌సభలో జీరో అవర్ జరుగుతుండగా, ఇద్దరుదుండగులు విజిటర్స్ గ్యాలరీలోనుంచి సభలోకిదూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వెదజల్లారు. అదే సమయంలో పార్లమెంట్ భవనం వెలుపల ఇద్దరు వ్యక్తులు స్మోక్ క్యానిస్టర్లతో ఆందోళన చేశారు. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు వారందరినీ అదుపులోకి తీసుకున్నాయి.




# ఆగని విపక్ష ఎంపీల ఆందోళన

## మూకుమ్మడి సస్పెన్షన్లపై తీవ్ర నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ప్రస్తుతం జరుగుతోన్న పార్లమెంట్ సెషన్‌లో 143 మంది విపక్ష ఎంపీలపై వేటుపడిన విషయం విదితమే. ఈ మూకుమ్మడి సస్పెన్షన్లపై గురువారం ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు నిరసన ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ భవనం నుంచి సెంట్రల్ ఢిల్లీలోని విజయ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాసిన బ్యానర్, ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ ర్యాలీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముందుండి నడిపించారు. అధికార బిజెపికి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని ఆయన విమర్శించారు. భద్రతా వైఫల్యంపై చర్చించడానికి అనుమతి ఇవ్వాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్‌ను కోరుతున్నాం. ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా దీనిపై పార్లమెంట్‌లో ప్రకటన చేయాలి. ప్రధాని లోక్‌సభ మినహా బయట మీడియాతో, సభల్లో దీని గురించి మాట్లాడారు. భద్రతా వైఫల్యం ఘటన ఎందుకు జరిగింది? ఎవరు బాధ్యులు?'అనిఖర్గే ప్రశ్నించారు. ఇండియా కూటమికి చెందిన సభ్యులు శుక్రవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టనున్నారని ఆయన చెప్పారు. డిసెంబర్ 13న పార్లమెంట్‌లో చోటు చేసుకున్న భద్రతా వైఫల్యం ఘటనపై కేంద్ర హోంమంత్రి ప్రకటన చేయాలని గత వారం నుంచి విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. దాంతో నాటి నుంచి వరుసగా ఉభయసభల ఎంపీలపై సస్పెన్షన్ల వేటు పడుతోంది. ఇప్పటి వరకు ఆ సంఖ్య 143కు చేరింది. మరోవైపు బుధవారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య (బిఎస్) బిల్లులకు ఆమోదం లభించింది.



# వందేభారత్ థీమ్డ్ రెస్టారెంట్

### భిన్న రుచులు, అపరిమిత ఆహారం

**అహ్మదాబాద్, డిసెంబరు 21:** గుజరాత్‌లోని సూరత్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ థీమ్‌తో ఏర్పాటు చేసిన రెస్టారెంట్ వినియోగదారులను అమితంగా ఆకట్టుకుంటోంది. మంచి యాంబియెన్స్‌తో నోరూరించే ఆహారం అందించే రెస్టారెంట్లకు ఆదరణ ఉంటూనే ఉంటుందని ఈ రెస్టారెంట్ మరోసారి చాటిచెప్పింది. వేగానికి, ఆధునిక సౌకర్యాలకు పేరొందిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు తగ్గట్టుగానే సూరత్‌లో ఏర్పాటైన ఈ వందేభారత్ థీమ్డ్ రెస్టారెంట్‌లో ఎన్నో వంటకాలను వేగంగా సర్వ్ చేస్తూ ఆకట్టుకుంటున్నారు. చటోరా అంకిత్ నే యూజర్ ఇన్‌స్టాగ్రామంలో ఈ రెస్టారెంట్ విశేషాలను పంచుకున్నారు. ఈ రెస్టారెంట్‌లో రెండు రకాల సూప్స్, ఏడురకాల చాట్స్, పదిరకాల కోల్డ్ సలాడ్, రెండు రకాల గార్లిక్ బ్రెడ్, మూడు రకాల పిజాతోపాటు సౌతిండియన్, పంజాబీ ఆహారం, అపరిమిత కూల్‌డ్రింక్స్, ఎంచుకున్న ఓ డెజర్ట్‌ను భోజనప్రియులకు ఇస్తున్నారు. లంచ్ మెనూ సగటు ధర రూ. 268 కాగా, డిన్నర్ సగటు ధర రూ. 289గా నిర్ణయించారు. అందుబాటు ధరలను ఆఫర్ చేస్తున్న ఈ రెస్టారెంట్ భోజనప్రియులను ఆకట్టుకుంటోంది.


# బయటపడ్డ హామాస్ అతిపెద్ద కమాండ్ సెంటర్!



**జెరూసలెం, డిసెంబరు 21:** హమాస్‌ను సమూలంగా నాశనంచేయడమే లక్ష్యంగా గాజాలో భీకర భూతల దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ దళాలు, ఆ ముఠా నెట్‌వర్క్‌ను ఛేదిస్తున్నాయి. తాజాగా గాజా సిటీలో హమాస్ అతిపెద్ద కమాండ్ సెంటర్ బయటపడింది. దీని నుంచే హమాస్ తమ భూగర్భ సొరంగ నెట్‌వర్క్ మొత్తాన్ని నిర్వహిస్తున్నట్లు ఐడిఎఫ్ తెలిపింది. అయితే ఈ కమాండ్ సెంటర్ ఎక్కడ గుర్తించిందో మాత్రం ఇజ్రాయెల్ వెల్లడించలేదు. ఇదిలా ఉండగా, బందీల విడుదల కోసం మరో ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ప్రతిపాదించగా, హమాస్ దాన్ని తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఒక కథనం వెల్లడించింది. హమాస్ చెరలో ఉన్న మరో 40 మంది విడుదల కోసం 7 రోజుల ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ప్రతిపాదించినట్లు తెలిసింది. అయితే గాజా పట్టీలో ఇజ్రాయెల్ తమ దాడులను పూర్తిగా నిలిపివేస్తేనే సంధిపై తాము చర్చిస్తామని మధ్యవర్తిగా ఉన్న ఈజిప్టు ప్రతినిధులకు హమాస్ చెప్పినట్లు సదరు కథనం పేర్కొంది. అంతేకాకుండా ఇజ్రాయెల్ జైళ్లలోని పాలస్తీనా ఖైదీలందరినీ అప్పగిస్తే, బందీలను విడిచిపెడతామని హమాస్ షరతు పెట్టినట్లు తెలుస్తోంది. అటు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా దీనిపై స్పందించారు. సమీప భవిష్యత్తులో ఇజ్రాయెల్-హమాస్ మధ్య డీల్ జరిగే అవకాశాలు కనిపించట్లేదని అన్నారు. అయితే ఒప్పందం కోసం తాము ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే యుఎస్ సిఐఎ, ఇజ్రయల్, మొస్సాద్, ఖతార్ ప్రధాని సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులపై అంతర్జాతీయంగా కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దాడుల్లో సామాననయ పౌరుల మరణాలపై పలు దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ఇజ్రాయెల్ వెనక్కి తగ్గాలని సూచిస్తున్నాయి.

తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్ దీనిపై స్పందిస్తూ ఇజ్రాయెల్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం అంటే, గాజాను పూర్తిగా నేలమట్టం చేయడమో లేదా సామాన్యులపై విచక్షణా రహితంగా దాడులు చేయడమో కాదు. తమ దేశాన్ని రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది. కానీ సామాన్యుల ప్రాణాలు కూడా ముఖ్యమే. గాజాలో దాడులను వెంటనేఆపాలని మేంకోరుకుంటున్నాం. కాల్పుల విరమణ, మానవతా సాయం కోసం ఒప్పందం జరగాలి' అని మేక్రాన్ అన్నారు. అక్టోబర్ 7 నాటి హమాస్ దాడికి ప్రతీకారంగాగాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో గాజా వైపు ప్రాణనష్టం భారీగా ఉంది. ఇప్పటి వరకు 20వేల మంది గాజావాసులు మరణించినట్లు అక్కడి ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మృతుల్లో దాదాపు 8వేల మంది చిన్నారులే. ఇక గాజాలో భూతల దాడులు ప్రారంభించినప్పటి నుంచి ఇజ్రాయెల్ వైపు 130 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది.

# తాజ్ మహల్ కంటే అందంగా అయోధ్య మసీదు నిర్మాణం!



**న్యూఢిల్లీ. డిసెంబరు 21:** హిందువుల ఆరాధ్యదైవం రాముడి జన్మస్థలమైన ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యనగరం మరో మతపరమైన ప్రార్థనా మందిరానికి నిలయంగా మారబోతోంది. ఇప్పటికే అక్కడ రామమందిరాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద మసీదును అయోధ్య సమీపంలో నిర్మించబోతున్నారు. ఈ మసీదు ఆగ్రాలోని పాలరాతి కట్టడం తాజ్‌మహల్ కంటే అందంగా ఉంటుందని మసీదు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తెలిపారు. అయోధ్య నగరానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న దన్నీపూర్ గ్రామంలో దేశంలోనే అతిపెద్ద మసీదును నిర్మిస్తున్నట్లు మసీదు అభివృద్ధి కమిటీ ఛైర్మన్, బీజేపీ నేత హాజీ ఆరాఫత్ షేక్ తెలిపారు. రామమందిరానికి 25 కిలోమీటర్ల దూరంలో నిర్మించబోయే ప్రముఖ పత్రిక అజ్‌తక్‌తో ఆయన గురువారం ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మసీదు ప్రత్యేకతలను వివరించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మసీదు ప్రజలకు నమాజ్ చేసుకోవడానికి మాత్రమే కాకుండా.. ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా నిర్మిస్తున్నట్లు తెలిపారు. మసీదు 500 పడకల ఆసుపత్రి కూడా కలిగి ఉండేలా నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇకపై యూపీ నుంచి క్యాన్సర్ చికిత్స కోసం ఎవరూ ముంబై వెళ్లరని ఆయన తెలిపారు. కాగా, యూపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో మసీదు నిర్మాణం జరగుతుంది. 21 అడుగుల ఎత్తు, 36 అడుగుల వెడల్పు ఉండే ప్రపంచంలోనే అతి పెద్ద ఖురాన్‌ను ఈ మసీదులో ప్రదర్శనకు ఉంచనున్నట్లు ఆయన వివరించారు. ఈ మసీదుకు మక్కాలోని కాబాలో ప్రార్థనలు చేసే ఇమామ్ సహా పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తామన్నారు. వారు ఇక్కడ మొదట ప్రార్థన చేస్తారని ఆరాఫత్ షేక్ వెల్లడించారు.



# ఆధార్‌తో ఆస్తుల అనుసంధానం

### కేంద్రానికి హైకోర్టు కీలక ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరి స్థిర, చరాస్తులను ఆధార్‌తో అనుసంధానం చేసే విషయమై పరిశీలించి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. వివరాల ప్రకారం దేశంలో ప్రతి ఒక్కరి ఆస్తులను ఆధార్‌తో అనుసంధానం చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఢిల్లీ హైకోర్టు ఈ రోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్రానికి కీలక ఆదేశాలను జారీ చేసింది. కాగా విచారణ సందర్భంగా ప్రతి ఒక్కరి స్థిర, చరాస్తులను ఆధార్‌తో అనుసంధానం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషనర్ కోరారు. దీంతో జస్టిస్ రాజీవ్ శక్ధేర్, జస్టిస్ గిరీష్ కత్పాలియాలతో కూడిన డివిజన్ బెంచ్ కేంద్రాన్ని పైవిధంగా ఆదేశించింది.

# 'సిఇసి, ఇసీ'ల బిల్లుకు పార్లమెంటు ఆమోదం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 21:** ప్రధాన ఎన్నికల కమిషన్, ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించింది. ఇప్పటికే రాజ్యసభ దీన్ని ఆమోదించింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకాలను నియంత్రించడంతో పాటు వారి సర్వీసులకు నిబంధనలు రూపొందించే బిల్లుకు పార్లమెంటులో ఆమోదం లభించింది.'ది చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్స్ బిల్లు-2023ను గురువారం స్వల్పకాలిక చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించింది. ఇదిలా ఉండగా.. ఈ బిల్లుకు రాజ్యసభ ఇప్పటికే పచ్చ జెండా ఊపిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు సీఇసీ, ఇసీలను ప్రభుత్వమే నియమించేది. కొత్త బిల్లు ప్రకారం.. ఇకనుంచి సెర్చ్, ఎంపిక కమిటీలు ఈ బాధ్యతలను నిర్వహించనున్నారు.

### ఉపన్యాసాల్లో నేతలు ఉపయోగించే

# భాషపై ఇసి కీలక సూచనలు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 21:** రాజకీయ పార్టీలు, నేతల ఉపన్యాసాల్లో ఉపయోగించే భాషపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. దివ్యాంగుల వైకల్యాన్ని తెలిపే పదాలను సాధ్యమైనంత వరకూ ఉపయోగించకుండా ఉండాలని స్పష్టం చేసింది. మూగ, పాగల్, సిర్ఫిరా, అంధ, గుడ్డి, చెవిటి, కుంటి వంటి పదాలను నేతలు వాడకుండా ఉండాలని ఈసీ సూచించింది. రాజకీయ ప్రసంగాల్లో ఇలాంటి పదాలు నిషేధించాల్సిన అవశ్యకత ఉందని తెలిపింది. ఇది అవమానకరమైన భాష కాబట్టి అన్ని పార్టీలు సహకరించాలని, తమ నేతలకు తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొంది. రాజకీయ ప్రసంగాల్లో దివ్యాంగులకు న్యాయం, గౌరవం కల్పించాలని ఇసీ తెలిపింది. రాజకీయ పార్టీలు, వాటి ప్రతినిధులు ఏదైనా బహిరంగ ప్రసంగంలో, రాజకీయ ప్రచారంలో మానవ ప్రతినిధులు ఏదైనా బహిరంగ ప్రసంగ సమయంలో దివ్యాంగులపై చెడు అవమానకరమైన పదాలు ఉపయోగించకూడదు. రాజకీయ పార్టీలు, అవమానకరమైన పదాలు ఉపయోగించకూడదు, రాజకీయ పార్టీలు, వాటి ప్రతినిధులు ఏదైనా బహిరంగ ప్రసంగంలో, రాజకీయ ప్రచారంలో మానవ అసమర్థత సందర్భంలో దివ్యాంగులు, వైకల్యం ప్రతిబించే విధమైన పదాలు వాడకూడదన్నారు. రాజకీయ పార్టీలు, ప్రతినిధులు వికలాంల వైకల్యానికి సంబంధించిన వ్యాఖ్యలను ఖచ్చితంగా నివారించాలన్నారు. అవి అభ్యంతరకరమైనవి. పక్షపాతాలను శాశ్వతం చేస్తున్నాయని ఇసీ పేర్కొంది. ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులు, ప్రకటనలు, పత్రికా ప్రకటనలతో సహా అన్ని ప్రచారం సామాగ్రిలో వికలాంగుల పట్ల అసహ్యకరమైన లేదా వివక్షతతో కూడిన భాషాపరంగా.. ఉన్న పదాలను గుర్తించి వాటిని సరిదిద్ధడానికి రాజకీయ పార్టీ అంతర్గత సమీక్ష ప్రక్రియను తప్పనిసరిగా నిర్వహించాలని ఇసీ సూచించింది. అన్ని రాజకీయ పార్టీలు తమ వెబ్‌సైట్‌లో వైకల్యం, లింగ సున్నితమైన భాషను ఉపయోగిస్తాయని నిర్ధారించుకున్నట్లు ప్రకటించాలని తెలిపింది. అన్ని రాజకీయ పార్టీలు దివ్యాంగులను గౌరవిస్తున్నట్లు తమ పార్టీ వెబ్‌సైట్‌లో ప్రధానంగా ప్రచురించాలనిఇసీ సూచించింది.

# దేశంలో కొత్తగా 594 కరోనా కేసులు



## ఆరుగురు మృతి

### ఒక్క కేరళలోనే 300 కేసులు, ముగ్గురు మృత్యువాత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 21:** దేశవ్యాప్తంగా కరోనా కేసుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. గురువారం ఉదయం 8 గంటల వరకు దేశంలో నమోదైన మొత్తం కరోనా కేసుల సంఖ్య 594గాఉంది. ఇందులో 300 కేసులు కేరళలోనే ఉన్నాయి. వీటిలో 21 కేసులు జెఎన్.1కి చెందినవి. గడిచిన 24 గంటల్లో కేరళలో ముగ్గురు మృతిచెందారు. కర్ణాటకలో ఇద్దరు, పంజాబ్‌లో ఒకరు చనిపోయారు. ఇలా దేశ వ్యాప్తంగా మొత్తంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణలో ఆరు కేసులు నమోదు కాగా, ఆ కేసులన్నీ హైదరాబాద్‌లోనే వెలుగు చూశాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఒక కేసు నమోదైంది. ప్రస్తుతం దేశంలో 2,669 యాక్టీవ్ కేసులు ఉన్నాయని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణాజార్జ్ మాట్లాడుతూ... 'కేరళలో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. వైరస్‌ని అడ్డుకునేందుకు ఆసుపత్రులు సిద్ధం చేశాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని అన్నారు. వ్యాధి సోకిన వారికి జలుబు తీవ్రంగా ఉంటుంది. విపరీతమైన దగ్గు, ఆయాసం వస్తుంది. జ్వరంతో ఈలక్షణాలు మొదలవుతాయి. గొంతు మారుతుంది. న్యూమోనియా తరహా లక్షణాలు కనిపిస్తాయి. దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నందున కేంద్ర ప్రభుత్వం కట్టిడి చర్యలు చేపట్టింది. జెఎన్.1 వేరియంట్ కేసులు వ్యాప్తి తెలిపేలా హెల్త్ వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించింది. అయితే ఈ వేరియంట్ ప్రమాదకరమైందేమీ కాదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ప్రజలు మాస్కులు ధరిస్తూ... ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలని సూచించింది. కొత్త వేరియంట్ గురించి భయపడాల్సిన అవసరం లేదని తాజాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. జెఎన్.1అనేది ప్రజల ఆరోగ్యంపై పెద్దగా ప్రభావం చూపించదని ప్రకటించింది.

# నా గురించి తెలిసిందే.. దాచేదేమీ లేదు

## ఇడి సమన్లపై కేజ్రీవాల్




**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** మద్యం కుంభకోణం కేసులో ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇటీవల సమన్లు జారీచేసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆయన గురువారం వాటికి బదులిచ్చారు. తన జీవితంలో దాచడానికి ఏమీ లేదని పేర్కొన్నారు. 'ఈ సమన్లు స్వీకరించడానికి నేను సిద్ధం. కానీ గతంలో ఇచ్చిన వాటివలే ఈ సమన్లు కూడా చట్టవిరుద్ధమే. ఇవి రాజకీయంగా ప్రేరేపితమైనవి. వీటిని ఉపసంహరించుకోవాలి. నేను నిజాయతీతో పారదర్శకంగా జీవిస్తున్నారు. నా జీవితంలో దాచడానికి ఏమీ లేదు' అని కేజ్రీవాల్ తన సమాధానంలో పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. యేటా మాదిరిగానే ఈ చలికాలంలో కూడా విపాసన ధ్యానానికి వెళ్ల నున్నట్లు గతంలోనే కేజ్రీవాల్ వెల్లడించారు. మరోవైపు సోమవారం ఆయనకు ఈడీ సమన్లు వచ్చాయి.

గురువారం విచారణకు హాజరుకావాలని దర్యాప్తు సంస్థ అందులో పేర్కొంది. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి మంగళవారమే విపాసనకు వెళ్లాల్సి ఉంది. అయితే ప్రతిపక్షాల 'ఇండియా' కూటమి భేటీతో బుధవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయల్దేరి వెళ్లారు. అయితే ఈ సమయంలో సమన్లు ఇవ్వడాన్ని పార్టీ విమర్శించింది. తమ న్యాయవాదులు నోటీసుల్ని పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# అవినీతి కేసులో తమిళ మంత్రికి మూడేళ్ల జైలు



**చెన్నై, డిసెంబరు 21:** ఆదాయానికి మించి ఆస్తుల కేసులో డిఎంకె నేత, తమిళ మంత్రి కె పొన్ముడిని మద్రాసు హైకోర్టు దోషిగా తేల్చింది. మూడేళ్ల జైలును విధించింది. రూ.50 లక్షల జరిమానా కూడా చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. పొన్ముడి ఆయన భార్యపై డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ 2002లో కేసు నమోదు చేసింది. ఎఐఎడిఎంకె ప్రభుత్వం 1996-2001 వరకు అధికారంలో ఉన్నప్పుడు కేసు నమోదైంది. అప్పట్లోనే పొన్ముడి ఆయన భార్య ఆదాయం రూ.1.4 కోట్లుగా ఉంది. ఆర్థిక వనరులకు మించి వారి వద్ద డబ్బు ఉందని తేలింది. 1996-2001 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సమయంలో పొన్ముడి అక్రమ సంపదను కూడబెట్టారని అధికారులు ఆరోపించారు. తగిన సాక్ష్యాధారాలను సమర్పించడంలో విఫలమైందని పేర్కొంటూ జూన్ 28న వెల్లూరులోని ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు పొన్ముడి ఆయన భార్యను నిర్దోషులుగా ప్రకటించింది.

పొన్ముడి ఆయన భార్యను నిర్దోషులుగా విడుదల చేసిన తీర్పును ఆగస్టులో మద్రాసు హైకోర్టు సుమోటోగా తీసుకుంది. అయితే కేసు చాలా పాతదని, ప్రస్తుతం పొన్ముడికి 73 యేళ్లు కాగా, ఆయన భార్యకు 60 యేళ్లు. వృద్ధాప్యం కారణంగా కనీస శిక్ష తగ్గించాలని దంపతులు కోరారు.

# యుకెలో శవమై తేలిన భారతీయ విద్యార్థి



**లండన్, డిసెంబరు 21:** యునైటెడ్ కింగ్‌డమ్‌లో గత వారం అదృశ్యమైన భారతీయ విద్యార్థి తూర్పు లండన్‌లోని కానరీ వార్ఫ్ సరస్సులో శవమై కనిపించాడు. ఈ నెల 14న అదృశ్యమైన గురష్మాన్‌సింగ్ భాటియా (23) మృతదేహాన్ని కానరీ వార్ఫ్ సరస్సులో ఈతగాళ్లు బుధవారం గుర్తించారు. లాఫ్‌బరో యూనివర్సిటీకి చెందిన విద్యార్థి గురష్మాన్‌సింగ్ భాటియా ఈ నెల 14న రాత్రి స్నేహితులతో కలిసి బయటకు వెళ్లాడు. ఆ క్రమంలో కానరీ వార్ఫ్ ప్రాంతంలో అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చివరిసారిగి సౌత్‌క్వే ప్రాంతంలోని సిసిటివిలో ఈ నెల 15న కనిపించాడు కానీ, ఆ తర్వాత ఆయన జాడ తెలియలేదు. చివరిగా బుధవారం కానరీ వార్ఫ్ ప్రాంతంలోని సరస్సులో డైవర్లకు గురష్మాన్ సింగ్ మృతదేహం కనిపించింది. గురష్మాన్‌సింగ్ మరణవార్త సమాచారాన్ని పంజాబ్‌లోని ఆయన కుటుంబానికి అందించామని పోలీసులు తెలిపారు. ఈ కేసులో సమగ్రంగా దర్యాప్తు చేపడుతామని డిటెక్టిక్ చీఫ్ సూపరింటెండెంట్ జేమ్స్ కాన్వే చెప్పారు. గురష్మాన్ సింగ్ అదృశ్యంపై భారత విదేశాంగమంత్రి జైశంకర్ ఇప్పటికే స్పందించారు. గత నెలలో కూడా యుకెలో భారతీయ విద్యార్థి థేమ్స్ నది ఒడ్డున శవమై కనిపించాడు.

# పంజాబ్ కేబినెట్ మంత్రికి రెండేళ్ల జైలుశిక్ష!



**అమృత్‌సర్, డిసెంబరు 21:** పంజాబ్ కేబినెట్ మంత్రి అమన్ అరోరాకు సునమ్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించింది. కుటుంబ వివాదాల కేసులో అమన్ అరోరాకు ఈ శిక్ష విధించింది. అమన్ అరోరాతో సహా తొమ్మిది మందికి రెండేళ్ల జైలు శిక్షను విధిస్తూ తీర్పును వెలువరించింది. మంత్రి అమన్ అరోరా బావ రాజిందర్ దీప 2008లో కోర్టులో ఫిర్యాదు చేశారు. అమన్ అరోరాతో పాటు ఆయన సహచరులు తన ఇంట్లోకి ప్రవేశించి తనపై దాడికి పాల్పడ్డారని రాజిందర్ దీపా కోర్టులో ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో అమన్ అరోరా, రాజిందర్ దీపా ఇద్దరూ కాంగ్రెస్‌లో ఉన్నారు. సునామ్‌లో ఇద్దరు నేతల ఇళ్లు ఎదురెదురుగా ఉండగా ఇద్దరి మధ్య రాజకీయ వైరం ఉన్నది. అయితే ప్రస్తుతం ఇద్దరు నేతలు కాంగ్రెస్ నుంచి వైదొలిగారు. ప్రస్తుతం అమన్ అరోరా ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు కాగా కేబినెట్ మంత్రిగా కొనసాగుతున్నారు. రాజిందర్ దీపా అకాలీదళ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

## వికసిత భారత్ సంకల్పయాత్ర

# ప్రయోజనాలు ప్రజలకు చేకూరేలా సాగాలి

### మీర్ఖాన్‌పేటలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై పిలుపు



మీర్ఖాన్‌పేటలో జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై

**కందుకూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా గురు వారం మండల పరిధిలోని మీర్ఖాన్‌పేట పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సంకల్ప (ప్రతిజ్ఞ) చేయించి క్యాలండర్ ఆవిష్కరించారు.

కేంద్రం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి డ్వాక్రా గ్రూపులకు రుణాలను పంపిణి చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథాన నిలపడానికి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదన్నారు. పిఎం జన్‌ధన్ యోజన, పిఎం జనఆరోగ్య యోజన, పిఎం జీవన్ జ్యోతి బీమాయోజన, పిఎం సురక్షా భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం స్వానిధియోజన, పిఎం ముద్ర యోజన, ఉజ్వల్‌యోజన, సుకన్య సమృద్ధి యోజన, వంటి అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్నారన్నారు. ఈ సంక్షేమ పథకాలు మారుమూల ప్రాంతాలలోని లబ్ధి దారులకు అందాలనేదే ప్రభుత్వ అశయమని, దానికోసం వికసిత్ భారత్ సంకల్పయాత్రను నిర్వహిసున్నారన్నారు. మీర్ఖాన్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ వారు డ్రోన్ ద్వారా పంటపొలాలలో మందులు ఎరువులు వెదజల్లే కార్యక్రమాన్ని ఎలా చేయాలనే విదమైన డెమోను ప్రదర్షనద్వారా ప్రజలకు రైతులకు చూపించారు.

**బిజెపి నాయకుల ఆక్రోశం**

గురువారం మీర్ఖాన్‌పేటలో ఘనంగా నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వ హణ తీరుపైన బిజెపి నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

కేంద్రం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం లక్ష్యాలను అమలు చేయడంలో విఫలమవుతుందని కార్యక్రమ వివరాలు ప్రజలు వివరించకుండానే మమ అనిపిస్తున్నారని గురు వారం మీర్ఖాన్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ తమిళిసై సౌందం రాజన్ హాజరైన ఈ కార్యక్రమం ద్వారా కార్యక్రమ లక్ష్యాన్ని పూర్తిచేయలేక పోయారని వాపోయారు.

# పదేళ్లలో రెట్టింపైన తలసరి విద్యుత్ వినియోగం

## 15,497 మెగావాట్లకు చేరిన గరిష్ట డిమాండ్

## 2031-32కు 27,059 మెగావాట్లకు చేరనున్న వినియోగం

## ఉమ్మడి ప్రభుత్వం నుండే విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం

## అసెంబ్లీ శ్వేతపత్రంలో వెల్లడించిన రేవంత్‌రెడ్డి సర్కార్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుండి ఇప్పటి వరకూ ఈ పదేళ్లలో విద్యుత్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించింది. విద్యుత్ ఉత్పత్తి నుండి తలసరి వినియోగం వరకూ రాష్ట్రంలో విద్యుత్ రంగంలో వృద్ధి నమోదైంది. శాసనసభలో గత ప్రభుత్వ హయంలో విద్యుత్ రంగానికి సంబంధించి రేవంతరెడ్డి సర్కార్ గురువారం విడుదల చేసిన శ్వేతపత్రంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. 2014 జూన్ 2వ తేదీ నుండి 2023 ఈ నెల 1వ తేదీ వరకూ విద్యుత్ ఒప్పంద సామర్థ్యం 7778 నుండి 19475 మెగావాట్లకు, సౌర సామర్థ్యం 74 నుండి 6123 మెగావాట్లకు, గరిష్ట డిమాండ్ 5661 నుండి 15497 మెగావాట్లకు పెరిగింది. అలాగే ఒక రోజు గరిష్ట వినియోగం 128 నుండి 298 మిలియన్ యూనిట్లకు, తలసరి విద్యుత్ వినియోగం కిలోవాట్ పర్ అవర్‌కు 1356 నుండి 2126కు వినియోగదారులకు సంబంధించి 1.11 కోట్ల నుండి 1.82 కోట్లకు పెరుగుదల చోటు చేసుకుంది. ఇదే సమయంలో విద్యుత్ నిమిత్తం సబ్సిడీ మొత్తం 3,600 కోట్ల నుండి 11,500 కోట్ల రూపాయలకు పెరిగింది. జాతీయ స్థాయిలో విద్యుత్ తలసరి వినియోగంలో తెలంగాణ 13 నుండి 10వ స్థానంలోకి పెరిగింది. దేశ వ్యాప్తంగా తలసరి విద్యుత్ వినియోగం 2014-15లో కిలోవాట్ పర్ అవర్‌కు 1010 ఉండగా, 2021-22లో 1255కు చేరుకోగా, తెలంగాణలో 1356 నుండి 2126కు పెరుగుదల చోటు చేసుకుంది. కాగా విద్యుత్ ఉత్పత్తి, ఒప్పం సామర్థ్యాన్ని పరిశీలిస్తే రాష్ట్రం ఏర్పడే సమయానికి థర్మల్ 7778 మెగావాట్లు ఉండగా అది ఈ నెల 1వ తేదీ నాటికి 19475 మెగావాట్లకు పెరిగింది. ఇందులో థర్మల్ పవర్‌కు సంబంధించి 2282.50 నుండి 4042.5 మెగావాట్లు, హైడెల్ 2082.76 నుండి 2442.76 మెగావాట్లకు చేరింది. అయితే విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరుగుదలకు 2014కు ముందే ప్రణాళిక ప్రారంభించడం జరిగింది. అయితే వీటిని రాష్ట్రం ఏర్పడిన తర్వాత పూర్తి చేయడం జరిగింది. వీటిలో కొత్తగూడెం టిపిఎస్ స్టేజ్ 7కు సంబంధించి 800 మెగావాట్ల యూనిట్, సింగరేణి టిపిపిలో 1200 మెగావాట్ల యూనిట్, కాకతీయ టిపిపి 600 మెగావాట్ల యూనిట్, 240 మెగావాట్ల సామర్థ్యం కలిగిన దిగువ జూరాల హైడ్రో ఎలక్రిక్ ప్రాజెక్టు, 120 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పులిచింతల హైడ్రో ఎలక్ట్రిక్ స్టేషన్‌తో కలిపి మొత్తంగా రాష్ట్రం ఏర్పడక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో 2980 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటు ప్రక్రియ జరిగినా, తదుపరి రాష్ట్రం ఏర్పడిన తర్వాత అవి పూర్తి అయ్యాయి. ఇక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పడిన గత ప్రభుత్వ హయంలో 1080 మెగావాట్ల సామర్థ్యం కలిగిన భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పూర్తి చేయబడింది. రెండేళ్లలో మెగావాట్‌కు 6.75 కోట్ల రూపాయలతో పూర్తి చేయాలని తొలుత భావించినా, ఏడు సంవత్సరాల్లో ఒక్క మెగావాట్ 9.74 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తి చేసింది.

ఇదే సమయంలో 800 మెగావాట్ల కెటిపిఎస్ స్టేజి 7ను 48 నెలల్లో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో మెగావాట్‌కు 8.01 కోట్ల రూపాయల ఖర్చుతో పూర్తి చేసింది. కాగా ప్రస్తుతం 7495 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. వీటిలో 4000 మెగావాట్ల యాదాద్రి ప్రాజెక్టు 2024-25 నాటికి, 800 మెగావాట్ల సమార్థ్యం కలిగిన ఎన్టీపీసీ 2024 ఫిబ్రవరి, సౌరశక్తికి సంబంధించి 2695 మెగావాట్ల ప్రాజెక్టు 2024-25 నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. ఇదే సమయంలో విద్యుత్ డిమాండ్ 2021-22 నాటికి 70871 మిలియన్ యూనిట్లు ఉండగా, 2026-27కు 92967 మిలియన్ యూనిట్లు, 2031-32 నాటికి 120549 మిలియన్‌యూనిట్ల మర అవసరం ఉంటుందని అంచనా వేసింది. కాగా గరిష్ట డిమాండ్ ఇదే కాలానికి 14176 మెగావాట్లు ఉండగా, అది 19529 మెగావాట్లు, 27059 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు శ్వేతపత్రంలో వెల్లడించింది.

## బస్సులో సీటు లేదని కండక్టర్ చెంప కొరికాడు!

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ ఆర్టీసి డిపో కండక్టర్‌పై ప్రయాణికుడు దాడి చేసి చెంప కొరికిన ఘటన చోటుచేసుకుంది. మహారాష్ట్రలోని



కండక్టర్ ఎన్ఎ ఖాన్ చెంపపై గాయం

సాంద్రకవడకు ఆదిలాబాద్ డిపో ఆర్టీసి బస్సు వెళ్లి తిరిగొస్తోంది. మహారాష్ట్ర పరిధి బోరి బస్టాప్ వద్ద ఉట్నూరు సమీపంలోని హస్నాపూర్‌కు చెందిన అజీంఖాన్ ఎక్కి ఆదిలాబాద్‌కు టికెట్ తీసుకున్నాడు. ప్రయాణికులు ఎక్కువగా ఉండటంతో సీటు దొరకలేదు. దీంతో కండక్టర్ ఎన్ఎ ఖాన్‌తో గొడవకు దిగి తన డబ్బులు తిరిగి వచ్చేయాలని డిమాండ్ చేశాడు. కండక్టర్ డబ్బులు తిరిగి ఇచ్చేసి బస్సులో నుంచి దింపేశాడు. అజీంఖాన్ మరో వాహనంలో టిప్పల్‌కోటి వరకు వచ్చి బస్సు ను ఆపి ఎక్కి మళ్లీ గొడవ పడ్డాడు. కండక్టర్‌ను నెట్టేసి చెంప కొరికాడు. బస్సులో అలాగే వాగ్వాదం చేస్తూ ఆదిలాబాద్‌కు చేరుకున్నాడు. ఈ విషయపై బాధిత కండక్టర్ ఆదిలాబాద్ రెండు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

# ఆరు రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు

### ఎవరినీ కించపర్చేందుకు శ్వేతపత్రాలు విడుదల చేయలేదు

### అక్బరుద్దీన్, ఇతర సభ్యులకు స్పీకర్ ద్వారా వివరాలు ఇస్తాం

### శాసనసభ సమావేశాలు ముగిశాక మీడియాతో శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనసభ సమావేశాలు ఆరు రోజుల పాటు జరిగాయని, ఎవరినో కించపర్చేందుకు శ్వేతపత్రాలు విడుదల చేయలేదని రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు చెప్పారు. గురువారం శాసనసభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడిన అనంతరం మీడియా పాయింట్‌లో మీడియాతో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా ఆర్థిక, విద్యుత్ రంగాలలో ప్రజలను ఎలా మోసం చేశాయో శ్వేతపత్రాలు బయటపెట్టాయని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే శ్వేతపత్రాలు విడుదల చేశామని అన్నారు. మాజీ సిఎం కేసిఆర్ ప్రభుత్వం తలకు మించిన అప్పులు చేశారని, వాటివల్ల ప్రయోజనం లేదుకదా ప్రజలపై వేలకోట్ల భారం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇష్టారాజ్యంగా డబ్బులు అందునా ఎక్కువ వడ్డీలకు రుణాలు తీసుకుని ప్రజల భవిష్యత్తును అంధకారంలో పడే ప్రమాదంలోని నెట్టారని ఆరోపించారు. అంతేగాక చేసిన అప్పుల వల్ల ప్రయోజనం లేకపోగా ఒక్కో వ్యక్తిపై లక్షల కోట్ల భారం మోపిందని శ్రీధర్ బాబు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2004 లో 7 గంటలు, 2009 లో 9 గంటల కరెంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్ననాళ్లు ప్రజల కనీస అవసరాలు తీర్చలేదని, రేషన్ కార్డులు కూడా ఎందుకు ఇవ్వలేదంటే సమాధానం లేదని విమర్శిం చారు. విద్యావ్యవస్థకు సంబంధించిన నిధులు ఇవ్వకుండా ఎందుకివ్వలేదని అడిగితే తెల్లమొహాలు వేసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. దళితులకు మూడెకరాల భూమి, ఎస్సి సబ్ ప్లాన్ పై జవాబు ఇవ్వలేని పరిస్థితుల్లో కేసిఆర్ పార్టీ ఉందని నిప్పులు చెరిగారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రతిపక్షాలు ఈ విషయంలో ప్రజలను తప్పుదోవపట్టించడాన్ని నమ్మవద్దని సూచించారు. 2018 ఎన్నికల్లో గెలిచిన అనంతరం 36 రోజులకు శాసనసభ సమావేశాలు నిర్వహించిందని శ్రీధర్ బాబు గుర్తుచేశారు. కొన్నిశాఖలకు సంబంధించిన సమాచారం కోరిన ఎంఐఎం పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులకు స్పీకర్ కార్యాలయం నుంచి సమాచారం పంపిస్తామని తెలిపారు.

# యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులో భారీ అవినీతి

### జగదీశ్‌రెడ్డి రూ.10వేల కోట్లు తిన్నాడు!

### సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో విద్యుత్ రంగం పరిస్థితులపై లఘు చర్చలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి మధ్య ఢీ అంటే ఢీ అన్నట్లు చర్చజరిగింది. యదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో పెద్ద కుంభకోణం జరిగిందని, రూ.10వేల కోట్ల రూపాయలు జగదీష్‌రెడ్డి తిన్నారంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. టెండర్ పెట్టకుండా ఇవ్వకుండా పెద్ద కుంభకోణం జరిగిందన్నారు. బిఆర్ఎస్ సర్కారు 24గంటల విద్యుత్ ఎప్పుడు ఇవ్వలేదన్నారు. సబ్‌స్టేషన్‌లలో లాగ్‌బుక్‌లను చూస్తే తెలిసిందన్నారు. తాను స్వయంగా వెళ్లి లాగ్‌బుక్‌లు చూస్తుంటే అవి లేకుండా చేశారన్నారు. రూ.10వేల కోట్ల కుంభకోణం జరిగిందని అందుకే నష్టాలు వస్తున్నాయన్నారు. ఉచిత విద్యుత్ కాంట్రెస్ పెటెంట్ అన్నారు. బిఆర్ఎస్ నేతలకు, ట్రాన్స్‌కో మాజీ చైర్మన్ ప్రభాకర్‌రావు దోచిపెట్టారన్నారు. దొంగలు, అవినీతి అంటే భజాలు తడుముకుంటున్నారన్నారు. ఎవరు ఎంత తిన్నారో అంత కక్కిస్తామన్నారు. వదిలేస్తామా అన్నారు. టెండర్ లేకుండా పవర్ ప్లాంట్ పెట్టారన్నారు. ఎవరు ఎంత తిన్నారో అంత కక్కిస్తాం, వదిలేస్తామా అన్నారు. టెండర్ లేకుండా పవర్ ప్లాంట్ పెట్టారన్నారు. బిఆర్ఎస్ 24గంటల విద్యుత్ ఇచ్చిందని పచ్చి అబద్ధమన్నారు. యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో రూ.20వేల కోట్ల స్కాం జరిగిందన్నారు. ఇందులో రూ.10వేల కోట్ల తిన్నారన్నారు. మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి పలు అంశాలపై స్పందిస్తూ తాము ప్రాధాన్యత క్రమంలో తీసుకున్నామంటూ సమాధానం ఇచ్చారు. తనపై వచ్చిన ఆరోపణలపై జుడిషియల్ విచారణ జరుపుకోవచ్చునని ప్రభుత్వానికి జగదీష్‌రెడ్డి సవాల్ విసరగా, అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి జ్యుడిషియల్ విచారణకు ఆదేశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# నేను ఏ పార్టీలో ఉన్నా, కెసిఆర్ పాలన పోవాలని కొట్లాడా

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

### జగదీశ్‌రెడ్డి వర్సెస్ రాజగోపాల్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గురువారం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసు కుంది. విద్యుత్‌పై స్వప్పకాలిక చర్చలో భాగంగా ఎమ్మెల్యే కోమట రెడ్డి రాజగోపాల్‌రెడ్డి జగదీష్‌రెడ్డి వ్యాఖ్యలు కౌంటర్ ఇచ్చారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లా డుతూ అధికారం పర్మినెంటు అనుకుం టున్నారు, ప్రజలు ఇచ్చిన షాక్‌తో దిమ్మదిరిగింది. ఇంకా బయటకు రాలేకపోతు న్నారన్నారు. అహంకార మాటలు చూసి బుద్ధి రావాలని బిఆర్ ఎస్ నేతలకు పక్కన పెట్టారని అయినా బుద్ధి రాలేదన్నారు.

ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి, ఈ పార్టీ నుంచి ఆ పార్టీకి మారు తున్నారని వ్యాఖ్యనించగా, రాజగోపాల్‌రెడ్డి స్పందిస్తూ కెసిఆర్ ఎన్ని పార్టీలు మారారని ప్రశ్నించారు.

కాంగ్రెస్, టిడిపి, టిఆర్ఎస్ మారలేదా అంటూ ప్రశ్నించారు. తాను ఏ పార్టీలో ఉన్న కెసిఆర్ పాలన పోవాలని కొట్లాడు తున్నానన్నారు. పార్టీ మారింది ప్రజల కోసమే అన్నారు. పదవుల కోసం జీ హుజూర్‌కోసం పనిచేయలేదన్నారు. సిఎం ఏదైనా నిర్ణయం తప్పు తీసుకుంటే సర్ది చెప్పే ధైర్యంమాకు ఉందని, మీకు ఆ ధైర్యం ఉందా అంటూ ప్రశ్నించారు.

దయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడుతున్నారని, మీలాగా కాంగ్రెస్‌లో గెలిచిన 12 మందిని తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయలేదన్నారు. రాజీనామా చేసి పార్టీ మారానన్నారు. ఖబడ్దార్ మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడవద్దన్నారు. కమిషన్‌ల కోసం, కాంట్రాక్టుల కోసం అప్పులు చేశారని, అభివృద్ధి చేయలేదన్నారు.

యదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్‌పై విచారణకుసిఎం ఆదేశించారని, భయంకరమైన పరిస్థితుల్లో బిఆర్ఎస్ వాళ్లు ఉంటారని అన్నారు. కిరసనాయిల్ దీపం, కిరాయి ఇంట్లో ఉన్న అని చెప్పిన జగదీశ్‌రెడ్డికి వెయ్యికోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. భూములు, ఇసుక మాఫియా చేసిన చరిత్ర ఆయనది అన్నారు.

# జైళ్ల శాఖ డిజిగా బాధ్యతలు చేపట్టిన సౌమ్య మిశ్రా



డిజిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ సౌమ్య మిశ్రా

**హైదరాబాద్ (సైదాబాద్), డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ జైళ్ల డిజిగా డాక్టర్ సౌమ్యమిశ్రా బాధ్యతలు స్వీకరించారు. హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న డాక్టర్ జితేందర్‌ను జైళ్ల శాఖ అదనపు బాధ్యతల నుంచి తప్పించి డాక్టర్ సౌమ్య మిశ్రాను ప్రభుత్వం డిజిగా నియమించడంతో గురువారం ఆమె బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా డిజి సౌమ్య మిశ్రా మాట్లాడుతూ జైళ్ల శాఖలో సంస్కరణలు చేపడుతామని, ఖైదీల పునరావాసం, సంక్షేమంతో పాటు వారు సొసైటీలో పునరేకీరణ అయ్యేలా చర్యలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజిలు వై.రాజేష్, ఎన్.మురళిబాబు, డిఐజిలు డాక్టర్ డి.శ్రీనివాస్, ఎం.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్ ..

### మాయమాటలు చెప్పి కాంగ్రెస్ గెలుపొందింది

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఆరుగ్యారెంటీల పేరుతో మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. అధికారంలోకి వచ్చాక మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను మరిపించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ప్రతినెలా 4వేల చొప్పున భృతి ఇస్తామని హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ సభలో ప్రియాంకాగాంధీ చెప్పారని, కాంగ్రెస్ మెనిఫెస్టోలో కూడా దానిని పొందు పరిచారని గుర్తుచేశారు. అయితే ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మాత్రం నిరుద్యోగ భృతిగురించిన హామీ తాము ఎక్కడా ఇవ్వలేదంటున్నారని విమర్శించారు. రైతులకు రూ.2లక్షల పంట రుణాలు డిసెంబర్ 9న మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాల అమలుకు సంవత్సరమైనా ఓపికపట్టేందుకు సిద్దంగా ఉన్నామని రాష్ట్ర అదాయ వనరులపై సమీక్ష లేకుండానే అమలు కానీ హామీలిచ్చారని కడియం విమర్శించారు.

### అసెంబ్లీలో కాంగ్రెస్ బొక్కబోర్లా పడింది

### శ్వేతపత్రాలతో కొండను తవ్వి

### ఎలుకను కూడా పట్టలేదు: మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రాలతో కొండను తొవ్వి ఎలుకను కూడా పట్టలేక బొక్కబోర్ల పడిందని మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు గురువారం శాసనసభ వాయిదా అనంతరం అసెంబ్లీ మీడియాపాయింట్ వద్ద పలువురు ఎమ్మెల్యేతో కలిసి మాట్లాడారు. కెసిఆర్ సిఎం అయిన కొన్ని నెలల్లోనే విద్యుత్ రంగంలో అద్భుతమైన విజయాలు సాధించామన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి 3గంటల కరెంట్ కూడా ఇవ్వలేయపోయిందదని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వంలోనే విద్యుత్ పరిస్థితి మెరుగుపడిందన్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. అసెంబ్లీలో మంత్రుల మధ్య సమన్వయం లేదని ..వాస్తవాలు చెబితే బెదిరింపులకు దిగుతున్నారని కొందరు కాంగ్రెస్ నేతలు గుండాయిజం ప్రదర్శించారని విమర్శించారు. తాము శ్వేతపత్రంలో ఉన్నవాటి గురించే మాట్లాడామని కెసిఆర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు 50వేల కోట్ల మేర చేయూత అందించిందన్నారు. దేశంలో ఎక్కడా వ్యవసాయానికి 6గంటల కరెంట్ ఇవ్వలేకపోతున్నారని కర్ణాటకలో రైతులతో అధికారులు చెప్పుదెబ్బలు తింటున్నారన్నారు. జెన్‌కో ప్రాజెక్టులను ప్రభత్వసంస్థలకే అప్పగించామన్న ఆయన తమకు బద్నాం చేసే ప్రయత్నం చేస్తే ప్రజలు హర్షించరన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినపనులు తెలంగాణ ప్రజలందరికీ తెలుసని 200యూనిట్లఉచిత కరెంట్ ఎప్పుడిస్తారో సిఎం,మంత్రులు చెప్పలేదని విమర్శించారు.

### శ్వేతపత్రాల్లో తప్పుడు గణాంకాలు : పల్లారాజేశ్వర్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థికశాఖ శ్వేత పత్రానికి ..విద్యుత్ శ్వేత పత్రానికి తేడాలున్నాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పల్లారాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ మీడియాపాయింట్‌లో మాట్లాడుతూ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అప్పుల్లో తేడాలు గుర్తించి ప్రభుత్వ దృష్టికి తెచ్చినా పాలక పక్షం మొండి పట్టుదల ప్రదర్శించిందన్నారు. అప్పుల్లో రెండు శ్వేతపత్రాల్లో 4వేలకోట్లకు పైగా తేడా కనిపించిందని పేర్కొన్నారు.

### హోదాకు తగినట్లు మాట్లాడని సిఎం రేవంత్‌రెడ్డి : ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన హోదాకు తగినట్లుగా అసెంబ్లీలో మాట్లాడలేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ 2014,2018,2023లో జూబ్లీహిల్స్ నుంచి ప్రజలను తనను గెలిపించారని..ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానించే విధంగా రేవంత్ మాట్లాడటం జరిగిందన్నారు. ఎంఐఎంతో కుమ్మక్కు అయ్యారని విమర్శించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. మీడియా పాయింట్ వద్ద ఎప్పుడు ఇలాంటి ఆంక్షలు లేవని బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ అన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో మాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు ..బయటకు వచ్చి మీడియాతో మాట్లాడితే వద్దు అంటున్నారని మండిపడ్డారు. ఈకొత్తరూల్ ఎవరు తెచ్చారో అసెంబ్లీ సిబ్బంది చెప్పాలన్నారు. తమ నాయకుడి గెలుపును అవమాన పరిచే విధంగా మాట్లాడటం సరికాదని ఆయన పేర్కొన్నారు. .

## తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర చరిత్రలో నమోదు చేయాలి



అభివాదం చేస్తున్న ప్రముఖ వక్తలు

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు నిర్వహించిన పాత్ర చరిత్రలో నమోదు చేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు చెప్పారు. అలాగే ఒక దశాబ్ధకాలంపాటు ఎన్నడు ఊహించని విధంగా ఇబ్బందులకు గురయ్యారని వారు విచారం వ్యక్తం చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల కార్యాచరణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమించిన జర్నలిస్టులలో ఒక్కొక్కరి ఒక్కో గాధ ఉందని, నిరంకుశ త్వాన్ని అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలతో మార్పు వచ్చిందన్నారు. తెలంగాణ ప్రజలు నియంతృత్వాన్ని సహించరన్నారు. తమ అకాంక్షలు, డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ మాట్లాడుతూ పదేళ్ల పాటు తెలంగాణ ప్రజలు అప్రకటిత ఎమెర్జన్సీని అనుభవించారని, వనరులు కొలగొట్ట బడ్డాయని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునావృత్తం కాకుండా ప్రజాస్వామిక తెలంగాణ కోసం, తెలంగాణ పునర్‌నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల కోసం ఒక వేదిక అవసరమని గతంలో పలు సందర్భాలు చెప్పానని గుర్తు చేశారు. ఆనేక వేదికలపై సిఎం కెసిఆర్ తన అహంకారాన్ని ప్రదర్శించినా ఎవరూ నిరసన తెలిపిన పాపాన పోలేదని, జర్నలిస్టులలో ఉద్యమ స్ఫూర్తి కొరవడిందని, ఇలాంటి ఉదంతాలు గుర్తు చేస్తున్నాయన్నారు. తెలంగాణలో జరిగిన నిర్బందంపై డాక్యుమెంటరీని తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో తాటికొండ రమేష్‌బాబు, ఎంఎం రహమాన్, ఎన్.వేణుగోపాల్, కందుకూరి రమేష్‌బాబు, మల్లయ్యగౌడ్, సుదర్శన్, రవీంద్ర, రఫీ, పసునూరి రవీందర్, ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లుల ఎగవేతలో సిద్దిపేట, గజ్వేల్ తొలి రెండు స్థానాలు



## మూడోస్థానంలో హైదరాబాద్ సౌత్

## సిఎం రేవంత్‌రెడ్డి, అక్బరుద్దీన్ మధ్య మాటల యుద్ధం

## వెల్‌లోకి దూసుకొచ్చిన ఎంఐఎం, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

## హాట్‌హాట్ చర్చతో గంటన్నరపాటు సభాకాలం వృధా

**హైదరాబాద్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** 'విద్యుత్ బిల్లుల ఎగవేతలో సిద్ధిపేట మొదటి స్థానం, గజ్వేల్ రెండో స్థానం, హైదరాబాద్ సౌత్ మూడో స్థానంలో వుందని, వాటి బకాయిలు కట్టించడానికి తోడ్పాటు ఆయాశాసన సభ్యులు తీసుకో వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.' తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌రంగం- శ్వేతపత్రం " లఘు చర్చపై అక్బరుద్దిన్ మాట్లాడుతుండగా కాంగ్రెస్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలతో సభలో సుమారు గంటన్నరపాటు సభకాలం వృధా అయింది. రేవంత్‌రెడ్డికి అక్బరుద్దిన్‌కు మధ్య వాగ్వాదం జరుగుతున్న సమయంలో పలుసార్లు వెల్‌లోకి ఎంఐఎం సభ్యులు, టిఆర్ఎస్ సభ్యులు వచ్చి నిరసన తెలిపారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి ఇదే శాసనసభలో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటైతే అంధకారం నెలకొంటుందని అన్నాడని దానికి భిన్నంగా మూడేళ్ళలో విద్యుత్ రంగంలో గణనీయమైన సాధించామని పదేళ్ళలో దేశంలో విద్యుత్ తలసరి వినియోగంలోనే తెలంగాణ అగ్రగామిగా మారిందని తెలిపారు. శ్వేతపత్రం రూపకల్పనలో వాస్తవాలు పొందుపరుచాల్సి వుండాల్సి ందని అక్బరుద్దిన్ అన్నారు. గృహజ్యోతి పథకం అమలు చేస్తే 4800 కోట్ల రూపాయలు ప్రభుత్వం భారం భరించాల్సి వస్తుందని ఎప్పటి నుంచి అమలు చేస్తారని అక్బరుద్దీన్ ప్రశ్నించారు. ఇదే క్రమంలో ఓల్డ్‌సిటిలో ఐదువందల పోల్స్,సబ్‌స్టేషన్ల విస్తరణ చేపట్టాలని కోరుతుండగా మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అంతా అభివృద్ధి జరిగితే ఇప్పుడు వీటి కోసం ఎందుకు అభ్యర్థిస్తున్నారని వ్యంగ్యంగా అక్బరుద్దీన్ ఉద్దేశించి ఒకింత హెచ్చరిక ధోరణిలో అడిగారు. దీనికి ప్రతిగా అక్బరుద్దీన్ మాట్లాడుతూ పెద్దలం మేం మాట్లాడుకుంటూ వుండగా ఓ పిల్లోడు కలుగ చేసుకోని మాట్లాడటానికో ,,అకల్" వుండాలి అని కవ్వంపల్లి వ్యాఖ్యలపై తీవ్రం స్వరంతో అన్నారు. ముస్లింల గొంతును తెలంగాణలో నొక్కిపెట్టలేరని అక్బరుద్దీన్ అంటుండగా శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు కలుగచేసుకొని సభలో 57 మంది కొత్త సభ్యులు వున్నారు వారికి ఎలా మాట్లాడాలో మనం నేర్పుదాం మీరు కూడా తొందరపడి వ్యాఖ్యలు చేయొద్దని బుజ్జగింపు ధోరణితో సముదాయించే ప్రయత్నంచేశారు.

అక్బరుద్దీన్ మళ్ళీ కవ్వంపల్లి మాటలకు సమాధానం ఇస్తూ గత పదేళ్ళలో విద్యుత్ రంగపరంగా ఎంతో అభివృద్ధి జరిగిందని మీరు 20 యేళ్లలో కూడా దీనిని సాధించలేక పోయేవారని అనడంతో అటు ఎంఐఎం ఇటు బిఆర్ఎస్ శాసనసభ్యులు బల్లలు చరిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేటలో 61.37శాతం బకాయిలు, గజ్వేల్‌లో 50.29శాతం, హైదరాబాద్ సౌత్‌లో 43శాతం బకాయిలు వున్నాయని వివరించారు. గజ్వేల్ బకాయిల వసూలు బాధ్యత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌తీసుకోవాలని కోరారు. సిద్దిపేట బకాయిల బాధ్యత హరీశ్‌రావు, సౌత్ హైదరాబాద్ బాధ్యతను అక్బరుద్దీన్ తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. బిఆర్ఎస్ పాలనలో విద్యుత్ కోతలు లేనట్లు జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడారు రైతులు రోడెక్కారా అని జగదీశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు.

కామారెడ్డిలో సెప్టెంబర్ 1వ తేదీన సబ్‌స్టేషన్ ముట్టడి చేసిన రైతులు నిరసన తెలిపిన సంగతి జగదీశ్వర్‌రెడ్డికి గుర్తుచేస్తున్నాను. సూర్యపేట నేరడుచెర్లలో రైతులు రోడ్డెక్కింది బిఆర్ఎస్ పాలనలోనే, కరెంటు సరిగా లేక పంటలు దక్కక కొమురయ్య అనే రైతు ఆత్మహత్యచేసుకోగా ఆయన తల్లి కూడా మృతిచెందినారు ప్రభుత్వం నిర్లక్ష్యంతో శ్రీశైలంలో 9మంది సొరంగంలో సజీవ దహనం అయినా ఈ ప్రభుత్వం స్పందించలేదు. పాతబస్తీలో ఒక మహిళా ఏఇ మేం నాలుగు శాతం రిజర్వేషన్ కల్పిస్తేసీటు పొంది ఉద్యోగం పొందిన ఆమె చనిపోయారు ఈ అంశం అక్బరుద్దీన్ ఎత్తి ఆనాటి దుర్మార్గాలనుసభలో ప్రస్తావిస్తుందని అనుకున్నా కానీ అలా చేయలేదు. పాత స్నేహితుడిని రక్షించుకునేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తున్నారని అన్నారు. అలాంటి వారితో స్నేహం ఎంఐఎంకు మంచిది కాదు మైనార్టీల విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్దిని శంకించాల్సి న పనిలేదు. నాదెండ్ల భాస్కర్ హయాం నుంచి కెసిఆర్ హయం వరకు ఎవరు ఎవరితో దోస్తి చేశారో అందరికి తెలుసు ఆ అంశంపై చర్చించాలంటే మరోసారి చర్చిద్దాంద... ఇప్పుడు శ్వేతపత్రంపై చర్చిద్దాం.... ఎస్సీ వర్గానికి చెందిన కవ్వంపల్లి సత్యనారాయణ తొలిసారి సభలో అడుగుపెట్టారు ఆయన ఏదైనా మాట్లాడితే సీనియర్ అయిన అక్బరుద్దీన్ సర్ధిచెప్పి నేర్పించాలి కానీ పరుషంగా మాట్లాడటం తగదని అన్నారు. అక్బరొద్దన్ ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని ఆయన అనుభవాన్ని పరిగణలోకి తీసుకొని ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక చేశాం. అక్బరుద్దీన్ రేవంత్‌రెడ్డి బకాయిల విషయంలో వివరణ ఇస్తూ ఒక బిజెపి నాయకుడు ఏదైతే పాతబస్తీలో బిల్లులు చెల్లించకుండా విద్యుత్ చౌర్యం చేస్తారనే మాటలు ఇక్కడ ముఖ్యమంత్రి నోటి నుంచి వెలువడ్డాయని ఎబివిపి, ఆర్ఎస్ఎస్, టిఆర్ఎస్, టిడిపి నుంచి తిరిగివచ్చిన అనుభవంతో రాజకీయంగా ఎదిగిన చాతుర్యంను ప్రదర్శించాడని అవహేళన అవహేళన చేశారు. దీనితో రేవంత్‌రెడి మాట్లాడుతూ 'అక్బరుద్దీన్ మజ్లిస్‌పార్టీకి చెందిన ఎమ్మెల్యే మాత్రమే ముస్లిం అందరికి నాయకుడు కాదు అని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్‌లో అజారుద్దీన్‌కు టికెట్టు ఇస్తే మజ్లిస్ ఓడించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు.

కామారెడ్డిలో షబ్బీర్ అలీని ఓడించేందుకు కెసిఆర్ అక్బరుద్దీన్ కలిసి ప్రయత్నం చేశారు అని రేవంత్ అన్నారు..

ముస్లింను రాష్ట్రపతి చేసింది, ముఖ్య మంత్రులను చేసింది, పిసిసి అధ్యక్షుడిగా కమా లోద్దీన్‌ను చేసింది కాంగ్రెస్ పార్టీ అని మేం 4శాతం రిజర్వేషన్ చేస్తే మీ మిత్రుడు 12శాతం రిజర్వేషన్ చేస్తానంటూ మోసం చేశాడని దుయ్య బట్టారు. కెసిఆర్ మిత్రుడు కావొచ్చు...మోడికి మద్దతు ఇవ్వొచ్చు వాళ్ళ ఇష్టం" అని వ్యాఖ్యానించారు. దీనితో అక్బరుద్దిన్ తీవ్రంగా స్పందిస్తూ పదేపదే బిజెపికి ఎంఐఎం బి అంటూ ప్రచారం చేస్తున్నారు మేం ఎన్నటికి బాబ్రీ మసీదు ధ్వంసం చేసిన బిజెపిని క్షమించం అంటూ మీరు ఆర్ఎస్ఎస్‌తో ప్రయాణించి కాంగ్రెస్‌లో చేరిన మీరు రేపు ఎక్కడ వుంటారో అని అన్నారు.

నాదేళ్ళతో ఎంఐఎం ప్రయాణం మొదలు కొని ఎన్టీఆర్, కాంగ్రెస్ దోస్తి, చంద్రబాబుదోస్తి ఇప్పుడు కెటిఆర్ కెసిఆర్ దోస్తిపై చర్చిద్దాంఅని అన్నారు.కాంగ్రెస్ మమ్మల్ని అణిచివేసే ప్రయత్నం చేస్తోంది. మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి జైల్‌లో పెట్టినా భయపడలేదు. మేం బతికుండగా బిజెపితో పనిచేయం సింఎ రేవంత్‌కు చాలెంజ్ అన్నారు.సభలో గందరగోళం నెలకొంది. వెల్‌లోకి ఐఎంఐ సభ్యులు చేరి నిరసన తెలిపారు.

# తొలిరోజే ఆస్ట్రేలియా ఆలౌట్

## 219 పరుగులకే కుప్పకూలిన కంగారూ జట్టు

## ఏకైక టెస్టులో పట్టుబిగిస్తున్న భారత్ మహిళా టీమ్




**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** సొంత గడ్డపై భారత మహిళల క్రికెట్ జట్టు తిరుగు లేని ఆధిపత్యం చెలాయిస్తోంది. ఇంగ్లండ్‌ను 347 పరుగులతో చిత్తు చేసిన హర్మనప్రీత్ కౌర్ సేన ఆస్ట్రేలియాను హడలెత్తిస్తోంది. భారత్ బౌలర్లు మరోసారి తమ తడాఖా చూపించారు. వస్త్రాకర్, స్నేహ్ రానా దెబ్బకు ఆస్ట్రేలియా జట్టు 219 పరుగులకే కుప్పకూలింది.

ముంబైలోని వాంఖడే స్టేడియంలో గురువారం నుండి జరుగుతున్న ఏకైక టెస్టులో టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న ఆస్ట్రేలియా ఆది నుండి తడబడింది. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ ఫోబె లిచ్‌ఫీల్డ్ రనౌటయ్యింది. ఆ తర్వాత ఓవర్లోనే డేంజరస్ ఎలిసా పెర్రీ 4 పరుగులతో పూజా వస్త్రాకర్ వెనక్కి పంపింది. బేత్ మూనీని 40 పరుగులు, సదర్‌లాండ్ 16 పరుగులతో ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు. కానీ వరుస విరామాల్లో భారత్ బౌలర్లు వికెట్లు తీస్తూ కంగారూలను ఒత్తిడిలోకి నెట్టారు.

వస్త్రాకర్ 4, స్నేహ్ రానా 3 వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బ తీశారు. దాంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 219 పరుగులకే ఆల్ ఔట్ అయింది. ఆ తర్వాత ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ వికెట్ కోల్పోకుండా పరుగులు చేసింది. ఓపెనర్లు షెఫాలీ వర్మ 59 బంతుల్లో 40 పరుగులు, 8 ఫోర్లతో జెస్సీ జాన్సన్ చేతిలో ఎల్‌బిడబ్ల్యు అయింది. ఇక స్మృతి మందానా 49 బంతుల్లో 43 పరుగులు, 8 ఫోర్లతోను, స్నేహ్ రాణా 8 బంతుల్లో 4 పరుగులు, ఒక ఫోర్ కొట్టి ధాటిగా ఆడుతున్నారు. తొలి ఇన్నింగ్‌లో భారత్ ఇంకా 121 పరుగులు వెనకబడి ఉంది.

# నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్

## విద్యుత్ శాఖను అప్పల నుంచి బయటకి తీసుకురావడానికి ప్రయత్నిస్తాం

## శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో క్వాలిటీ పవర్‌ను నిరంతరాయంగా అన్ని వర్గాల వారికి అందిస్తామని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రకటించారు. గురువారం శాసనసభలో విద్యుత్ శాఖపై స్వలకాలిక చర్చ జరిగింది. చర్చకు ఉప ముఖ్యమంత్రి భట్టి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని భట్టి మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 5661 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉండగా.. ఇప్పుడు 15,523 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికే రాష్ట్రానికి ఉన్న డిమాండ్ కన్నా 2.7 శాతం అదనంగా విద్యుత్ ఉత్పత్తికి అవకాశాలను కల్పించామని చెప్పిన భట్టి విక్రమార్క.. ఇపుడున్న డిమాండ్ మేరకు బీఆర్ఎస్ కూడా అలాగే చేసి ఉంటే 38వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టి ఉండాల్సి ఉండేనని కానీ అలా చేయలేదని గుర్తు చేశారు. యాదాద్రి ప్రాజెక్టు నుంచి ఇంకా విద్యుత్ ఉత్పత్తి అందుబాటులోకి రాలేదని.. అలాగే భద్రాద్రి ప్రాజెక్టు పూర్తి కాలేదన్నారు. వివిధ సంస్థలకు రూ. 32,497 కోట్ల బకాయిలను చెల్లించాల్సి ఉందన్నారు. బకాయిలు, అప్పులు కలిపితే రూ. లక్ష కోట్లకుపైగా అప్పుగా ఉన్నట్టు అవుతుందన్నారు. రాష్ట్రం ఏర్పడినపుడు తెలంగాణలో 19.3 లక్షల మోటార్లు ఉండగా.. రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పుడు 28 లక్షలకు చేరిందన్నారు. రాష్ట్రంలో నీటి లభ్యత ఉంటే రాష్ట్రం ఏర్పడిన తరువాత అదనంగా 10 లక్షల మోటార్లను రైతులు ఎందుకు వేసుకోవాల్సి వచ్చిందని ప్రశ్నించారు. వ్యవసాయ వినియోగానికి 1.7 రెట్లు అదనంగా విద్యుత్ పెరిగిందన్నారు. విద్యుత్ శాఖలో పెరిగిన అప్పులతోపాటు.. ఆస్తులు మైనస్ 37 శాతం అని ప్రకటించారని భట్టీ విక్రమార్క సభలో ప్రకటించారు. ప్రస్తుతం రూ. 81,560 కోట్ల అప్పు ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి క్వాలిటీ పవర్‌ను నిరంతరాయంగా అందిస్తామన్నారు. రాష్ట్రాన్ని అప్పుల నుంచి బయటికీ తీసుకొస్తామన్నారు. అయితే కొత్తగా గ్రీన్ పవర్ వైపు అడుగులు వేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు.

# శివానంద అవార్డులు ప్రతిభకు ప్రోత్సాహమే

## సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్

## సనాతన ధర్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవార్డులు ప్రదానం



**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 21, ప్రభాతవార్త :** సనాతన ధర్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివానంద ఎమినెంట్ సిటిజన్ అవార్డులు అందించడం వివిధ రంగాల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమేనని, సుప్రీమ్ కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్ అన్నారు.సనాతన ధర్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం సికిందరాబాద్ తివోలి గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సుప్రీమ్ కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని శివానంద ఎమినెంట్ సిటిజన్ అవార్డుతో ఘనంగా సత్కరిం చింది. దేశ విదేశాల్లో ఎంతో పేరు గడించి ఎన్నో అవార్డులు, సత్కారాలు, సన్మా నాలు పొందిన ప్రముఖ సైద్దాంతిక వేత్త, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో విశిష్ట అధ్యాపకులు డా.ముతుకుమల్లి విద్యాసాగర్, వైద్యరంగంలో ఎనలేని కీర్తి గడించి,ఆధునిక వైద్యం ద్వారా ఎంతో మందికి తీవ్రమైన గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కల్గిస్తున్న గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ పద్మభూషన్ డా.డి.నాగేశ్వరరెడ్డి లకు ముఖ్య అతిధి జస్టిస్ రామసుబ్రమణియన్ చేతుల మీదుగా శివానంద ఎమినెంట్ సిటిజెన్ అవార్డు,నగదు పారితోషికం, జ్ఞాపిక, ప్రశం సాపత్రం బహుకరించి ఘనంగా సత్కరిం చారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి వ్యక్తులను తాను సన్మానించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు.శివానంద మూర్తి ఆశయాలను ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను అభినందించారు. అనంతరం సన్మాన గ్రహీతలు తమ స్పందనను తెలియజేస్తూ తమ వృత్తులలోని అనుభవాలను ,సాధించిన విజయాలను,ఆసక్తికర సంఘటనలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా చెన్నైకి చెందిన సంగీత కళాకారులు శ్రీమతి రామనాధ కుమారి,శ్రేయా రామనాధం బృందం చేసిన భార సంగీత విభావరి అందరిని అలరించింది.

# సింగరేణిలో 10యేళ్లల్లో రూ. 50వేల కోట్ల అవినీతి

## శాసనసభలో సిపిఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు గత 10 సంవత్సరాల కాలంలో సింగరేణి సంస్థలో భారీ అవినీతి చోటు చేసుకుందని.. ప్రభుత్వం విద్యుత్ శాఖపై నిర్వహించే జ్యుడిషియల్ విచారణలో ఈ అంశాన్ని కూడా చేర్చాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో డిమాండ్ చేశారు. గురువారం అసెంబ్లీలో విద్యుత్ అంశంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. చర్చలో సీపీఐ తరపున కూనంనేని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి సింగరేణికి ఒక్కడే 9 సంవత్సరాల పాటు సీఎండీగా కొనసాగారని అన్నారు. ఈ కాలంలో సుమారు రూ.50 వేల కోట్ల అవినీతి జరిగిందని.. దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌పై కేసు నమోదు

## స్నేహితులతో కలసి తనపై దాడి చేశాడని రియల్టర్ ఫిర్యాదు

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 21, ప్రభాతవార్త:** తనపై దాడిచేశారంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ మరియు అతని స్నేహితులు రామకృష్ణ, షమీర్‌లపై చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. చిక్కడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గతంలో కొద్ది కాలం చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో డీఐగా విధులు నిర్వహించి, ప్రస్తుతం వెయిటింగ్ (వీఆర్)లో ఉన్న ప్రసాద్ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం తన స్నేహితుడైన రాజు అనే వ్యక్తికి డబ్బులు ఇచ్చాడు. కంపెనీ రిజిస్ట్రేషన్‌లో తన అన్న పేరు పెట్టాలని రాజుకు ప్రసాద్ సూచించాడు. అయినప్పటికీ ప్రసాద్ అన్న పేరు పెట్టకుండా వేరే వారి పేరు రిజిస్ట్రేషన్‌లో పెట్టటంతో కోపం వచ్చిన ప్రసాద్ తన డబ్బులు తిరిగి ఇవ్వాలని రాజును అడిగాడు. ప్రసాద్ ఈసీఐఎల్‌లో ఉన్న రాజును తన స్నేహితులతో కలసి చితకబాదాడు. తనపై ప్రసాద్ ఇద్దరు స్నేహితులతో కలసి దాడి చేశాడంటూ రాజు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

# నేడు భద్రాద్రి రాముడి తెప్పోత్సవం

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎఎస్పీ

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఈ నెల 13వ తారీఖు నుండి అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. కాగా ఈ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రథమ ప్రధాన ఘట్టమైన తెప్పోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరగనుంది. శుక్రవారం సూర్యస్తమం వేళ స్వామి వారు గౌతమీ నదిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్పపై విహరించనున్నారు. ఈ నేపథ్యంలో దేవస్థాన అధికారులు గురువారానికి ప్రత్యేక తెప్పను అలంకరించి సిద్ధం చేశారు. శ్రీస్వామి వారు విహరించేందుకు గోదావరిలో ట్రయన్ రన్‌ను సైతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు. భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలైన తెప్పోత్సవం ఉత్తరద్వార దర్శనంలకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. దేవాదాయ శాఖ, గ్రామపంచాయతీ,



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఇఒ, ఆర్డీఒ, ఎఎస్పీ తదితరులు

ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లును పూర్తి చేశారు. డిజెంబర్ 22వ తేదీన శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం సందర్భంగా గోదావరి నదీ తీరాన హంస వాహనాన్ని సిద్ధం చేశారు. అలాగే డిశంబర్ 23వ తేదీన ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# రూ. 500కే గ్యాస్ సిలిండర్ పంపిణీపై ఆదేశాలు రాలేదు

## ఎల్పీజి డీలర్స్ నేత అశోక్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన రూ.500 కే గ్యాస్ సిలిండర్ పై ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు రాలేదని గ్రేటర్ హైదరాబాద్ ఎల్పీజీ డీలర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయితీకి సంబంధించిన నిబంధనలు ప్రభుత్వం ఇంకా రూపొందించలేదని స్పష్టంచేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కేవైసీ ఆప్‌డేట్ జరుగుతోందని ఆయన తెలియజేశారు. కేవైసీ అప్‌డేట్ చేసిన వారికే రూ .500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వస్తుందని జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు.

# సాంకేతిక సమస్యతో రైళ్లకు అంతరాయం



రైల్వేట్రాక్ వద్ద సాంకేతిక సమస్యను సరిదిద్దుతున్న సిబ్బంది

**హైదరాబాద (నాంపల్లి), డిసెంబరు 21, ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే సికిందరాబాద్ మహబూబ్‌నగర్ సెక్టారులోని మలక్‌పేట రైల్వేట్రాక్ వద్ద సాంకేతిక సమస్య తలెత్తడంతో పలురైళ్లు నిలిచిపోయాయి. దీంతో కాచిగూడ రైల్వేస్టేషన్ నుండి వెళ్లే పలు రైళ్లకు అంతరాయం ఏర్పాడి గంటల తరబడి ప్రయాణీకులు తామెక్కవలసిన రైళ్ల కోసం కాచిగూడ స్టేషన్‌లో పడిగాపులు కాస్తున్నారు. అయితే మలక్‌పేట ఏర్పడ్డ సాంకేతిక సమస్యను సరిచేస్తున్నట్లు సంబంధిత రైల్వే అధికారులు తెలుపుతూ మారికాసేపట్లో తిరిగి రైళ్ల ప్రారంభమవుతాయని వారు పేర్కొన్నారు.

# సింగరేణిలో స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు

## సీఎం ఆదేశాలతో సంస్థ యాజమాన్యం నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌లో 80 శాతం మేర ఉద్యోగాలను స్థానికుల నుండే భర్తీ చేయాలని ఆ సంస్థ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ అసెంబీన లెన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సింగరేణిలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని సీఎం ఆదేశించారు.

# మళ్లీ ఫలితాలు ఇవ్వాలన్న హైకోర్టు తీర్పును అమలుచేయండి

## పోలీస్ ఉద్యోగాల భర్తీలో జీవో నెం.46పై

## సిఎం రేవంత్‌ను కలిసిన ఉత్తమ్, నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 21:** పోలీస్ ఉద్యోగాల భర్తీలో జీవో నెం.46పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు వినతిపత్రం సమర్పించారు. జీవో నుంచి కోడ్ నెం.24 టిఎస్ఎస్‌పి(5000) మినహాయించాలని కోరారు. అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో సిఎం రేవంత్‌రెడ్డిని కలలాఇసి స్థానిక నిరుద్యోగుల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సిడి1,సిడి2 ప్రకారం ఫలితాలు ప్రకటించి మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. తప్పుడు ప్రశ్నలను తొలగించి మళ్లీ ఫలితాలు ఇవ్వాలన్న హైకోర్టు తీర్పును అమలు జరిగేలా చూడాలన్నారు. చాలా జిల్లాల్లో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లాల్లోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సంతకం చేసిన లేఖను ముఖ్యమంత్రికి అందించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

**చొప్పదండి, ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో విషదచ్ఛాయలు చోటు చేసుకున్నాయి ఈమేరకు మల్లాపూర్‌గ్రామానికి చెందిన కూతురు నాగేష్ (21), పడిదం హరిష్ (19) ఇద్దరు యువకులు మల్లాపూర్ నుండి కరీంనగం ¨వెళ్తుండగా చొప్పదండి పట్టణ శివారులో ఉన్న సిద్దార్థ ఉన్నత పాఠశాల సమీపంలో ప్రధాన రహదారిపై కరీంనగర్ నుండి ధర్మారం వైపు వెళ్తున్న క్రెటా కారు అతి వేగంగా వచ్చి పల్సర్ పై వస్తున్న కూతురు నాగేష్, పడిదం హరిష్‌లకు డీకొట్టడంతో వారు వాహనంపై నుంచి ఎగిరిపడి అక్కడికక్కడే మృతిచెందినట్లు సమాచారం. కారు నడుపుతున్న వ్యక్తి ఎం.డి. గౌస్ అదిలాబాద్‌కు చెందినవాడని బస్సును ఒవర్‌టెక్ చేసే క్రమంలో రంగురూట్‌లో వచ్చి మృతుల పల్సర్ బైక్‌ను డీకొట్టినట్లు తెలుస్తుంది. కూతురు నాగేష్ బైక్ నడుపుతుండగా పడిదం హరిష్ వేనుకాల కూర్చు న్నారు.వీరిద్దరు ఎగిరిదూరంగా పడ డంతో ఇద్దరు యువకులు మృతి చెందారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేద్దాం

## నగరంలోని బిఆర్ఎస్ కార్పొరేటర్లతో కెటిఆర్ సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 21:** హైదరాబాద్‌లో బిఆర్ఎస్‌కు అపూర్వ విజయం అందించడంలో కీలక పాత్ర వహించిన పార్టీ కార్పొరేటర్లకు, పార్టీ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ధన్యవాదాలు తెలిపారు. గురువారంనాడు పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో కార్పొరేటర్లతో కెటిఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో బిఆర్ఎస్ పటిష్టంగా ఉన్నదని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లోనూ గులాబీ జెండాను ఎగిరేసేందుకు అందరము కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాల నుంచి నిరాశ పడకుండా ప్రజల తరఫున ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని కెటిఆర్ తెలిపారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోనూ హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిందని అయితే, హామీలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువస్తామని కెటిఆర్ అన్నారు. జిహెచ్ఎంసీలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ నగర అభివృద్ధి కోసం ఎప్పటిలానే నిరంతరంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా కెటిఆర్ తెలిపారు. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసమే పనిచేసే పార్టీ భారత రాష్ట్ర సమితి అని కెటిఆర్ అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులంతా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

# యుఎస్‌లో బిగ్ రికార్డు క్రియేట్!

రెబల్‌స్టార్ ప్రభాస్ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ సలార్ శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈచిత్రానికి యుఎస్‌లో కూడ భారీ డిమాండ్ ఏర్పడింది. కేవలం ప్రీసేల్స్‌తోనే సినిమా రికార్డు క్రియేట్ చేయటం జరిగింది. ఇప్పటి వరకు 70 వేలకు పైగా టికెట్లు బుక్



అయ్యాయని మేకర్స్ తెలిపారు. 1.81 మిలియన్ డాలర్ల వసూళ్లను రాబట్టటం జరిగింది. ఇది 2023లో ఏ భారతీయ చిత్రానికి అయినా అత్యధికం అని అంటున్నారు. ఈక్రేజీ మూవీ డే 1 ఎలాంటి రికార్డులు క్రియేట్‌చేస్తుందో అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పృధ్వీరాజ్, జగపతిబాబు, శ్రియారెడ్డి తదితరులు నటిస్తున్నారు.

# బాణాసంచాలతో ఫ్యాన్స్ హంగామా.

బాలీవుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్, సక్సెస్‌ఫుల్ రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం డంకీ.. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం గురువారం రోజున గ్రాండ్‌గా విడుదలైంది.. తొలిసారి షారూక్, రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కావటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి.. .ఈమూవీ ఫస్ట్ డే ఫస్ట్‌షోను ముంబైలోని సింగిల్ స్క్రీన్ థియేటర్ గైటీ



గెలాక్సీలో ఉదయం 5.55 గంటలకు ప్రారంభించారు. థియేటర్ ముందు షారూక్ ఖాన్ భారీ కటౌట్ ఏర్పాటు చేశారు. తొలి ఆట కావటంతో డోలు, బాణాసంచాలతో వచ్చిన అభిమానులు ప్రేక్షకులు సందడిచేశారు.. థియేటర్‌లో ఓపండుగ వాతావరణ నెలకొంది.. దీనికి సంబంధించిన వీడియోను అభిమానులు సోషల్‌మీడియాలో షేర్ చేశారు.. . థియేటర్ బయట అభిమానులు డ్యాన్సులు చేశారు.

# 'ఊరుపేరు భైరవ కోన' రిలీజ్ డేట్

హీరో సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్ రెండోసారి కలిసి చేస్తున్న ఫాంటసీ అడ్వెంచర్ ఊరు పేరు భైరవ కోన.. వచ్చే ఏడాది విడుదల కానున్న క్రేజీ మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో ఇదొకటి... హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మించారు. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు... బాలాజీ గుత్తా సహనిర్మాతా వ్యవహరిస్తునాననరు. ఈసినిమా విడుదల తేదీని మేకర్స్ గురువారం తెలిపారు.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 9న విడుదల



చేస్తున్నట్టు తెలిపారు.. ఈసందర్భంగా రిలీజ్ డేట్ పోస్టర్‌లో సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకుని కన్పించిన యాక్షన్ సీక్వెన్స్ చాలా క్యూరియాసిటీని పెంచింది.. రెండు నెలల్లో సినిమా రాబోతోంది కాబట్టి మేకర్స్ త్వరలో ప్రమోషన్స్‌ను ముమ్మరం చేయనున్నారు.. ప్రస్తుతం చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఈచిత్రం సూపర్ నాచురల్ ఎలిమెంట్స్‌తో రాబోతోంది.. శేఖర్ చంద్ర సంగీతం అందించారు.. వర్ష బొల్లమ్మ, కావ్యా థాపర్ హీరోయిన్లుగా నటించారు.

# 'యానిమల్' అన్‌లిమిటెడ్ ట్రీట్?!

తాజాగా సంచలనం రేపిన చిత్రం 'యానిమల్'... ఈచిత్రం బాక్సాఫీసు వద్ద దాదాపు 830 కోట్లు వసూలుచేసింది. ఇప్పటికే మూడు వారాల రన్‌ను అందుకున్న యానిమల్ షోలు చాలా నగరాల్లో ఇప్పటికే తగ్గాయి.. ఈ నేపథ్యలోనే సందీప్ రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో యానిమల్ ఫార్క్ (పార్ట్2) గురించి ఆసక్తికర వ్యాఖ్యలుచేవారు. యానిమల్ పార్ట్ 2 మాత్రమే కాకుండా



యానిమల్ పార్ట్ 3 కోసం ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.. యానిమల్ కథాంశంలో ఎన్నో ఆసక్తికర విషయాలున్నాయి.. ఇది పంజాబీ కుటుంబానికి చెందిన ఉక్కు వ్యాపారి కథ.. ఉక్కు దిగ్గజ కంపెనీని అంతంచేయాలని చూసేది అన్నదమ్ములు, వారి పిల్లలు మాత్రమే. అందువల్ల ఈ కథలో వైరానికి రివెంజ్ తీర్చుకోవటానికి స్కోప్ ఉంది.. భారీ మెలోడ్రామాకు ఆస్కారం ఉంది.. ఇందులోనే యాక్షన్ పగలు, ప్రతీకారాలు ఉంటాయి. ఇదే కీ పాయింట్ ఆధారంగా సందీప్ వంగా తనదైన శైలిలో యానిమల్‌ను ఫ్రాంచైజీగా మార్చి బాక్సాఫీసు వదనద కాసులు కురిపించాలని ప్రణాళికలురూపొందించారు. పార్ట్‌లో మరింత హింస, రక్తపాత తప్పదని ఆడియెన్స్‌కు అర్ధమైంది.. పార్ట్2లోమరింతగా యాక్షన్ ఎపిసోడ్స్‌తో రక్తికట్టించనుందని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# మిల్కీబ్యూటీ మోజు

సౌత్‌లో స్టార్‌భామ తమన్నా తన హవాను కొనసాగిస్తూనే ఉంది.. 2005లో శ్రీ అనే సినిమాతో ఆమె పరిచయం అయ్యింది.. అందివచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ తిరుగు లేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుంది.. తెలుగులో దాదాపు అందరి హీరోలతో నటించింది... కెరీర్ స్టార్ట్‌చేసి 18ఏళ్లు అయినా ఇప్పటికీ అదేక్రేజ్‌తో సినిమాలుచేస్తూనే ఉంది.. ఈ విధంగా లాంగ్ కెరీర్‌తో మంచి రెమ్యూనరేషన్ తీసుకోవటమే కాకుండా వాణిజ్య ప్రకటనలు కూడా చేస్తోంది.. అంతేకాకు పలుసినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో చిందాడి ఎనలేని క్రేజ్ తెచ్చుకుది.. ఇక 2018 ఐపిఎల్ స్టార్టింగ్ ఈవెంట్‌లో కూడ అమ్మడు సందడి చేసింది.. ప్రముఖ వాణిజ్య ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేస్తోంది. ఇదిలా ఉంటేఅమ్మడికి కార్లు అంటే తెగ ఇష్టమట. అందుకే ఆమెవద్ద 3,4 మోడల్స్ కార్లు ఉంటాయి.. తాజాగా ఆమె గురువారం తన పుట్టినరోజు వేడుకను జరుపుకుంది.

# 'డెవిల్' సెన్సార్ కంప్లీట్: 29న రిలీజ్

డిఫరెంట్ చిత్రాలను చేస్తూ హీరోగా తనదైన ఇమేజ్‌ను సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్‌రామ్.. తాజా చిత్రం డెవిల్.. సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేకన నామా దర్శక,నిర్మాతగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. డిసెంబర్ 29న సినిమా ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. రీసెంట్‌గా విడుదలైన ట్రైలర్‌కు అనుహ్యా స్పందన వచ్చింది.. పీరియాడిక్ జోనర్‌లో రిలీజ్ అవుతున్న ఈచిత్రం ఆడియెన్స్‌కు ఓ సరికొత్త సినిమాటిక్ అనుభూతిని ఇవ్వనుంది.. తాజాగా ఈచిత్రం సెన్సాన్ పనులు ముగించుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. డెవిల్ సినిమాపై పాజిటివ్ టాక్ రావటంతో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.. కళ్యాణ 'రామ్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్ లు ప్రేక్షకులను మెప్పించనున్నాయి.. దీంతోపాటు డ్రామా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్



ఆడియెన్స్‌ను అలరించ నున్నాయి... తెలుగులో అద్భుతమైన చిత్రాలనురూపొందించిన అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై డెవిల్ మూవీ రానుంది..


# మాస్ అండ్ యాక్షన్...'రాఘవరెడ్డి'

శివ కంఠనేని , రాశి, నందితా శ్వేత ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం రాఘవరెడ్డి.. స్పేస్ విజన్ నరసింహా రెడ్డి సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బ్యానర్‌పై సంజీవ్ మేగోటి దర్శకత్వంలో కెఎస్ శంకర్‌రావ్, జి.రాంబాబు యాదవ్, ఆర్ వెంకటేశ్వరరావు ఈచిత్రా న్ని నిర్మిస్తున్నారు. విడుదలకు సిద్ధమ వుతున్న ఈచిత్రం ట్రైలర్‌ను గురువారం విడుదల చేశారు.. రాఘవరెడ్డి ట్రైలర్‌ను గమనిస్తే.. పక్కా మాస్ అండ్ కమర్షి యల్ ఫార్మాట్ ఎలిమెంట్స్‌తో తెరకె క్కింది.. సెన్సిబుల్ ఆఫీసర్ అయిన హీరో తప్పు జరిగితే సహించని అతని వ్యక్తిత్వం కారణంగా డ్యూటీ పరంగా పేరు తెచ్చు కుంటాడు. అయితే వ్యక్తిగత జీవితంలో కొన్ని సమస్యలు వస్తాయి.. ఆ సమస్యలేంటో నిజాయితీగా ఉండటం వల్ల తను ఏం పోగొట్టుకున్నాడు? డ్యూటీలో తనెంత సిన్సియర్‌గా ఉంటా డు.. విలన్స్‌ను హీరో ఎలాంటి భరతం పడతాడు.. ఇలాంటి ఎమోషన్స్, యాక్షన్ కథాంశంతో ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. జనవరిలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలుచేస్తున్నారు.



# భారీసెట్‌లో టైటిల్ సాంగ్ షూటింగ్

కింగ్ నాగార్జున అక్కినేని, మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నా సామిరంగ.. షూటింగ్ చివరి దశలో ఉంది.. ఈచిత్రానికి విజయ్ బిన్ని దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం స్టూడియోలో వేసిన భారీసెట్‌లో నా సామిరంగ టైటిల్‌సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు ఆస్కార్ అవార్డు





విజేతలు ఎంఎం కీరవాణి, చంద్రబోస్ సంగీతం, లిరిక్స్ అందిస్తున్నారు. ఈ మాస్ నంబర్‌లో నాగార్జునతోపాటు అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కూడ అలరించనున్నారు.. సినిమాకు పెద్ద ఆకర్షణగా నిలవనున్న ఈపాట చిత్రీకరణలో 300 మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారు. దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. టీజర్‌లో నాగార్జునతో అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ స్క్రీన్ షేర్ చేసుకోవటం అభిమానులకు ఆనందాన్ని కల్గించింది.. టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ముగ్గురిపై పాట థియేటర్లలో అదిరిపోయేలా ఉండనుంది. నాగార్జున సరసన ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూర భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పి స్తున్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది 2024 సంక్రాంతికి రిలీజ్ కానుంది.

# సినిమా గెలుస్తుంది: సాయిధరమ్‌తేజ్

పాజిటివ్ మైండ్‌సెట్‌తో ఉంటే అంతే పాజిటివ్‌గా ఉంటుందని భావించే వ్యక్తుల్లో హీరో సాయిధరమ్‌తేజ్ ఒకరు. ఎల్లప్పుడూ సినిమా గెలవాలని , అందులోతెలుగు సినిమా ఎపుడూ ముందుండాలని కోరుకునే వ్యక్తి ఆయన.. తాజాగా ఆయన సోషల్‌మీడియాలో ఆయన చేసిన ఓ పోస్ట్ వైరల్ అయ్యింది.. అంతేకాదు సినీ ప్రేక్షకులను ఆ పోస్ట్ ఎంతగానో ఆకట్టుకుంటోంది.. తెలుగు సినిమా తన సక్సెస్‌ఫుల్ ప్రయాణంలో నేడు ఉన్నత స్థితికి చేరకుందని, మన తెలుగు సినిమా సలార్ ఇవాళ, షారూక్ ఖాన్ డంకీ, హాలీవుడ్ ఫిలిం ఆక్వామెన్‌తో సరిసమానమైన క్రేజ్‌తో రిలీజ్‌అవ్వటం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందనాననరు.. మూడు అగ్ర సినీ పరిశ్ర మలు ఒకే సమయాన ప్రేక్షకులకు అద్భుతమైన సిని మాటిక్ అనుభూతిని ఇవ్వ టానికి సిద్ధం కావటం గొప్ప విషయం అన్నారు. అన్నింటి కంటే ఈ రోరజు సినిమా చాలా అగ్రస్థాయిలో ఉన్న ఫీల్ కలుగు తుందని అన్నారు. ఈ అనుభూతి కలగటానికి కారణమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని



# టివి ప్రీమియర్‌కు రెడీ..

టాలీవుడ్ యంగ్ హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా, నేహాశెట్టి హీరోయిన్ నటించినచిత్రం బెదురులంక .. క్లాక్స్ దర్శకత్వం వహించారు.. విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా అలరించింది.. ఈచిత్రం థియేటర్లలో విడుదలైన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.. బాక్సాఫీసు వద్ద కూడ మంచి వసూళ్లు రాబట్టింది.. ఈసినిమా ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి రెడీ అయ్యింది. స్టార్‌మాలో ఈ ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటలకు సినిమా ప్రసారం కానుందని తెలిపారు. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవీంద్ర బెనర్జీ ముప్పనేని నిర్మించారు.. ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు.



# హాయ్ నాన్న...రికార్డు కలెక్షన్లు

నాని హీరోగా మృణాల్‌ఠాకూర్ హీరోయిన్‌గా యువ దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం హాయ్ నాన్న.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ గా రూపొందింది.వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజేందర్‌రెడ్డి తీగల గ్రాండ్‌గా నిర్మించారు.. ఈ మూవీకి హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందించారు.. కీలకపాత్రల్లో నాజర్, జయరామ్,




ప్రియదర్శి, బేబీ కియారా ఖన్నా నటించారు.. రిలీజైన నాటి నుంచే సక్సెస్‌ఫుల్ టాక్‌ను సొంతం చేసుకుంది.. హాయ్ నాన్న మూవీ, మన రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు యుఎస్ఏలో కూడ బాగా కలెక్షన్స్ సొంతం చేసుకుంటోందని తెలిపారు. ఇప్పటికే 1.5 మిలియన్ డాలర్స్ సొంతం చేసుకుంది.. తాజాగా 270 కె డాలర్స్‌ను దక్కించుకుంది..

# 30 లోపే యువ వ్యాపారవేత్తలుగా..

ఆన్‌లైన్‌లో .. బర్రెలమ్మకం, యాప్‌ని నమ్మి సాగు.. వాట్సప్‌లో అమ్మకాలు.. వినడానికి కాస్త కొత్తగా ఉన్నా ఈ ఆలోచనలతోనే కోట్ల వ్యాపారం చేస్తున్నారీ అమ్మాయిలు. 30 ఏళ్లలోపు యువ వ్యాపారవేత్తలుగా హురున్ ఇండియా విడుదల చేసిన జాబితాలోకి చేరి శభాష్ అనిపించుకుంటున్నారు.

**వర్చువల్ సంతతో.... నీతూ యాదవ్,**

ఆన్‌లైన్ పశువుల సంత ఏర్పాటు చేస్తా అని నీతూ అన్నప్పుడు.. నీకేమైనా పిచ్చా.. ఇంత చదువూ చదివి బుర్రెలముతావా' అన్నారంతా. ఆమె మాత్రం తన స్నేహితురాలు కీర్తిజంగ్రాతో కలిసి 'యానిమాల్' యాప్‌తో తమ స్టార్టప్ ప్రయాణాన్ని



మొదలుపెట్టింది. 2019లో మొదలైన ఈ వర్చువల్ సంతలో ఇప్పటివరకూ రూ.2500 కోట్లకు పైగా విలువైన పశువుల అమ్మకాలు జరిగాయి. నీతూది జైపుర్‌కి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న నవల్‌పుర్. కీర్తిది హరియాణాలోని హిసార్. ఇద్దరూ ఐఐటి ఢిల్లీలో చదువుకున్నారు. వేలు జాతి పశువుల్ని కొనాలనుకున్న రైతులే కాదు, అమ్మాలనుకున్నవారూ వీళ్లు రూపొందించిన 'యానిమాల్' యాప్ వేదికగా లావాదేవీలు సాగించొచ్చు. రాజస్థాన్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్‌లలో యానిమాల్ వ్యాపారం విస్తరించింది. ఇప్పటికి 80 లక్షల మందికిపైగా రైతులు 'యానిమాల్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ యాప్‌లో రైతులకు పాల దిగుబడి పెంచుకొనేందుకు సలహాలూ, వాటిని కొనేందుకు కావాల్సిన లోన్లు వంటి వివరాలు కూడా ఉంటాయి. ఈ యాప్ ఉత్తర భారతదేశంలో ఓ విప్లవాన్ని తీసుకొచ్చిందనే చెప్పాలి.

**అన్నదాతకు అండగా... సాయి గోలే,**

ప్రపంచం సాంకేతికత, కృత్రిమ మేధ చుట్టూ పెరుగెడుతోంది. సరికొత్త ఆవిష్కరణలెన్నో పుట్టుకొస్తున్నాయి. ఇవన్నీ అన్నదాతకు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయి అన్న ఆలోచనే నాగ్‌పుర్‌కి చెందిన సాయి గోలేని 'భారత్ అగ్రి'స్టార్టప్ దిశగా నడిపించాయి. మద్రాస్ ఐఐటీలోని తన సహ విద్యార్థి సిద్ధార్థ్‌దైలనీతో కలిసి వ్యవసాయం, సాంకేతిక ఆవిష్కరణలకు మధ్యనున్న దూరాన్ని తగ్గించాలనుకున్నారామె. 2017లో ఈ స్టార్టప్‌ని ప్రారంభించారు.



అయిదు భాషల్లో అందుబాటులోకి తెచ్చిన ఈ యాప్ అన్నదాతలకు భూమి, నీరు, వాతావరణ పరిస్థితులకు సంబంధించిన సమాచారం, సలహాలను ఇస్తుంది. ప్రతి రైతుకీ వారివారి భౌగోళిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని కస్టమైజేషన్ విధానంలో క్రాప్ క్యాలెండర్‌నీ ఏర్పాటు చేశారు. పదిలక్షల మంది రైతులకు చేరువైన ఈ యాప్ సాయంతో.. సాయిల్, వాటర్ టెస్టింగ్ వంటివాటిపై అవగాహన తెచ్చి రైతుల్లో చైతన్యం తీసుకొస్తోంది సాయిగోలే.

**సోనాక్షి నథాని .. బికాయి**

నూతన సాంకేతిక ఆవిష్కరణలతో వ్యాపార సంస్థలను బలోపేతం చేయాలనీ, వినూత్న మార్గాల్లో వినియోగదారులకు చేరువ కావాలన్న లక్ష్యంతో బికాయి యాప్‌ని తన స్నేహితుడు అశుతోష్ సింగ్లాతో కలిసి ప్రారంభించింది. సోనాక్షి. ట్రిపుల్‌ఐటి హైదరాబాద్‌లో



ఇంజినీరింగ్‌పూర్తి చేసిన ఈమె.. బికాయి సాయంతో వ్యాపారుల వాట్సప్‌లో ఈ-స్టోర్‌ని ఏర్పాటు చేసి, ఉత్పత్తుల ప్రదర్శనకు కావాల్సిన తోడ్పాటును అందిస్తోంది. ఐదులక్షలకు పైగా డౌన్‌లోడ్‌లతో లక్షకు పైగా ఈ-స్టోర్ల నిర్వహణతో దూసుకుపోతోంది సంస్థ.

**ఎఐతో మార్కెటింగ్,, వృశాలీ ప్రసాదే**

కృత్రిమమేధ సాయంతో వ్యాపార సంస్థలకు వినూత్నమైన మార్కెటింగ్ నైపుణ్యాలని అందించే సంస్థ పిక్సిస్. దీన్ని వృశాలీ ప్రసాదే ప్రారంభించింది. కాలేజీలో చదువుతున్నప్పుడే వృశాలి టెక్నాలజీపై ఆసక్తి పెంచుకుంది. ఈసిజి/ఈకెజి పరికరాల అభివృద్ధి విషయంలోనూ వృశాలికి ఐదు పేటెంట్లు ఉన్నాయి. ఈమె అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి కూడా.



**ఆటలతో అభివృద్ధి ...**

**దేవాన్షి కేజ్రీవాల్**

ముంబయికి చెందిన దేవాన్షి కేజ్రీవాల్ స్కిల్ మాటిక్స్ కంపెనీకి కో ఫౌండర్‌గా పనిచేస్తోంది. ఈ సంస్థను 2017లో ధ్వనిల్ షేత్‌తో కలిసిప్రాకంభించిందీమె. పిల్లలకు అవసరమైన ఎడ్యుకేషన్ ఉత్పత్తులు, క్రీడా వస్తువుల్నీ రూపొందిస్తుంది సంస్థ వీటితో 3-9 ఏళ్ల వయసుగల చిన్నారులు తమ శారీరక, మానసిక ఎదుగుదలకి అవసరమైన కీలక నైపుణ్యాలను ఒంటపట్టించుకుంటారు. ఈ ఉత్పత్తులు 15 దేశాల్లో అందుబాటులో ఉన్నాయి. దేవాన్షి న్యూయార్క్ యూనివర్సిటీకి చెందిన లియోనార్డ్ ఎన్. స్టెర్న్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి బ్యాచిలర్స్ డిగ్రీ తీసుకుంది. ❑



# 6వ పాశురం

పుళ్ళుం శిలమ్బినగాణ్, పుళ్లరైయన్
కోయిల్,
వెళ్లై విళిశజ్గిన్, పేరరవం కేట్టిలైయో?
పిళ్లాయ్!ఎఱున్దిరాయ్, పేయ్‌ములై
నంజుణ్డు
కళ్ళచ్చగడం, కలక్కఱియక్కాలోచ్చి
వెళ్ళత్తరవిల్, తుయిలమర్‌న్ద విత్తినై
ఉళ్ళత్తుక్కొణ్డు, మునివర్ గళుం
యోగిగళుమ్

## తిరుప్పావై

ఉళ్ళం పుగున్దు, కుళిరిన్దేలో రెమ్బావాయ్॥

ఆరవపాట

పక్షులన్ని లేచి పరమేశు కీర్తించె
వెండి శంఖాల ధ్వనులు గుడి నుండి వినిపించె
బధిరురాలవేమి? బయటరావేమి?
దేవతార్చన వేళ, ఇంత జాగేమి?
పాల్కడలిపైన పవళించు స్వామి
పాల్‌గారు బాలుడై పడతి పూతనన్ చంపె
శేషతల్పముపైన శయనించు స్వామి
శకటాసురుని, వేయి శకలములు చేసె
మునులు, పెద్దలు, ఋషులు ముగ్ధులై పాడ
మదన గోపుని లీలలు మామదిని కుదిపె




**భావం:** తెలతెలవారుతున్నది. ఆహారము కొరకు కలకలా రావముతో పక్షులు బయల్దేరినవి. అది గరుడవాహనుని ఆలయం. అందులో నుండి పెద్దదైన శబ్దముతో తెల్లని శంఖు మ్రోగుచున్నది. పూతన స్తనములోని విషము ఆరగించినవాడు, కృత్రిమ శకటమును తన కాలుతో నుగ్గు చేసినవాడు, జగత్కారకుడు, శేషశయ్యపై యోగనిద్రలో ఉన్నవారు. అటువంటి విష్ణుదేవుని ధ్యానిస్తూ మునులు హరిహరియని పెద్దశబ్దముతో నామసంకీర్తన చేస్తున్నారు. మేము వింటున్నాము. నీకు వినరావటం లేదా? అని గోపికలు తన తోటి గోపికను మేలుకొలుపుతున్నారు.

**ఫలం:** భక్తులతో కలిసే భాగ్యం లభిస్తుంది. ❑

# చిటికెలో శుభ్రం !



అసలే చలికాలం. స్వెట్టర్లు, ఉన్ని దుప్పట్లు వాడుతుంటాం. వాటిపైకి దుమ్ము చేరడం.. కొద్దిరోజులకే దారపు పోగులు బయటికి రావడం మామూలే. అస్తమానం ఉతకలేం. ఆ పోగులు తీయడమూ ఇబ్బందే. ఈ చిన్న 'జెల్ లింట్ రోలర్‌ని తెచ్చుకోండి. దీనిని దుస్తుల మీద రుద్దితే చాలు చిటికెలో శుభ్రం అవుతాయి. వాడిని తర్వాత నీటితో కడిగి, తిరిగి వాడుకోవచ్చు. చేతిలో ఇమిడిపోయే ఈ పరికరాన్ని తీసుకెళడమూ సులువే. ❑



# మెదడుకు ఒమేగా - 3

**మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజన్ స్థాయిలు తగ్గుతున్నప్పుడు ఎముకలకు కావాల్సిన ఖనిజ సాంద్రతను ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. తాజాగా చేపట్టిన ఓ అధ్యయనం ఒమేగా-3 ఫాటీయాసిడ్స్ మహిళల్లో జ్ఞాపక శక్తిని**



పెంచడంతోపాటు మెదడు సృజనాత్మకంగా, విశ్లేషణాత్మకంగా పని చేసేలా దోహద పడుతుందని చెప్పింది. ఈ అధ్యయనం.. ఇంకా ఏం చెప్పిందంటే.. మెదడులో రక్తప్రసరణను మెరుగుపరచడం ద్వారా జ్ఞాపకశక్తి తగ్గకుండా ఒమేగా 3 కాపాడుతుంది. దీంతో వృద్ధాప్యంలో అల్జీమర్ వంటి వ్యాధులు దరికి చేరవు. జ్ఞాపకశక్తికి సంబంధించి మెదడుపైన అర్ధ చంద్రాకారంలో ఎత్తుగా ఉండే భాగం (హిప్పోకాంపస్) అనుసంధానంగా పని చేస్తుంటుంది. అధ్యయనంలో 46 ఏళ్ల వయసున్న వారి మెదడును పరిశీలించినప్పుడు ఈ ప్రాంతంలో అత్యధికంగా ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్‌ను గుర్తించారు. మధ్య వయసు దాటుతున్నప్పుడు హిప్పోకాంపస్ పరిమాణం తగ్గుతూ వస్తుంది. ఈ సమయంలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారాన్ని తీసుకుంటే ఆ ప్రాంతం శక్తిహీనం కాకుండా పని తీరును మెరుగుపరుస్తుంది. చిన్న విషయాల్నీ జ్ఞాపకం పెట్టుకోగలగడం, ఇతరులను ప్రేమించడం, విజయం సాధించేలా ఉత్సాహంగా ఆలోచించడం వంటి లక్షణాలు కోల్పోకుండా ఉండటానికి, మెదడును ప్రేరేపించడానికి ఫ్యాటీ యాసిడ్స్ దోహదపడతాయి. లేటు వయసులోనూ సమస్యలను తేలికగా పరిష్కరించుకోగల నైపుణ్యం అలవడుతుంది. సాల్మన్ చేప, ఫ్లాక్స్‌సీడ్స్, చియా సీడ్స్, అక్రోట్లు, సోయాబీన్స్, గుడ్లు, పాల ఉత్పత్తులు, ఆకుకూరలు, మొలకలు వంటివి నిత్యం ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలి. రోజూ ఏడు గంటల నిద్ర మెదడుకు ఒత్తిడిని దరి చేరనివ్వదు. ఇవన్నీ మెనోపాజ్‌లో కూడా మెదడు ఆరోగ్యంగా పని చేసేందుకు దోహదం చేస్తాయి. ❑

# అమ్మాయిలూ పరుగెడదామా !

మహిళలు.. వ్యాయామం అంటే మొదట నడకకే ప్రాధాన్యం ఇస్తారు. పరుగు పెట్టమంటే బోలెడు కారణాలు చెబుతారు. ఇందుకోసం గ్రౌండ్‌లోనే కాదు ఇంట్లో ఉన్న చోటే ఉండీ పరుగు తీయొచ్చు. దీనివల్ల బోలెడు ప్రయోజాలు అంటారు వ్యాయామ నిపుణులు.

- మొదట వేగంగా నడవండి. ఆపై పరుగు లాంటి నడకతో మొదలుపెట్టండి. రెండు రోజుల తర్వాత పరుగు వేగం అందుకుంటుంది. దీనివల్ల ఎక్కువ కెలోరీలు ఖర్చయి వేగంగా బరువు తగ్గుతారు. అంతే కాదు, కండరాలూ దృఢంగా మారతాయి.



- రక్తప్రసరణ సమస్యలు, అధికరక్తపోటు, గుండె సమస్యలూ అదుపులోకి వస్తాయి. శరీరం తీరైన ఆకృతి సంతరించుకుంటుంది. ఆరోగ్యకరమైన చర్మం సొంతమవుతుంది.
- కండరాలు దృఢంగా మారడంతోపాటూ, శరీరం కూడా తీరైన ఆకృతిలోకి వస్తుంది. పరుగు వల్ల మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు వచ్చే ప్రమాదం సగానికి తక్కువగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నాయి. ❑

# నేలపై కూర్చోవటం మంచిదే..

తినేటప్పుడూ, టివి చూసేటప్పుడూ కుర్చీల మీదో, మంచాలమీదో కూర్చుని తినేస్తుంటారు. గంటల తరబడి సోఫాలపై వాలిపోతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో వెన్ను, నడుము, తుంటిలో నొప్పి వంటివి తలెత్తుతాయి. అదే సమయంలో నేలమీద కూర్చోవడం వల్ల బోలెడు ప్రయోజనాలూ ఉన్నాయి. అవేంటంటే..

- నేలమీద కూర్చొని తినడం వల్ల.. ముందుకు వంగి తినాల్సి వస్తుంది. అలా చేసే క్రమంలో పొట్ట కండరాలు కదులుంటాయి. దీనివల్ల జీర్ణ ప్రక్రియ సజావుగా సాగడానికి సాయపడే రసాలు విడుదలవుతాయి.
- గంటల తరబడి సోఫాల్లో కూర్చోవద్దు. ఆ అలవాటుని మానుకోలేకపోతుంటే గోడవారగా చాపవేసి కింద కూర్చుని వీపుని నిటారుగా ఉంచి, కాళ్లను చాచండి. దీనివల్ల నడుము కండరాలు బలపడతాయి. తరచూ కింద నుంచి లేవడం, కూర్చోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు తగ్గుతుంది. ఆకలి అదుపులో ఉంటుంది. అలసట, శరీర బలహీనతలూ ఉకరతగ్గుతాయి.
- నేలమీద పద్మాసనంలో కూర్చోవడం వల్ల శరీరంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. నడుము చుట్టూ ఉన్న కండరాల నొప్పి తగ్గుతుంది. ఇలా క్రమం తప్పకుండా చేయటం వల్ల మిమ్మల్ని మీరు దృఢంగా మార్చుకో వచ్చు. ❑



# పనిని పద్ధతిగా చేద్దాం !

ఎంత పనిచేశాం అన్నది ముఖ్యం కాదు.. ఎంత బాగా చేశాం అన్నది ముఖ్యం. మరి ఆఫీసులో, ఇంట్లో గుట్టలుగా పేరుకున్న పనిని పద్ధతిగా, నాణ్యంగా చేయడం ఎలా అని ఎప్పుడైనా ఆలోచించారా? ఆలోచించండి. లేదంటే పనిని ఆస్వాదించడం మానేసి, ఒత్తిడిగా భావిస్తారు.



- ఒకదాని తర్వాత మరొకటి చేసుకుంటూ వెళ్లిపోవడం కాకుండా మీపనిని విభజించుకోండి. అరగంటలోపు పూర్తయ్యేవి చిన్నవి. అంతకన్నా ఎక్కువ సమయం పట్టేవి పెద్దవి. ముందు పెద్దవి చేసేస్తే చిన్నదేముంది. చకచకా చేసుకుంటూ వెళ్లొచ్చు అనిపిస్తుంది కదా! కానీ చిన్నవే తొలుత పూర్తిచేయండి. ఏముందిలే అనుకుంటాం కానీ వీటినే త్వరగా మర్చిపోతాం.
- మన ఆడవాళ్ల పరిస్థితే విచిత్రం. ఆఫీసులో పని చేయాలి. ఇంటి బాధ్యతలనూ ఓ కంట కనిపెట్టుకోవాలి. ఆ రోజు భర్త, పిల్లలకు గుర్తు చేయాల్సినవి ఏమైనా ఉన్నాయా? ఇంట్లో గమనించుకోవల్సిన విషయాలు, పిల్లలు పూర్తిచేయాల్సిన హోంవర్క్‌లు వంటివి ఏమైనా ఉంటే ముందుగానే వాళ్లకో మెసేజ్ పెట్టేయండి. పని మీద నుంచి దృష్టి పక్కకు మళ్లదు.
- ఆఫీసులో కొన్ని మీరే పూర్తి చేయాలి. వాటితోసమస్య ఉండదు. మరికొన్ని ఇతర విభాగాలతో కలిసి చేసేవి ఉంటాయి. ఇలాంటి వాటి విషయంలో వాళ్లతో ఎలా చేయాలన్నది ముందుగానే మాట్లాడండి. ఆఖరి నిమిషంలో హడావుడి, పొరపాట్లకు తావుండదు.
- మర్చిపోతామని జాబితాగా రాసుకుని పెట్టుకోవడం చాలామందికి అలవాటే! మంచిదే కానీ అది కళ్ల ముందు కనిపిస్తోంటే తెలియకుండానే ఒత్తిడి పెరుగుతుందట. కాబట్టి, పక్కన పెట్టేయండి. ❑

# సాబుదానా థాలీ పీట్



**కావలసినవి :** సగ్గు బియ్యం- ఒకటిన్నర కప్పు, బంగాళదుంపలు- రెండు, జీలకర్ర- అర టీస్పూన్, పల్లీలు- నాలుగు టేబుల్ స్పూన్లు, అల్లం-చిన్నముక్క, కొత్తిమీర- ఒక కట్ట, నిమ్మరసం-ఒకటీస్పూన్, పంచదార-ఒకటీస్పూన్, ఉప్పు- తగినంత, నూనె-తగినంత.

**తయారీ విధానం :** సగ్గుబియ్యాన్ని శుభ్రంగా కడిగి రాత్రంతా నానబెట్టుకోవాలి. బంగాళదుంపలను ఉడికించి, పొట్టుతీసి గుజ్జుగా చేసుకోవాలి. పల్లీలను వేయించి పొడి చేసుకోవాలి. ఉదయాన్నే సగ్గుబియ్యంలో నీళ్లన్నీ తీసివేసి బంగాళదుంపల గుజ్జు వేసి కలుపుకోవాలి. జీలకర్ర, పల్లీలపొడి, అల్లం, కొత్తిమీర, పంచదార, నిమ్మరసం, తగినంత ఉప్పువేసి మరోసారికలుపుకోవాలి. స్టవ్‌పై పాన్‌పెట్టి ఒక చెంచా నూనె వేసి పాన్‌పై సమంగా అంటేలా రాయాలి. అర చేతులకు కొద్దిగా నూనె రాసుకుని మిశ్రమాన్ని కొద్దిగా చేతుల్లోకి తీసుకుంటూ థాలీ పీట్‌లు ఒత్తుకోవాలి. వీటిని పాన్‌పై వేసి రెండు వేపులా కాల్చుకోవాలి. పాన్‌పెద్దగా ఉంటే ఒకేసారి రెండు మూడు థాలీ పీట్‌లు వేసి కాల్చుకోవచ్చు. చట్నీ లేదా టొమాటో కెచప్‌తో సర్వ్ చేసుకుంటే చాలా రుచిగా ఉంటాయి. ❑

# ముత్యాల ముగ్గు




16 చుక్కలు
6 వరుసలు
ఇటు అటే వదిలి
6 వరకు



- లక్ష్మీ ప్రసన్న
బి.ఎన్.రెడ్డి నగర్



15 చుక్కలు
8 చుక్కల వరకు మధ్య



ఎ. ప్రసూన్న
హన్మకొండ

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396,
డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :
cheli@vaartha.com

# మళ్లీ భారత్ జోడో యాత్ర చేయాలి

## రాహుల్ గాంధీపై కాంగ్రెస్ ఒత్తిడి

### సిడబ్ల్యుసి సమావేశంలో ప్రత్యేక చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్21:** 2024 లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో జోష్ నింపేందుకు మరోసారి భారత్ జోడో యాత్ర నిర్వహించాలని రాహుల్‌గాంధీని కాంగ్రెస్ కోరింది. గతేడాది సెప్టెంబర్ నెలలో మొదలైన భారత్ జోడో యాత్ర తమిళనాడు కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కొనసాగింది. ఈసారి భారత్ జోడో యాత్రను రెండో దశను తూర్పు నుంచి పడమ వరకు నిర్వహించాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మేరకు మరోసారి యాత్ర నిర్వహించాలని తామంతా రాహుల్ గాంధీని అభ్యర్థించామని కాంగ్రెస్ ఎంపీ కేసి



వేణుగోపాల్ గురువారం తెలిపారు. గురువారం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో జోడో యాత్ర గురించి ప్రత్యేకంగా చర్చించారు. యాత్రపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో లోక్‌సభ ఎన్నికల వ్యూహం, ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఓటమి గురించి చర్చించారు. దీంతో పాటు పార్లమెంట్ నుంచి ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్ గురించి నేతలు మాట్లాడారు. మరో రెండు రోజుల్లో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టో కమిటీని ప్రకటిస్తామని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ తెలిపారు. 76 మంది కీలక నేతలు సిడబ్ల్యుసి సమావేశంలో పాల్గొన్నారని, 4 గంటల పాటు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. పార్లమెంట్ ఘటన, దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సిడబ్ల్యుసీలో పలు తీర్మానాలు చేశామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఏడాది క్రితం తాము మూడో స్థానంలో ఉన్నామని, రాష్ట్రంలో జరిగిన అన్ని ఉప ఎన్నికల్లోనూ ఓడిపోయామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. చత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్,రాజస్తాన్ రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆశించామని కానీ, ఓడిపోయామన్నారు. మూడు రాష్ట్రాల్లో ఓటమి కాంగ్రెస్ పార్టీకి నిరాశ కలిగించిందని, ఎన్నికల ఫలితాల గురించి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు,ఇన్‌చార్జీలు వివరించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాల్లో బలంగా ఉందని, తమ ఓటు శాతం పదిలంగా ఉందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో లోక్‌సభ ఎన్నికలకు వెళ్లడం తమకు ఆందోళన కలిగించడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారిస్తామని, ఆలస్యం చేయకుండా లోక్‌సభ అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. డిసెంబర్ 28న కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నాగ్‌పూర్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఇది గుర్తుండిపోయే కార్యక్రమ అని చెప్పారు. ఐదు నుంచి పది లక్షల మంది ప్రజలు ఈ సభకు హాజరువుతారని తెలిపారు. సెప్టెంబర్ 7,2022న తమిళనాడు కన్యాకుమారి నుంచి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను ప్రారంభించారు. దాదాపుగా 4080 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. జనవరి 2023లో జమ్మూ కాశ్మీర్‌లో ఆ యాత్ర పూర్తయింది. 126 రోజుల పాటు 12 రాష్ట్రాల్లోని 75 జిల్లాల గుండా సుదీర్ఘంగా పాదయాత్ర చేశారు. నిరుద్యోగం,ద్రవ్యోల్బణం గురించి రాహుల్‌గాంధీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.



## టి-20 పాక్ బ్యాటర్

# బాబర్ అగ్రస్థానం

### ర్యాంకింగ్స్‌ను విడుదల చేసిన ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** వన్డే ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ అజామ్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ బ్యాటర్ అజామ్ వన్డేల్లో నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఇటీవల టాప్ పొజిషన్‌కి చేరుకున్న శుభమన్ గిల్ రెండో స్థానానికి పడిపోయాడు. అజామ్ 824 రేటింగ్స్‌తో టాప్ పొజిషన్‌కు చేరుకున్నాడు. టీమ్ ఇండియా యంగ్ బ్యాటర్ శుభమన్ గిల్ 810 రేటింగ్స్‌తో రెండో స్థానానికి పడిపోయాడు. స్టార్‌బ్యాటర్ విరాట్ కోహ్లీ 775 రేటింగ్స్, కెప్టెన్ రోహిత్ శర్మకు 754 రేటింగ్స్‌తో వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. ఇక టీ-20 బౌలింగ్ విభాగంలో ఇంగ్లాండ్ స్పిన్నర్ అదిల్ రషీద్ 715 రేటింగ్స్‌తో రెండు స్థానాలు మెరుగుపర్చుకుని నెంబర్ 1 ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు.



## డోపింగ్‌లో పట్టుబడిన క్రికెటర్లు సస్పెన్షన్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** క్రీడ ఏదైనా క్రీడాకారులు నిషేధిత డ్రగ్స్ వాడటం నిషేధం. అలా వాడినట్లయితే డోపింగ్ పరీక్షల్లో దొరికిపోతారు. సాధారణంగా ఇలాంటి సంఘటనలు క్రికెట్‌లో బహు అరుదుగా ఉంటాయి. అలాంటిది ఇప్పుడు జింబాబ్వే ఆల్ రౌండర్లు వెస్లీ మాధేవెరే, బ్రాండన్ మవుతా డోపింగ్ పరీక్షల్లో పట్టుబడటంతో క్రికెట్ రంగంలో కలవరం మొదలైంది. ఇటీవల జరిగిన డోప్ పరీక్షల్లో వీరిద్దరూ నిషేధిత రిక్రియేషనల్ డ్రగ్ వాడినట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో జింబాబ్వే క్రికెట్ బోర్డు వీరిద్దరిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. డోపింగ్ నిరోధక నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను జింబాబ్వే క్రికెట్ బోర్డు తక్షణమే వీరిద్దరినీ అన్ని క్రికెట్ కార్యాకలాపాల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించింది. విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో త్వరలోనే వీరిద్దరూ క్రమ శిక్షణా కమిటీ ముందు విచారణకు హాజరు కానున్నారు. కాగా ఇటీవల ఐర్లాండ్‌లో జరిగిన వన్డే, టీ-20 సిరీస్‌లో వీరిద్దరూ జట్టులో సభ్యులుగా ఉన్నారు. ఈ నెల 10వ తేదీన ఐర్లాండ్‌తో జరిగిన చివరి టీ-20 సిరీస్ మ్యాచ్‌లో వీరు తుది జట్టులో ఉన్నారు. 23 ఏళ్ల మాధేవెరే జింబాబ్వే తరపున మూడు ఫార్మాట్లలో 98 మ్యాచ్‌లు ఆడాడు. ఇక 26 ఏళ్ల మైతా 12 వన్డేలు, 10 టీ-20లు ఆడాడు.

## భారత్ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షునిగా

# సంజయ్ సింగ్

### 40 ఓట్ల తేడాతో ఓడిన అనితషెరాన్



**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** భారత రెజ్లింగ్ సమాఖ్యకు (డబ్ల్యూఎఫ్ఐ) కొత్త అధ్యక్షునిగా సంజయ్ సింగ్ ఎన్నికయ్యారు. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవికి గురువారం గట్టి పోటీ జరిగింది. ఈ పదవి కోసం 2010 ఢిల్లీ కామన్వెల్త్ గేమ్స్ ఛాంపియన్, కామన్‌వెల్త్ క్రీడల్లో స్వర్ణం సాధించిన రెజ్లర్ అనిత షెరాన్‌కు, యూపీ రెజ్లింగ్ సమాఖ్య ఉపాధ్యక్షుడు సంజయ్ సింగ్‌కు మధ్య హోరా హోరీగా పోరు జరిగింది. అనితకు టాప్ రెజ్లర్లు మద్దతు ఇచ్చారు. అయితే 40 ఓట్ల తేడాతో చివరకు సంజయ్‌దే పై చేయిగా నిలిచింది. 47 ఓట్లలో సంజయ్ సింగ్‌కు 40 ఓట్లు పోలయ్యాయి. సంజయ్ రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్‌కు అనుచరుడిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం సంజయ్ కుమార్ సింగ్ ఉత్తరప్రదేశ్ రెజ్లింగ్ సమాఖ్య ఉపాధ్యక్షునిగా కొనసాగుతున్నారు. 2019 నుండి భారత్ రెజ్లింగ్ సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సంయుక్త కార్యదర్శిగాను బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఇదే ఎన్నికల్లో ఉపాధ్య పదవి కోసం రేసులో ఉన్న మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఓటమి పాలయ్యారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లు, సెక్రటరీ జనరల్, ట్రెజరర్, జాయింట్ సెక్రటరీస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోస్టులకు ఎన్నికలు జరిగాయి. కాగా అధ్యక్షునిగా ఎన్నికైన సంజయ్ సింగ్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్న భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షునిగా ఇప్పటి వరకూ పనిచేసిన బ్రిజ్ భూషణ్ వివాదాస్పద వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. బ్రిజ్ భూషణ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ ఇటీవల బజరంగ్, వినేశ్, సాక్షి మల్లిక్ తదితరస్టార్ రెజర్లు ధర్నా చేశారు. ఇది దేశ వ్యాప్తంగా కలకలాన్ని రేకెత్తించింది. దీంతో కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ రెజ్లింగ్ సమాఖ్య పాలక వర్గాన్ని సస్పెండ్ చేసింది. వారి స్థానంలో రెజ్లింగ్ సమాఖ్య కార్యకలాపాలను పర్యవేక్షించే నిమిత్తం భారత ఒలింపిక్ సంఘం అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేసింది. అయితే ఈ కమిటీ ఎన్నికల నిర్వహణ కోసం ప్రయత్నించగా కోర్టు కేసుల కారణంగా ఆ ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది మే 7వ తేదీన రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే ఆ సమయంలో క్రీడా మంత్రిత్వ శాఖ ఈ ఎన్నికలను నిలిపివేసింది. ఆ తర్వాత జూన్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రకటించారు. తదుపరి జూలై 4వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొంది. కానీ జూలై 6వ తేదీన ఎన్నికలను నిర్వహించాలని రిటర్నింగ్ అధికిరి నిర్ణయించారు. కానీ తమకూ ఓటు హక్కు ఉందని గుర్తింపు కోల్పోయిన ఐదు సంఘాలు కోర్టును ఆశ్రయించడంతో అప్పుడు కూడా ఎన్నికలు వాయిదా వేశారు. ఇక పంజాబ్-హరియాణా హైకోర్టు ఈ ఎన్నికలపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎన్నికలు మరో సారి వాయిదా పడ్డాయి. చివరకు ఈ నెల 21వ తేదీన రెజ్లింగ్ సమాఖ్య పాలకవర్గానికి ఎన్నికల నిర్వహణకు ముహూర్తం ఖరారైంది.

# రెజ్లింగ్ క్రీడ వదిలేస్తున్నా

### ఏడ్చేసిన సాక్షి మాలిక్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రెజ్లింగ్ క్రీడ అయిన కుస్తీని వదిలేస్తున్నట్లు ప్రముఖ రెజ్లర్ సాక్షి మాలిక్ ప్రకటించారు. భారత రెజ్లింగ్ సమాఖ్యకు జరిగిన ఎన్నికల్లో లైంగిక వేధింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇటీవల వరకూ అధ్యక్షునిగా పనిచేసిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌కు సన్నిహితుడైన సంజయ్ సింగ్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల సాక్షి మాలిక్ తీవ్ర ఆవేదనకు గురైంది. ఈ నేపథ్యంలో రెజ్లింగ్ ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా సాక్షి మాలిక్ ఏడ్చేసింది. లైకింగ్ వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్ సన్నిహితుడు విజయం సాధించడం మహిళా రెజ్లర్లను కలిచివేసిందన్నారు. తమకు న్యాయం చేయలని 40 రోజులుగా రోడ్లపై ధర్నాలు చేపట్టామని, తమ ఆందోళనలకు దేశ వ్యాప్తంగా ప్రజలు అండగా నిలిచారన్నారు. కానీ రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికల్లో తమ అభ్యర్థి అనిత ఓటమి చెందడం తామంతా తీవ్ర భావోద్వేగానికి లోనైనట్లు తెలిపారు. బ్రిజ్ భూషన్ బిజినెస్ భాగస్వామి విజయం సాధించారని, రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షునిగా ఎన్నిక కావడంతోనే తాము రెజ్లింగ్ క్రీడకు వీడ్కోలు పలుకుతున్నట్లు స్పష్టం



చేశారు. సంజయ్ గెలుపును తట్టులోకపోయిన సాక్షి మాలిక్ మీడియా సమావేశం నుండి ఏడ్చుకుంటూ బయటకు వెళ్లిపోయారు. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షునిగా సంజయ్ సింగ్ ఎన్నిక కావడం రెజ్లింగ్ భవిష్యత్ అంధకారంలోకి వెళ్లినట్లు ఉందని రెజ్లర్ వినోశ్ పోగట్ తెలిపారు. తమకు స్వల్ప స్థాయిలో మాత్రమే నమ్మకం ఉందని, తమకు న్యాయం జరుగుతుందని ఆశ ఉన్నట్లు ఆమె వెల్లడించారు. తమ బాధను ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా తాము ఇంకా పోరాడుతూనే ఉన్నామని చెప్పారు

# వాణిజ్యం

## పాక్‌లో భారీగా క్షీణించిన కార్ల విక్రయాలు

**ఇస్లామాబాద్, డిసెంబరు 21:** పొరుగుదేశం పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. తీవ్ర ద్రవ్యోల్బణంతో విలవిల్లాడుతోంది. ప్రతి విషయంలోనూ భారత్‌లో పోటీపడే దాయాది దేశంలో గత నెల కారు సేల్స్ మరింత దిగజారిపోయాయి. పాక్‌లో నెలకొన్న గడ్డు చొప్పున పడిపోయాయి. అమ్మకాలు భారీగా పడిపోవడంతో టయోటా, సుజుకీ, హోండాతో సహా అనేక కార్ల తయారీదారులు గత నెలలో తమ ప్లాంట్లలో ఉత్పత్తిని నిలిపివేశారు. ఇక ఈ యేడాది జులై నుంచి అక్టోబర్ మధ్య పాక్‌లో మొత్తం 20,871 కార్లు అమ్ముడయ్యాయి. వీటితో పాటు మోటార్‌సైకిళ్లు, మూడు చక్రాల వాహనాల పరిస్థితి కూడా దాదాపు ఇదే స్థితిని ఈగణాంకాలు స్పష్టం చేస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. నవంబరు నెల మొత్తంలో పాకిస్థాన్‌లో కార్ల విక్రయాలు 5వేల మార్కును దాటడం చాలా కష్టమైపోయింది. ఇదే సమయంలో భారత్ సగం రోజుల్లోనే ఆ సంఖ్య కంటే ఎక్కువ కార్లను అమ్మింది. సుజుకీ, ఇండస్‌మోటార్, హోండా అట్లాస్ కార్ వంటి ప్రధాన వాహన తయారీ సంస్థల విక్రయాలు వరుసగా 72, 71 మరియు 49శాతం రకంగా ఉంది. పాకిస్థాన్ ఆటోమోటివ్ మానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రకారం నవంబరు 2023లో 4,875 కార్లు మాత్రమే అమ్ముడయ్యాయి. అంతకుముందు యేడాది ఇదే కాలంలో 15,432 కార్లను



స్థానిక డీలర్లు విక్రయించారు. ఇక భారత్ విషయానికి వస్తే, గతనెలలో 3.60లక్షల కార్ల విక్రయాలునమోదయ్యాయి. అంటే పాక్ నెల మొత్తం విక్రయాలు ఇండియాలో కేవలం 12 గంటల్లోనే జరిగాయన్న మాట. దేశంలోని ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న కార్ల ధరలు, కొనుగోలు శక్తి మందగించడం వంటి అనేక అంశాలు ఈ క్షీణతకు కారణమని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. డిమాండ్ పడిపోవడం, కరెన్సీ తరుగుదల, అధిక పన్నులు, ఖరీదైన ఆటో ఫైనాన్సింగ్ కారణంగా పెరిగిన ధరల తో పాక్ ఆటోమోటివ్ పరిశ్రమ ప్రస్తుతం పోరాడుతోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, డిసెంబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు సూచీలు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల అమ్మకాలకు దిగడంతో గురువారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. చివరికి సెన్సెక్స్ 358.79 పాయింట్లు పెరిగి 70,865.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 104.90 పాయింట్లు పెరిగి



21,255.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.27గా ఉంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి వంటి షేర్లు పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సోనీతో విలీనం విషయంలో గడువు పొడిగింపు లభించే అవకాశం ఉండడంతో జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లు 4శాతం మేర లాభపడ్డాయి. ఎన్ఎస్ఇలో రూ.12 పెరిగి రూ.266 వద్ద ముగిసాయి. పెప్సికో ఇండియా ఫ్రాంచైజీ వరుణ్ బేవరేజెస్ షేర్లు కూడా రాణించాయి. దక్షిణాఫ్రికాకు చెందిన ది బేవరేజెస్ కంపెనీని కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో కంపెనీ షేర్లు పుంజుకున్నాయి. గురువారం కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇలో 3.56శాతం మేర రాణించి రూ.1298 వద్ద ముగిసాయి. కమర్షియల్ వాణిజ్య వాహనాల తయారీ సంస్థ అశోక్ లేల్యాండ్‌కు తమిళనాడు రోడ్డు రవాణా సంస్థ నుంచి 552 బస్సుల సరఫరాకు ఆర్డర్ వచ్చింది. ప్రజారవాణా కోసం ఈ బస్సులను వినియోగించనున్నారు. మరికొన్ని నెలల్లో ఈ బస్సులను సరఫరా చేయనుంది. ఇప్పటికే 18,477 బస్సులను అశోక్ లేలాండ్ సరఫరాచేసింది.

## నిరాశపరిచిన బెంచ్‌మార్క్ సొల్యూషన్స్ ఐపిఒ

**ముంబై, డిసెంబరు 21:** బెంచ్‌మార్క్ కంప్యూటర్ సొల్యూషన్స్ ఐపిఒ ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన ఐపిఒ పెట్టుబడిదారులతో దోబూచులాట ఆడింది. వాస్తవానికి బిఎస్ఇలో కంపెనీ షేర్లు రూ.80 ధర వద్ద లిస్టింగ్ అయ్యాయి. ఇది కంపెనీ గరిష్ఠ ఇష్యూ ధర రూ.66 కంటే 21.21 శాతం అధికం. అయితే కొద్ది సేపటికే స్టాక్ ధర 16శాతం మేర క్షీణించటంతో ఇన్వెస్టర్ల సంతోషం ఆవిరైపోయింది. ఐపిఒ ఊరించి ఉసూరుమరిపించడంతో ఐపిఒల్లో షేర్లు అలాట్ అయినవారు కూడా ఆందోళన చెందుతున్నారు.



బెంచ్‌మార్క్ కంప్యూటర్ సొల్యూషన్స్ ఐపిఒ పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందనను పొందినప్పటికీ డీలా పడింది. ఇష్యూ రిటైల్ కేటగిరీ 590.26 రెట్లు, ఇతర కేటగిరీలు 357.89 రెట్లు సబ్‌స్క్రైబ్ పొందాయి. అలాగే ఐపిఒలో పాల్గొనేందుకు లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా నిర్ణయించింది.

## రికార్డుస్థాయిలో ఇళ్ల విక్రయాలు

**ముంబై, డిసెంబరు 21:** ఈ యేడాది దేశవ్యాప్తంగా ఇళ్ల అమ్మకాలు రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ జెఎల్ఎల్ ఇండియా గురువారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఈ యేడాది 2008 తర్వాత అత్యధిక ఇళ్ల అమ్మకాలు జరిగాయి. ప్రస్తుత కేలండర్ యేడాదిలో 2008 కంటే రికార్డు స్థాయిలో 2,60,000 యూనిట్ల ఇళ్ల విక్రయం కావొచ్చని అంచనా వేసింది. జెఎల్ఎల్ ఇండియా 2023 విశ్లేషణ నివేదికలో మొదటి నెలల్లోనే 1,96,277 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఇవి 2022లో జరిగిన మొత్తం అమ్మకాల్లో 91శాతానికి సమానం. జిడిపి వృద్ధి, ద్రవ్యోల్బణానికి సంబంధించి ఆర్‌బిఐ తీసుకునే చర్యల ఆధారంగా 2024లో తగ్గే అవకాశం ఉండడం వంటి పరిణామాలు నివాస రంగంలో



మరింత వృద్ధికి వీలుంటుందని జెఎల్ఎల్ ఇండియా రీసెర్చ్ హెడ్ సమంతక్ దాస్ చెప్పారు. ఇదే సమయంలో కొనుగోలుదారుల నుంచి లభిస్తున్న స్పందనతో బలమైన అమ్మకాలను డెవలపర్లు సాధిస్తున్నారని ఆయన తెలిపారు. రూ.50-70 లక్షల ధర కలిగిన మిడ్-సెగ్మెంట్ విభాగంలో అత్యధిక అమ్మకాలు నమోదయ్యాయి. ఈ యేడాది మొదటి 9 నెలల్లో 45,592 ఇళ్లు విక్రయించబడ్డాయి. దీని తర్వాత 42,919 యూనిట్లతో ప్రీమియం ఇళ్లు రూ.1.5-3 కోట్ల మధ్య, తక్కువసెగ్మెంట్‌లో రూ.50లక్షల కంటే తక్కువ ఇళ్లు 38,307 యూనిట్లు అమ్ముడయ్యాయి.


## ఐనాక్స్ ఇండియా లిస్టింగ్ భేష్

**ముంబై, డిసెంబరు 21:** క్రయోజెనిక్ ట్యాంక్ తయారీ కంపెనీ ఐనాక్స్ ఇండియా లిమిటెడ్ ఐపిఒ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. గురువారం ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో దాదాపు 44 శాతం ప్రీమియం ధర వద్ద జాబితా చేయబడింది. షేర్లు బిఎస్ఇలో 42శాతం రూ.933.15 ధర వద్ద లిస్టింగ్ కాగా, ఎన్ఎస్ఇలో 43.89 శాతం ప్రీమియం ధర రూ.949.65 వద్ద అడుగుపెట్టింది. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధర 627-660గా నిర్ణయించింది. ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ కోసం డిసెంబరు 14న తెరచుకోగా డిసెంబరు 18న ముగిసింది. ఇష్యూ ముగింపు రోజున ఐపిఒ 61.28 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఎన్ఎస్ఇ డేటా ప్రకారం కంపెనీ ఇష్యూ చేసిన 1,54,77,670 షేర్లకు వ్యతిరేకంగా 94,84,24,268 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ వాటా 147.80 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 50.20 రెట్లు, రిటైలర్ల పోర్షన్ 15.29 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒ లాట్ పరిమాణాన్ని 22 షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. ఇన్వెస్టర్ పాల్గొనాలంటే కనీసం రూ.14,520 పెట్టుబడిగా పెట్టారు. కంపెనీ మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభంలో 17శాతం వృద్ధిని రూ.151.7 కోట్లకు నమోదు చేసింది. అదే కాలంలో ఆదాయం 23.4 శాతం పెరిగి రూ.966 కోట్లకు చేరుకుంది.



## భారీగా పెరిగిన యుపిఐ చెల్లింపులు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నెలవారీ బులెటిన్ విడుదల చేసింది. తాజా డేటా ప్రకారం యుపిఐ ఆధారిత లావాదేవీలు డిసెంబరు 2023లో మొత్తంగా రూ.17.4 లక్షల కోట్లకు చేరుకున్నాయి. యుపిఐ ప్లాట్‌ఫారమ్‌లో వ్యాపారి లావాదేవీలు యేడాది ప్రాతిపదికన 74శాతం పెరిగినట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన బులెటిన్‌లో తెలిపింది. ఈ క్రమంలో మొత్తంగా 6.5 బిలియన్ల లావాదేవీలను నమోదు చేశాయి. డిసెంబరు 2023 ఆర్‌బిఐ బులెటిన్‌లో డిజిటల్ లావాదేవీలు నవంబర్ 2023లో ప్రధాన చెల్లింపు వ్యవస్థల్లో బలమైన వృద్ధిని నమోదు చేశాయని పేర్కొంది. పండుగ అమ్మకాల కారణంగా ఇ-కామర్స్ ఆర్డర్ వాల్యూమ్‌లు యేడాది ప్రాతిపదికన 37శాతం పెరిగాయి. సంవత్సరంలో మొత్తం అమ్మకాలలో 50శాతానికిపైగా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా జరిగాయని నివేదిక పేర్కొంది. ఇటీవల రిజర్వ్ బ్యాంకు దేశంలోని విద్య, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల కోసం యుపిఐ చెల్లింపుల లావాదేవీల పరిమితిని రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు డిసెంబరు 8న మానిటరీ ప్రకటన సమయంలో స్పష్టం చేసింది. యుపిఐ చెల్లింపులు గడచిన 5యేళ్ల ప్రయాణాన్ని, పురోగతిని గమనిస్తే 2017-18 ఆర్థిక సంవత్సరంలో ట్రాన్సాక్షన్లు 92 కోట్ల నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరంలో 8,375 కోట్లకు పెరిగినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ కె కరాద్ పేర్కొన్నారు.



## 3 ఐపిఒలకు సెబి గ్రీన్‌సిగ్నల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా మూడు కంపెనీల లిస్టింగ్ ప్రణాళికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. జాబితాలో జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్, బిఎల్ఎస్ ఈసర్వీసెస్, పాప్యులర్ వెహికల్స్ చేరాయి. పబ్లిక్ ఇష్యూ చేపట్టేందుకు ఈ మూడు కంపెనీలూ సెబీకి ఆగస్టు-అక్టోబర్ మధ్యకాలంలో ముసాయిదా ప్రాస్పెక్టస్‌లను దాఖలు చేశాయి. తాజాగా అనుమతులు పొందాయి. ఐపిఒలో భాగంగా జ్యోతి సిఎన్‌సి ఆటోమేష్ రూ.1000 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీ చేసే యోచనలో ఉంది. ప్రాస్పెక్టస్ ప్రకారం ఇష్యూ నిధులను రుణ చెల్లింపులు, దీర్ఘకాలిక వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్



అవసరాలకు వినియోగించనుంది. కంపెనీ ప్రధానంగా కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ (సిఎన్‌సి) మెషీన్లను తయారుచేస్తోంది. జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ విభిన్న రంగాల నుంచి కస్టమర్లను కలిగి ఉంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా బిఎల్ఎస్ ఈసర్వీసెస్ 2.41 కోట్ల ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. ప్రాస్పెక్టస్ ప్రకారం ఇష్యూ నిధులను టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పటిష్టపరచుకోవడం, నూతన సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడం, ప్రస్తుతమున్న ప్లాట్‌ఫామ్స్‌ను కన్సాలిడేట్ చేసుకోవడం తదితరకార్యకలాపాలకు వినియోగగించనుంది. అంతేకాకుండా బిఎల్ఎస్ స్టోర్ల ఏర్పాటు, ఇతర సంస్థల కొనుగోళ్లు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు కూడా వెచ్చించనుంది. వీసా, కాన్సులర్ సర్వీసులందించే బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్‌కు ఇది అనుబంధ కంపెనీ. ఆటోమోటివ్ డీలర్‌షిప్స్ కంపెనీ పాప్యులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా రూ.250 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి అదనంగా మరో 1.42 కోట్ల షేర్లను బన్యన్ ట్రీ గ్రోత్ కేపిటల్-2 ఎల్ఎల్‌సి విక్రయానికి ఉంచనుంది. ఈక్విటీ జారీ నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. ఆటో దిగ్గజాలు మారుతి, హోండా, జెఎల్ఆర్ ప్యాసింజర్ వాహనాల డీలర్‌షిప్స్ నిర్వహిస్తోంది. టాటా మోటార్స్ వాణిజ్య వాహన డీలర్ షిప్స్‌ను కూడా కలిగి ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.